# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 15 డిసెంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 84 | వెల: రూ.7 | పేజీలు: 12+12

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## ఆస్ట్రేలియాలో ఉగ్రదాడి

### 10 మంది మృతి, 29 మందికి తీవ్ర గాయాలు

- తుపాకీతో కాల్పులు జరుపుతున్న షూటర్‌ను అడ్డుకున్న సామాన్య పౌరుడు
- యూదుల పండుగను లక్ష్యంగా చేసుకుని దాడి జరిగిందని ప్రకటన
- సామాన్య పౌరుల ధైర్యాన్ని కొనియాడిన ఆస్ట్రేలియా ప్రధాని

**భారత్‌లోని పలు ప్రధాన నగరాల్లో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరికలు జారీ చేశాయి. దేశంలో యూదుల్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాద సంస్థలు దాడులు చేయొచ్చని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఢిల్లీ, బెంగళూరు, ముంబై నగరాల్లో హై-అలర్ట్ జారీ చేశారు.** - న్యూఢిల్లీ, (నినాదం)

ఇంటెలిజెన్స్ సమాచారం ప్రకారం.. ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ప్రముఖ పర్యాటక ప్రదేశమైన బాండి బీచ్‌లో ఆదివారం సాయంత్రం 6.30 (స్థానిక కాలమానం ప్రకారం) గంటలకు కాల్పులు చోటు చేసుకొన్నాయి. ఈ కాల్పుల్లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో ఇవాళ్టి నుంచి ప్రారంభమైన ...మిగతా 2లో



## ఉగ్రవాదాన్ని భారత్ సహించదు

### సిడ్నీ బీచ్ దాడిని ఖండించిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (నినాదం):** ఆస్ట్రేలియాలోని బోండి బీచ్‌లో యూదుల పండుగ హనుక్కా మొదటి రోజు జరుపుకుంటున్న ప్రజలను లక్ష్యంగా చేసుకుని జరిగిన "భయంకరమైన ఉగ్రవాద దాడి" ని భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు . ఈ దాడి తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు భారత ప్రజల తరఫున సంతాపం తెలియజేస్తున్నానని ప్రధానమంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దుఃఖ సమయంలో ఆస్ట్రేలియా ప్రజలకు భారతదేశం సంఘీభావంగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ దాడిపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఆస్ట్రేలియాలోని బాండి బీచ్ వద్ద, యూదుల పండుగ అయిన హనుక్కా తొలిరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిని లక్ష్యంగా చేసుకుని ఈరోజు జరిగిన ఘోర ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. భారత ప్రజల తరఫున, ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విషాద సమయంలో ఆస్ట్రేలియా ప్రజలకు మేం అండగా ఉంటాం. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించని భారత దేశం, అన్ని రూపాల్లోని ఉగ్రవాదంపై జరిగే పోరాటానికి సంపూర్ణంగా మద్దతు ఇస్తుంది" అని ట్వీట్ చేశారు.

## రెండో విడతలోనూ కాంగ్రెస్ అభ్యర్థుల హవా..

### వెయ్యికి పైగా స్థానాల్లో పాగా



- రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో సత్తాచాటుతున్న కాంగ్రెస్ మద్దతుదారులు
- కాంగ్రెస్ తర్వాత రెండోస్థానంలో కొనసాగుతున్న బీఆర్ఎస్

**తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఇప్పటి వరకు ప్రకటించిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 1362కు పైగా సర్పంచి స్థానాల్లో విజయాలను తమ ఖాతాలో వేసుకున్నారు. భారత రాష్ట్ర సమితి మద్దతుదారులు 652, బీజేపీ మద్దతుదారులు 171 స్థానాల్లో గెలుపొందారు. 385 స్థానాల్లో ఇతరులు విజయం సాధించారు. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 85.86 శాతం పోలింగ్ నమోదైంది.**

- హైదరాబాద్, డిసెంబర్ 14 (నినాదం) 2



## దళిత గొంతును అణచివేస్తున్న మోదీ ప్రభుత్వం

### క్రమంగా రాజ్యాంగాన్ని బలహీనపరుస్తోంది: ఖర్గే

- 'బ్యాలెట్ పేపర్ ఎలక్షన్స్‌లో పోటీ చేయండి' ప్రియాంక గాంధీ
- 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్'- ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ మహా ర్యాలీ
- ధర్నాలో పాల్గొన్న సోనియా, రాహుల్, రేవంత్, ఏఐసీసీ నేతలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (నినాదం):** సామాజిక న్యాయానికి పునాదిగా ఉన్న భారత రాజ్యాంగాన్ని ప్రధాని మోదీ ప్రభుత్వం బలహీనపరుస్తోందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. దళితుల విద్య, ఉపాధి రంగాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు సాధించిన పురోగతిని వెనక్కి నెట్టి వేస్తోందని విమర్శించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన తొలి షెడ్యూల్డ్ కులాల (SC) సలహా కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ మేరకు మాట్లాడారు. 'బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను బలహీనపరుస్తోంది. సమానత్వాన్ని ప్రోత్సహించకుండా వివక్షను సమర్థిస్తోంది. బాబాసాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని మేం ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనపడేలా చేయనివ్వం. స్వాతంత్ర్యానికి ముందే కాంగ్రెస్ పార్టీ సమాజంలో వ్యాపించిన వివక్షను నిర్మూలించాలనే సంకల్పం తీసుకుంది. ఆ బాధ్యతను దేశం స్వీకరించాలని గుర్తించిందని ఆ దృక్పథంతోనే కీలక చట్టాలు రూపొందించాం. అంటరానితనాన్ని నేరంగా పరిగణించే 1955 పౌర హక్కుల ...మిగతా 2లో

## రెండో విడతలో ప్రజాతీర్పు..

### కాంగ్రెస్ పనితీరుకు నిదర్శనం: మహేశ్‌గౌడ్



**హైదరాబాద్, డిసెంబర్ 14 (నినాదం):** రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ గ్రామీణ రాజకీయాల్లో స్పష్టమైన మార్పునకు సంకేతాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులే ఘన విజయం సాధించడం.. ప్రభుత్వ పాలనపై గ్రామీణ ప్రజలకు ఉన్న ...మిగతా 2లో

## విశాఖలో ఘనంగా నేవీ మారథాన్-2025

### ఉత్సాహంగా సాగిన 10వ ఎడిషన్

- ఆర్కే బీచ్ నుంచి భీమిలి దాకా జనసంద్రం
- 17 దేశాల నుంచి విదేశీయుల రాక
- ఫిట్‌నెస్ క్యాపిటల్‌గా విశాఖ అంటున్న అధికారులు



2

## ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర

### ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం: కవిత

- హైదరాబాద్‌లో 7500 బస్సులను 3500కు తగ్గించారని విమర్శ
- జనంబాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి సమస్యల గుర్తింపు
- అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్

2



## ప్రజాస్వామ్య రక్షణకే ఈ పోరాటం

### బీజేపీ- ఈసీపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

- ఢిల్లీలో 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్' మహా ధర్నా
- బీజేపీ, ఈసీపై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు



రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'ఓట్ చోర్-గద్దీ ఛోడ్' పేరుతో దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా నిర్వహించింది. తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధర్నాలో పాల్గొన్నారు. - న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (నినాదం)

## 19న తెలంగాణ భవన్‌కు కేసీఆర్

### ఎమ్మెల్యేలు, పార్టీ కార్యవర్గ సభ్యులతో భేటీ

**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నెల 19వ తేదీన తెలంగాణ భవన్‌కు రానున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశం సందర్భంగా కృష్ణా, గోదావరి జలాల విషయంలో, తెలంగాణ రాష్ట్రానికి, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి మీద చర్చించనున్నారు.**

- హైదరాబాద్, డిసెంబర్ 14 (నినాదం) 2




## బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

### శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని నరేంద్ర మోదీ

కష్టపడి పనిచేసే కార్యకర్త అని ప్రధాని ప్రశంస



2

## దేశానికి త్వరలో కొత్త ప్రధాని

### మరాఠీ వ్యక్తే ప్రధాని కావొచ్చు

- మహారాష్ట్ర మాజీ సీఎం చవాన్
- ఎప్‌స్టీన్ ఫైళ్ల విడుదలతో అది ముడిపడి ఉందని వెల్లడి



2

# రెండో విడతలోనూ కాంగ్రెస్ అభ్యర్థుల హవా..

రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో 3,911 సర్పంచ్, 29,917 వార్డు స్థానాలకు పోలింగ్ జరిగింది. ఎన్నికల అధికారులు మధ్యాహ్నం 2 గంటల నుంచి గ్రామ పంచాయతీల్లో ఓట్ల లెక్కింపును చెపట్టారు. దీంతో మధ్యాహ్నం 3 గంటల నుంచి ఎన్నికల ఫలితాలు వెలువడుతు న్నాయి. రెండో విడతలో 4,332 సర్పంచ్ స్థానాల కుగానూ 415, వార్డుల్లో 38,322కి గాను 8,304 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి.
ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం నాచినపల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతుదారుల మధ్య స్వల్ప వాగ్వాదం తలెత్తింది. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. హనుమకొండ జిల్లా ఐనవోలులో టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకు న్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్వగ్రామం చెర్లపాలెంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి మహేందర్ విజయం సాధించారు.
నాయకుల మధ్య వాగ్వాదం : పరకాల ఎంపీడీ



వోపై హనుమకొండ కలెక్టర్ స్నేహశబరీష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌంటింగ్ కోసం ఉప యోగించే పెట్టెలకు గుర్తింపు స్టిక్కర్లు అంటించ డంలో ఆలస్యం చేయడంపై ఆమెను నిలదీశారు. పరకాల మండలం నాగారంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటుచేసు కుంది. అప్రమత్తమైన పోలీసులు పరిస్థితిని చల్లబ ర్చారు.
జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు తన స్వగ్రామం ఝరాసంఘంలో తోటి గ్రామస్తులతో కలిసి లైన్‌లో నిలబడి ఓటు వేశారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్‌లో బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో వచ్చి ఓటు హక్కును వినియో గించుకున్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు తన స్వగ్రామం కొరివిపల్లి ఓటు వేశారు.
ఓటేసిన పలువురు ప్రజాప్రతినిధులు : చేగుంట మండలం రుక్మాపూర్‌లో ప్రశాంత్‌రెడ్డి అనే వ్యక్తి సింగపూర్ నుంచి వచ్చి ఓటేశారు. సిద్దిపేట జిల్లా పోతారంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. బొప్పాపూర్‌లో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు దంపతులు ఓటు వేశారు. భూంపల్లిలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిద్దిపేట సీపీ విజయ్ కుమార్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల నిబంధనల్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రెండో విడత పల్లెపోరు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. తమ గ్రామ పరిపాలకులను ఎన్నుకునేందుకు ఉత్సాహంగా ఓటేశారు.

# రెండో విడతలో ప్రజాతీర్పు..

మొదటి పేజీ తరువాయి

విశ్వసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. ''పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకు లను ఒకే వేదికపై సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు విస్త రించిన ప్రచార వ్యూహాలే ఈ విజయానికి ప్రధాన కారణం. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా వచ్చిన ఈ తీర్పు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల గ్రామీణ ప్రజల్లో ఏర్పడిన సంతృప్తిని మరోసారి రుజువు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అమలవుతున్న ప్రజాపాలన. సంక్షేమ–అభివృద్ధి పథకాలు.. నేరుగా ప్రజలకు అందుతున్నాయి. ప్రజాసంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమ న్వయంతో ఇస్తున్న పాలన ప్రజలకు నమ్మకాన్ని కలిగించింది. పంచాయతీ ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా ప్రతిఫలిం చింది. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచింది. గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది'' అని పేర్కొన్నారు.



# ప్రజాస్వామ్య రక్షణకే ఈ పోరాటం

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు.
40 సీట్లకు పరిమితం చేశారు : 'మహాత్మా గాంధీ, అంబేద్కర్ రాజ్యాంగ రచన టైంలో రాజ్యాంగ సభలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ఓటు హక్కు విషయమై చర్చిస్తున్నప్పుడు ఆరెస్సెస్ సిద్ధాంతకర్త ఎం.ఎస్ గోల్వాల్కర్ తదితరులు వారికి ఓటు హక్కు ఇవ్వొద్దన్నారని తెలిపారు. కానీ గాంధీ, అంబేద్కర్ వారికి ఓటు హక్కు కల్పించినందున ఈ దేశంలో ప్రభుత్వం ఏర్పాటులో వాళ్లు కూడా భాగస్వాములవుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ భావజాలంతో ఉన్న నరేంద్ర మోదీ, అమిత్ షా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత వారి భావజాలాన్ని అమలు చేసేందుకు 400 సీట్లు కావాలని కోరుకున్నారని, బీజేపీకి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తివేస్తారని రాహుల్ గాంధీ చెప్పడంతోనే దేశ ప్రజలు ఆ పార్టీని 240 సీట్లకు పరిమితం చేశారని పేర్కొన్నారు.
రాహుల్ గాంధీ చేసే పోరాటంలో తెలంగాణ సిద్ధంగా ఉంది : అలా చేయబట్టే ఇవాళ రాజ్యాంగం రిజర్వేషన్లు ఉన్నాయని, అందుకే ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. నాడు పేదలు, ఆదివాసీలు, దళితులు, మైనారిటీల కోసం గాంధీ, అంబేద్కర్ నిలబడినట్లే, ఇప్పుడు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిలుస్తున్నారని కొనియాడారు. మనం వారికి అండగా నిలవాలని కోరారు. ఎస్ఐఆర్ పేరుతో తొలుత ఓటరు కార్డు తొలగిస్తారని, తర్వాత ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ రద్దు చేస్తారని ఆరోపించారు. ఆ తర్వాత మనకు ఉన్న హక్కులన్నీ గుంజుకుంటారని తెలిపారు. ఈ సమస్య ఎన్నికలదో, కాంగ్రెస్ పార్టీదో కాదని, దేశ సమస్య అని, ఈ సమస్యకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేసే పోరాటంలో కలిసి సాగేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని ప్రకటించారు. దేశ ప్రజలంతా కలిసి రావాలని కోరుతున్నానని తెలిపారు.

# ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర

**హైదరాబాద్, డిసెంబర్ 14 (నినాదం):**
తెలంగాణలో ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత హైదరాబాద్‌లో బస్సుల సంఖ్యను 7500 నుంచి 3500కు తగ్గించారని కవిత ఆరోపించారు. కోటి మందికి పైగా జనాభా ఉన్న నగరంలో బస్సులు తగ్గించ డంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ప్రజా రవాణా వ్యవస్థ లేకుండా హైదరాబాద్‌ను విశ్వనగరంగా ఎలా అభివృద్ధి చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
అక్టోబర్ 25 నుంచి 'జనంబాట' పేరుతో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు కవిత వెల్లడించారు. పంచాయతీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ పర్యటనలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు.
హైదరాబాద్ నగరంలో వీధికుక్కల బెడద ఎక్కువైందని, పారిశుద్ధ్య కార్మికుల కొరతతో చెత్త పేరుకుపోతోందని కవిత అన్నారు. సీతాఫల్‌మండి ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులతో పాటు, అంబర్‌పేట–ముషీరాబాద్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. నగర ప్రజలకు కొండపోచమ్మ సాగర్ నుంచి తాగునీరు అందించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆమె కోరారు.

# దేశానికి త్వరలో కొత్త ప్రధాని

## మరాఠీ వ్యక్తే ప్రధాని కావొచ్చు

- మహారాష్ట్ర మాజీ సీఎం చవాన్
- ఎప్‌స్టీన్ ఫైళ్ల విడుదలతో అది ముడిపడి ఉందని వెల్లడి

**ముంబై, డిసెంబర్ 14 (నినాదం):**
మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో త్వరలో పెద్ద రాజకీయ ప్రకంపనలు చోటుచేసు కుని, కేంద్రంలో నాయకత్వ మార్పు జరుగుతుందని వ్యాఖ్యానించారు. ఒక మరాఠీ వ్యక్తి దేశానికి ప్రధానమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. పింప్రి చించ్వాడ్‌లో సామాజిక కార్యకర్త మానవ్ కాంబ్లే రాసిన జన గణ మన పుస్తకా విష్కరణ కార్యక్రమంలో చవాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. తన ఈ వాదనకు అమె రికాలో (యూఎస్) ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఎప్ స్టీన్ ఫైల్స్ విడుద లతో సంబంధం ఉందన్నారు పృథ్వీరాజ్ చవాన్. ఈ ఫైల్స్ విడుదల భారత్‌లో కూడా రాజకీయ గందరగోళానికి దారితీయవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రపం చవ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలు భారత రాజకీయాలపై కూడా బలమైన ప్రభావం చూపే అవకాశం ఉందని అన్నారు.
అమెరికాలో డిసెంబర్ 19న వివాదాస్పద జెఫ్రీ ఎప్ స్టీన్ ఫైళ్లు విడుదల కానున్న నేపథ్యంలో దేశానికి త్వరలోనే కొత్త ప్రధాని రావచ్చొని పృథ్వీరాజ్ చవాన్ అభిప్రాయపడ్డారు. ఆ ప్రధానికి మహారాష్ట్రకు చెందిన వ్యక్తి కావొచ్చని జోస్యం చెప్పారు. ఒక నెలలోపు మరాఠీ వ్యక్తి దేశానికి ప్రధాని కావచ్చని ఇటీవలే సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అనంతరం తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో ఇదే తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.
మరాఠీ వ్యక్తి ప్రధాని అవుతారనే తన వాదన గురించి కూడా పృథ్వీరాజ్ చవాన్ వెల్లడించారు. కొత్త ప్రధానిని నియమించాల్సి వస్తే, అది కేవలం బీజేపీకి చెందిన వ్యక్తే ఉంటాడని చెప్పడం కేవలం ఒక రాజకీయ విశ్లేషణ మాత్రమేనని అభిప్రాయపడ్డారు. బీజేపీ కొత్త పీఎం ఫేస్ కోసం ఎదురుచూస్తే, తనకు మహారాష్ట్ర నుంచే ప్రత్యామ్నాయాలు కనిపిస్తున్నాయని అన్నారు.
జెఫ్రీ ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదల
జెఫ్రీ ఎప్ స్టీన్ ఒక ప్రముఖ అమెరికన్ ఆర్థికవేత్త. మైనర్లతో లైంగిక కార్యకలా పాల కేసులో శిక్ష పడిన ఆయన జైలులో 2019లో మరణించాడు. ఈ క్రమంలో ఆయనకు సంబంధించిన ఫైళ్లను బహిర్గతం చేయనున్నారు. అయితే అదే రోజున భారత్‌లో రాజకీయ ప్రకంపనలు రావొచ్చని కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ వ్యాఖ్యానించడం గమనార్హం.

# ఒక్క ఓటుతో గెలుపు.. వరించిన సర్పంచ్ పదవి

**వికారాబాద్, డిసెంబర్ 14 (నినాదం):**
తెలంగాణలో రెండో విడత పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగు తోంది. ఒక్క ఓటు మెజార్టీతో సర్పంచ్ గా గెలిచింది. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం రాంపూర్ సర్పంచ్ గా కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి గొల్ల రామాదేవి విజయం సాధించారు. గ్రామంలో మొత్తం 293 ఓట్లు ఉండగా 237 ఓట్లు పోలయ్యాయి. అయిదే వీటిలో 4 ఓట్లు చెల్లుబాటు కాలేదు. దీంతో ఎన్నికల బరిలో ఉన్న బీఆర్ ఎస్ అభ్యర్థి దుర్గనోళ్ల మౌనికకు 116 ఓట్లు రాగా .. గొల్ల రమాదేవికి 117 ఓట్లు రావడంతో సర్పంచ్ గా ఆమె గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ముంజంపెల్లి లో కూడా సేమ్ సిచ్యువేషన్.. గ్రామ సర్పంచిగా ఒక్క ఓటు మెజార్టీతో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి నందగిరి కనకలక్ష్మి విజయం సాధించారు. మరోవైపు డ్రాలో అదృష్టం వరించడంతో ఓ అభ్యర్థి సర్పంచ్ పదవికి ఎంపికైంది. మెదక్ మండలం చీపురుదుబ్బ తండా సర్పంచ్ గా కేతావత్ సునీత డ్రాలో విజయం సాధించింది. గ్రామంలో మొత్తం 377 ఓట్లు ఉండగా.. కాంగ్రెస్ బలపరిచిన సునీతకు, బీఆర్ఎస్ బలపరిచిన బీమిలికి 182 ఓట్ల చొప్పున సమంగా వచ్చాయి. రెండు ఓట్లు చెల్లనివి పోల్ అవగా.. ఒక ఓటు నోటాకు పడింది. ఇద్దరికీ సమానంగా ఓట్లు రావడంతో రిటర్నింగ్ అధికారి డ్రా తీశారు. డ్రాలో కాంగ్రెస్ బలపరిచిన మహిళా అభ్యర్థి పేరు రావడంతో సునీతను సర్పంచ్ పదవి వరించింది.

# దళిత గొంతును అణచివేస్తున్న మోదీ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

పరిరక్షణ చట్టం. అలాగే 1989 ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం. దళితులపై జరిగే అత్యాచారాలు కేవలం నేరాలు మాత్రమే కాక, సామాజిక న్యాయంపై దాడులని స్పష్టం చేసింది. ఈ చట్టాన్ని రాజీవ్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది.తరువాతి కాలంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ చట్టాన్ని మరింత బలోపేతం చేశాయి' అని ఖర్గే తెలిపారు.
దళితుల సాధికారతకు విద్యే అత్యంత శక్తివంతమైన ఆయుధమని కాంగ్రెస్ గుర్తించిందని ఖర్గే చెప్పారు. సామాజిక సమానత్వానికి విద్యే మార్గమని నమ్మి కాంగ్రెస్ పలు పథకాలను ప్రారంభించింది. దళిత విద్యార్థుల కోసం అనేక పథకాలు అమలు చేశాం. పోస్ట్ అండ్ ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్, ఎస్సీ బాలబాలి కల కోసం హాస్టళ్లు, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కీమ్, ఐఐటీలు, ఐఐఎంలు, మెడికల్ కాలేజీల్లో ఎస్సీ రిజ ర్వేషన్లు, సర్వ శిక్ష అభియాన్, మధ్యాహ్న భోజన పథకం, విద్య హక్కు చట్టం (RTE). ఈ పథకాల వల్ల దళిత పిల్లల పాఠశాల హాజరు గణనీయంగా పెరిగిందని ఖర్గే తెలిపారు. ఈరోజు దేశంలో లక్షలాది ఎస్సీ వైద్యులు, ఇంజినీర్లు, ఉపాధ్యా యులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు ఉన్నారు. వారి ప్రయాణం ఈ విధానాల ద్వారానే ప్రారంభ మైంది' అని ఖర్గే పేర్కొన్నారు. దళితుల తరపున గొంతు విప్పిన వారిపై దాడులు జరుగుతున్నాయని ఖర్గే ఆరోపించారు. రోహిత్ వేముల ఘటన, భీమా–కోరేగావ్ తరువాత జరిగిన చర్యలు, విశ్వవిద్యాల యాల్లో దళిత విద్యార్థులు ఎదుర్కొంటున్న వివక్షతే అని అన్నారు. ఇవన్నీ దళిత స్వరాన్ని అణచివేయడా నికి చేసిన ప్రయత్నాలేనని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు క్రమంగా లాక్కొనబడుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని అత్యంత బలహీన వ్యక్తి ఎంత భద్రంగా ఉన్నాడో



అదే ఆ సమాజ పురోగతికి ప్రమాణమని అంబేద్కర్ వ్యాఖ్యలను గుర్తు చేశారు. ఈరోజు పరిస్థితి పూర్తిగా తలకిందులైందని ఖర్గే అన్నారు. రిజర్వేషన్లను బల హీనపరచే విధానాలు, ప్రైవేటీకరణ ద్వారా దళితు లకు ఉపాధి అవకాశాల తగ్గింపు, విశ్వవిద్యాల యాల్లో ఎస్సీ/ఎస్టీ అధ్యాపక నియామకాల తగ్గుదల వంటివి సామాజిక న్యాయమే పునాది అయిన రాజ్యాంగాన్ని మోదీ ప్రభుత్వం బలహీనప రుస్తోందని స్పష్టం చేస్తున్నాయని విమర్శించారు. మోదీ ప్రభుత్వం మనువాద మనస్తత్వాన్ని ప్రోత్సహి స్తోందని ఖర్గే ఆరోపించారు. కొన్నిసార్లు ప్రభుత్వ పత్రాలు, ప్రసంగాలు, విధానాల్లోనే ఈ ఆలోచన కనిపిస్తుందని అన్నారు. సమానత్వాన్ని ప్రోత్సహిం చని, వివక్షను సమర్థించే ప్రభుత్వం అని ఆరోపిం చారు. అలా ఎప్పటికీ జరగనివ్వమని ఖర్గే స్పష్టం చేశారు.

### మోదీ, అమిత్ షా కలిసే ఓట్ చోరీ- సత్యమే అన్నింటి కంటే ముఖ్యం: రాహుల్

నరేంద్ర మోదీ, అమిత్‌షా ఓట్ చోరీకి పాల్పడుతు న్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపిం చారు. ఆ విషయం అందరికీ తెలుసని అన్నారు. ఎన్నికల సంఘం బీజేపీ ప్రభుత్వంతో కలిసి పనిచే స్తోందని ఆరోపించారు. ఈ మేరకు ఓట్ చోర్–గద్దీ ఛోడ్ పేరు దిల్లీలోని రామ్‌లీలా మైదానంల కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహా ధర్నాలో పాల్గొన్న రాహుల్ గాంధీ, ఆదివారం పలు వ్యాఖ్యలు చేశారు.
"మోదీ, అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని దేశంలోని ప్రతి ఒక్కరికీ తెలుసు. హరియాణా ఎన్నికల్లో ఓట్ చోరీ జరిగింది. యూపీకి చెందిన బీజేపీ నేతకు హరియాణాలోనూ ఓటు ఉంది అని రాహుల్ ఆరోపించారు.





# ఆస్ట్రేలియాలో ఉగ్రదాడి

మొదటి పేజీ తరువాయి

యూదుల పండుగ హనుక్కా సందర్భంగా ఉగ్రవాదులు పెద్ద దాడులు చేయాలని యోచిస్తున్నట్లు భారత్‌లోని ఇంటెలిజెన్స్ వర్గాలకు సమాచారం అందింది. యూదుల ప్రార్థనా మందిరాలు, కమ్యూనిటీ సెంటర్లు, ఇజ్రాయెల్‌కు సంబంధించిన సంస్థల్ని ఉగ్ర వాదులు ఎంపిక చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు.

### హనుక్కా పండుగ ఎప్పుడు?

యూదులు ఘనంగా జరుపుకునే ఎనిమిది రోజుల పండుగ హనుక్కా. ఈ పండుగ డిసెంబర్ 14 నుండి ప్రారంభమైంది. ఈ పండుగ సమయంలో యూదులు పెద్ద సంఖ్యలో ప్రార్థనలు, వేడుకలు నిర్వహిస్తారు. అందువల్లే పండుగ పర్వదినాన భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

### ఏ నగరాలు ప్రధాన టార్గెట్?

ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం యూదు సంస్థలు, ప్రార్థనా మందిరాలు, కమ్యూనిటీ సెంటర్ల వద్ద భద్రత పెంచారు. విదేశీ పర్యాటకులు, ముఖ్యంగా ఇజ్రాయెల్ పౌరుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్రం, రాష్ట్రాలు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు సమ న్వయంతో పనిచేస్తున్నాయి.

# విశాఖలో ఘనంగా 'నేవీ మారథాన్-2025'

**విశాఖ, డిసెంబర్ 14 (నినాదం):**
విశాఖ సాగర తీరం జనసంద్రమైంది. ఉదయం నుంచే బీచ్ రోడ్డులో పరుగుల సందడి నెలకొంది. చల్లని సముద్రపు గాలిని ఆస్వాదిస్తూ, వేల మంది ఉత్సాహంగా కదిలారు. తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహించిన 'వైజాగ్ నేవీ మారథాన్–2025' అంగరంగ వైభవంగా జరిగింది. చిన్నా పెద్దా తేడా లేకుండా వేల సంఖ్యలో నగరవాసులు ఈ పరుగులో భాగమయ్యారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు తీరం పొడవునా పండుగ వాతా వరణం కనిపించింది.
జెండా ఊపి ప్రారంభం: ఈ మెగా ఈవెంట్‌ను తూర్పు నౌకాదళ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉదయాన్నే బీచ్ రోడ్డుకు చేరుకున్న వీరు, రన్నర్లలో జోష్ నింపారు.
నాలుగు విభాగాల్లో పోటీలు: మొత్తం నాలుగు ప్రధాన విభాగాల్లో ఈ మారథాన్‌ను నిర్వహిం చారు. 42 కిలోమీటర్లు (ఫుల్ మారథాన్), 21 కిలోమీటర్లు (హాఫ్ మారథాన్), 10 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లలో జరిగాయి. ఈ పరుగు కోసం బీచ్



రోడ్డులో ట్రాఫిక్‌పై ఆంక్షలు విధించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.
రికార్డు స్థాయి రిజిస్ట్రేషన్లు: ఈసారి నేవీ మారథాన్‌కు అనూహ్య స్పందన లభించింది. 10వ ఎడిషన్ కావడంతో రికార్డు స్థాయిలో 17,500 మందికి పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కేవలం 5 కిలోమీటర్ల రన్‌లోనే ఏకంగా 10 వేల మంది పాల్గొనడం విశేషం. మహిళలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారు. సుమారు 3,500 మంది మహిళలు పరుగులో పాల్గొన్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా 'సంకల్ప మారథాన్' నిర్వహిం చడం అందరినీ ఆకట్టుకుంది.
విదేశీయుల సందడి: ఈ మారథాన్ ఖ్యాతి ఖండాం తరాలకు వ్యాపించింది. వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా తెలిపిన వివరాల ప్రకారం, మొత్తం 17 దేశాల నుంచి 35 మంది విదేశీయులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. క్రీడలను, ఆరోగ్యాన్ని ప్రోత్సహించ డంలో నేవీ మారథాన్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు.



# బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (నినాదం):**
బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్ ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన బిహార్‌లో కేబినెట్ మంత్రిగా పనిచేస్తున్నారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు అధికారికంగా ఆయన పేరును ఖరారు చేసింది. బిహార్‌కు చెందిన సీనియర్ నాయకుడైన నితిన్ నబిన్ ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయనకు మంచి అనుభవం ఉంది. క్రమశిక్షణ, నిర్వాహణా నైపుణ్యం, యువ నాయకత్వం వంటి లక్షణాలను పరిగణనలోకి తీసుకుని పార్టీ ఆయనను జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించింది. ఈ పదవి బీజేపీలో అత్యంత కీలకమైన వాటిలో ఒకటి. పార్టీ జాతీయ అధ్యక్షుడికి సహకరించడం, దేశవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలను పర్యవేక్షించడం, ఎన్నికల వ్యూహాలను అమలు చేయడం వంటి బాధ్యతలు ఈ పదవికి చెందుతాయి. బిహార్ నుంచి జాతీయ స్థాయిలో ఇంత పెద్ద పదవి రావడం అరుదు. రాబోయే ఎన్నికల దృష్ట్యా యువ నాయకత్వాన్ని ముందుకు తేవాలనే ఉద్దేశంతోనే ఈ నియామకం జరిగిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నితిన్ నబిన్‌కు బిహార్‌లో ఉన్న బలమైన మద్దతు, ఆయన నిర్వాహణా అనుభవం పార్టీకి ఉపయోగపడుతుందని అంచనా. మొత్తం మీద, ఆయన నియామకం బీజేపీ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయంగా పరి గణించబడుతోంది. బిహార్ నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన అరుదైన నాయకుల్లో నితిన్ నబిన్ ఒకరుగా నిలిచారు.

# 19న తెలంగాణ భవన్‌కు కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

దానితోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గోదావరి, కృష్ణా జలాలను కొల్లగొడుతున్నా కూడా దానిని అడ్డుకునే విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫల మైంది. ఇటువంటి సందర్భంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హక్కులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని భావించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా తదుపరి నిర్మించబోయే తెలంగాణ ప్రజా ఉద్యమాలకు సంబంధించి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో లోతుగా చర్చ జరగనున్నది. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 91 టీఎంసీలు కేటాయిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 45 టీఎంసీలు ఇస్తే చాలు అని కేంద్రం ముందు దేబరించడం బాధాకరం. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 45 టీఎంసీలకు అంగీ కరిస్తూ కేంద్రం వద్ద మోకరిల్లి రావడం రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెట్టడమే. కాంగ్రెస్ ప్రభుత్వ



వైఖరి రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేయడమే. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ ప్రజలు, రైతాంగ ప్రయోజనాలు దెబ్బతింటున్న నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా ఒక్కరూ మాట్లాడిన పాపాన పోవట్లేదు. ఇంకా చెప్పాలంటే బీజేపీ పార్టీయే తెలంగాణ ప్రయోజనాలకు రైతాంగ ప్రయోజనాలకు గండి కొడుతు న్నదనేది స్పష్టమవుతున్నది. తెలంగాణ రాష్ట్రానికి సాగునీటి విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని కానీ, కావేరి తదితర నదుల అను సంధానం పేరుతో ఆంధ్ర రాష్ట్ర జల దోపిడికి సహకరి స్తున్న కేంద్ర బీజేపీ విధానాన్ని గాని ఎదుర్కోవాలంటే.. తెలంగాణ సమాజం మరొకసారి ప్రత్యక్ష పోరాటాలే శరణ్యం అని పార్టీ అధినేత కేసీఆర్ భావిస్తున్నారు.
బీఆర్ఎస్ ప్రభుత్వమే గనక తిరిగి వచ్చి ఉంటే ఈపాటికి పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి నీళ్లు అందేవి.. పాలమూరు రంగారెడ్డి నల్గొండ ప్రజల, రైతాంగ ప్రయో జనాలు కాపాడబడేవి. కానీ ఇప్పుడు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, పాలమూరు – రంగారెడ్డి నల్గొండ ప్రజల ప్రయోజనాల పట్ల పూర్తి నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం వల్ల పూచిక పుల్లంత పని కూడా చేయలేకపోవడం వల్ల ఆ ప్రాంతం ప్రజలు రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. రెండేళ్లు గడిచినా కూడా, తెలంగాణ రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంకా తెలంగాణ సమాజం మౌనం వహించ జాలదు. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు, కృష్ణా జలాల్లో కేవలం 45 టీఎంసీలు ఒప్పుకోవడం అనేది ఘోరాతిఘోరం, దుర్మార్గం. కాబట్టి సాగునీరు తెలంగాణ రైతాంగ ప్రయోజనాలను కాపాడే విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నటికీ రాజీ పడబోదు. ఇటువంటి కీలక సమయంలో పైన తెలిపిన విషయాలతో పాటు, పార్టీ సంస్థాగత నిర్మాణ విషయాలు సహా పలు అంశాలను.. ఈనెల 19వ తేదీన నిర్వహించబోయే సంయుక్త సమావే శంలో పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన కూలంకషంగా చర్చ జరగనున్నది. అందుకు అనుగుణంగా చేపట్టబోయే ప్రజా ఉద్యమాల నిర్మాణం, అనుసరించాల్సిన కార్యాచర ణపై కీలక నిర్ణయాలు ఉంటాయి. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ., పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణం, జలాల కేటాయింపు., గోదావరి కృష్ణా జలాల విషయంలో, ఆంధ్ర జలదోపిడి పైన పోరాడేందుకు.. ఒక ఉద్యమ స్వరూపానికి ఈ సమావేశంలో శ్రీకారం చుట్టడం జరుగుతుంది.

# గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి





**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 14 (నినాదం):** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బల పరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం శ్రీరం గాపురం మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలి పించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందని, అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు మీ గ్రామ సర్పంచ్ గా గెలిస్తే గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలతో అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 3 వ విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాబోయే రోజుల్లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రత్యేక నిధుల ద్వారా గ్రామాలను పూర్తిస్థాయిలో అభి వృద్ధి చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి పథకాలను ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. గ్రామా లు కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి చెందుతాయని, రాబోయే మరో మూడు సంవత్సరాలతో పాటు వచ్చే పది సంవత్సరాల కాలం ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ప్రజలు తమ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గుర్తులపై వేసి గెలిపించాలని అన్నారు. కొంతమంది మాయపూరితంగా ఓటు వేయించుకొని గ్రామా లను అభివృద్ధి చేయకుండా నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని, అందుకోసం ప్రజలు ఆలో చించి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వా నికి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓటు వేసి సర్పంచ్ లుగా గెలిపించాలని ఆయ న సూచించారు. గ్రామ సర్పంచుల తోపాటు వార్డు సభ్యులను కూడా కాంగ్రెస్ పార్టీ బల పరిచిన నాయకులకు మీ అమూల్యమైన ఓటు వేయాలని అన్నారు. గ్రామాలు దేశానికి పట్టు కొమ్మలని, అందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు. మీ ఓటును వృధాగా ఇతర పార్టీలకు వేస్తే ప్రయోజనం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు శ్రీహరి రాజు, రంజిత్, దయాకర్ రెడ్డి, సత్యం, షకీల్, సురేం దర్ గౌడ్, వెంకటేష్ సాగర్, రాములు యాద వ్, పెబ్బేరు, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఎంఎస్ యూనియన్ వారి జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్14 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల చౌరస్తాలో కుత్బుల్లాపూర్ మండల్ బి.ఎం.ఎస్ యూనియన్ జెండాను బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు, కార్మికులకు ప్రభుత్వం అందించే ప్రమాద బీమా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు రవిశంకర్ యూనియన్ అధ్యక్షులు వెంకట్ మహేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బిఎంఎస్ నాయకులు శ్రీవాత్సవ, శంకర్, బాలయ్య, శేఖర్, రాజు, కాశయ్య గోవింద్, ఎట్టయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంటా సిద్దిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే, నాగేష్, నరేందర్ రెడ్డి సమ్మెనేత బాల మల్లేష్, నదీమ్ రాయ్, అనిల్, ఆనంద్ బాబు, బేకు అశోక్, కాలే గణేష్, జయం చారి, చెరుకూరి కృష్ణ, రాజు యాదవ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా గెలుపొందిన ఎగ్యారపు లింబాద్రిని సన్మానించిన కల్వకుంట్ల సుజిత్ రావు




**మల్లాపూర్, డిసెంబర్ 14 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నూతనంగా గెలుపొందిన కొత్త దాంరాజ్ పల్లి సర్పంచ్ ఏగ్యరపు లింబాద్రిని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొత్త దాంరాజ్ పల్లి బిఆర్ఎస్ నాయకులు బద్దం వెంకట్ రెడ్డి కి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మల్లాపూర్ ఏఎంసి డైరెక్టర్ బద్దం రాధా సుధాకర్ రెడ్డి, కిసాన్ సేల్ జిల్లా కాంగ్రెస్ ఉప అధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి, మెండు గంగారెడ్డి, లోకా ప్రతాప్ రెడ్డి, మామిడి రాజశేఖర్ రెడ్డి, బద్దం సుధాకర్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, ఎగ్యరపు రాకేష్, రాహుల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో బిఆర్ఎస్ హవా

**రెండో విడత స్థానిక ఎన్నికల్లో ఘన విజయం.. మండల కేంద్రంలో 843 ఓట్ల మెజారిటీ**

**నల్లబెల్లి, డిసెంబర్ 14(నినాదం) :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో జరిగిన రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించింది. మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు గాను 90 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉండగా, అధిక సంఖ్యలో గ్రామ పంచాయతీలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగెల్లి జ్యోతి ప్రకాష్ 843 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఆయనకు 1870 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరికి సుజాత త్యాగరాజుకు 1027 ఓట్లు మాత్రమే లభించాయి. మండల కేంద్రంలోని 12 వార్డులకు గాను 10 వార్డులను బిఆర్ఎస్ గెలుచుకోగా, ఒక వార్డును కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మరో వార్డు ఏకగ్రీవంగా ఎన్నికై, ఆ సభ్యుడు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. మండలంలోని అసరవెల్లి, మేడపెల్లి, గొల్లపల్లె, అర్వేపల్లె, రాంపూర్, దస్తగిపెల్లి (బిఆర్ఎస్), శెనిగరం, గోవిందాపు,ముడుచెక్కాలపల్లె, కన్నరావుపేట, ముచ్చింపుల తండా, లింకాలపల్లి, రుద్రగూడెం, నారక్కపేట గ్రామ పంచాయతీల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. అధికార పార్టీ కాంగ్రెస్ కొండాయలపల్లె, అర్షణపల్లి, ముచ్చింపుల ,బుచ్చిరెడ్డిపల్లి, రేలకుంట, నందిగామ, కొండాపూర్, నాగరాజుపల్లి, మామిండ్ల వీరయ్య పల్లి, గుండ్ల పహాడ్, రామ్ తీర్థం, అర్వయ్యపల్లి, ధర్మరావుపల్లి గ్రామ పంచాయతీల్లో గెలుపొందింది. మండలంలో తొలిసారిగా బిజెపి పార్టీ ఖాతా తెరిచింది. రంగాపురం గ్రామయు పంచాయతీని బిజెపి కైవసం చేసుకుంది. గెలుపొందిన సర్పంచ్అభ్యర్థులు కార్యకర్తలు సంతోషంతో సంబరాలు జరుపుకున్నారు

# చెరగని గీతలు.. బాపు బొమ్మలు



**డిసెంబర్ 15 బాపు జయంతి**

**ముగ్ధ మనోహర రూపాల సౌందర్యాన్ని నయనానందకరంగా చూపే కుంచె పేరే బాపు. బాపు గీసే బొమ్మలు మాట్లాడతాయి, సిగ్గు పడతాయి, నవ్విస్తాయి, వెక్కిరిస్తాయి, సకల చేష్టలూ ప్రదర్శిస్తాయి. బాపు రేఖాచిత్రాలు ఎలా గీసినా అవన్నీ కార్టూన్లు అయి సమ్మోహన పరుస్తాయి. అందమైన అమ్మాయికి మారుపేరు 'బాపు బొమ్మ'. బాపు రమణతో కలిసి సృష్టించిన బుడుగు, సీగాన పెసూనాంబ, రెండుజెళ్ళ సీత, అప్పుల అప్పారావు, గిరీశం, లావుపాటి పెళ్ళాం-బొచ్చుకుక్క లాంటి బుజ్జి మొగుడూ... వీరంతా గుర్తుకు వస్తే నవ్వు కాకుండా ఉండడం అసాధ్యం. బాపు జయంతి డిసెంబర్ 15న ఆ సందర్భంగా బాపు జ్ఞాపకాలు కొన్ని: బాపు (డిసెంబరు 15, 1933 - ఆగష్టు 31, 2014) బాపు గీత, బాపు వ్రాతలను తెలుగువారి సంస్కృతిలో భాగం చేసుకున్న బహుముఖ ప్రజాశాలి బాపు. అయన చిత్రం ప్రచురించని తెలుగు పత్రికలు బహు అరుదు.**

బాపు అసలు పేరు సత్తిరాజు వెంకట లక్ష్మీనారాయణ. బాపు డిసెంబరు 15, 1933 వ సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లా, ఇరగవరం మండలం కంతేరులో వేణు గోపాల రావు, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించాడు. 1955 వ సంవత్సరంలో మద్రాసు విశ్వవిద్యాలయం నుండి లాయర్ పట్టా పుచ్చుకున్నాడు. అదే సంవత్సరం ఆంధ్ర పత్రిక దినపత్రికలో వ్యంగ్య చిత్రకారునిగా చేరారు.

బాపు చిత్రకళ ఒక విషయానికి పరిమితం కాలేదు. 1945 నుండి బాపు చిత్రాలనూ, వ్యంగ్య చిత్రాలనూ, పుస్తకాల, పత్రికల ముఖ చిత్రాలనూ, కథలకు బొమ్మలనూ, విషయానుగుణ చిత్రాలనూ పుంఖాను పుంఖాలుగా వేశాడు. కొత్త రచయితలూ, ప్రసిద్ధ రచయితలూ, పురాణాలూ, జీవితమూ, సంస్కృతీ, రాజకీయాలూ, భక్తీ, సినిమాలూ - అన్ని రంగాలలో ఆయన గీతలు వాసికెక్కాయి.

దర్శకుడిగా బాపు మొదటి చిత్రం సాక్షి. తరువాత ఆయన ఎన్నో వైవిధ్యమైన దృశ్య కావ్యాలను వెండి తెరపై సృష్టించారు. అందులో 'ముత్యాల ముగ్గు' సినిమాను తెలుగు సినిమా ప్రేక్షకులు ఎప్పటికీ మరచిపోలేరు. బాపు దర్శకత్వంలో వచ్చిన తెలుగు, హిందీ సినిమాలు అవార్డులు, రివార్డులు పొందటముతో పాటు అచ్చ తెలుగు సినిమాకి ఉదాహరణలుగా చరిత్రలో నిలిచిపొాయ.

బాపు-రమణలవి అవిభాజ్య శరీరాలు. ఒకరిది లేఖా చిత్రమైతే, మరొకరిది రేఖా చిత్రం. రెండూ కలిస్తే మనోహర చిత్రం... అదే చలనచిత్రం. అందుకే బాపు, రమణ లను వేరు చేసి చూడలేం. 1942లో అప్పటి మద్రాసులోని పీఎస్ హైస్కూల్లో ఐదు, ఆరు తరగతులు కలిసి చదువు కున్నప్పటి నుంచి బాపు, రమణల మధ్య స్నేహం పరిమళించింది. అది చివరి వరకూ కొనసాగింది. పాఠశాల రోజుల్లోనే 'బాల' అనే చిన్నపిల్లల మ్యాగజైన్‌కు 'అమ్మమాట వినకపోతే' అనే కథను రమణ రాస్తే, దానికి బాపు బొమ్మలు వేశారు. అలా వారి ప్రయాణం మొదలైంది. .

రమణ రాత, బాపు గీతలో వెలువడ్డ 'కోతికొమ్మచ్చి' 'బుడుగు'లు తెలుగు సాహితీవనంలో ఎన్నటికీ వాడిపోని అక్షర సుమాలు. దర్శకుడిగా బాపు మొదటి చిత్రం సాక్షి. తరువాత ఆయన ఎన్నో వైవిధ్యమైన దృశ్య కావ్యాలను వెండితెరపై సృష్టించారు. అందులో 'ముత్యాలముగ్గు' సినిమాను తెలుగు సినిమా ప్రేక్షకులు ఎప్పటికీ మరచి పోలేరు.

1967లో సాక్షి (సినిమా) చిత్రదర్శకునిగా సినిమా రంగంలో అడుగు పెట్టిన బాపు మొదటి చిత్రంతోనే ప్రసంసలు అందుకొని, మొత్తం 41 చిత్రాలకు దర్శకత్వం వహించాడు. బాపుకు స్వదేశీ, విదేశీ పురస్కారాలు ఎన్నో లభించాయి.

సీతాకల్యాణం సినిమా లండన్‌లో జరిగిన ఫిలిం ఫెస్టివల్, షికాగో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. బాపు దర్శకత్వం వహించిన ముత్యాల ముగ్గు చిత్రానికి ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా (1975 వ సంవత్సరం) భారత ప్రభుత్వ బహుమతి, 1986 వ సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఎ.పి కళా వేదిక ద్వారా రఘుపతి వెంకయ్య స్మారక బహుమతి మదర్ థెరిస్సా బహూకరించగా తన స్నేహితుడు ముళ్ళపూడి వెంకట రమణతో కలిసి స్వీకరించారు.

చెన్నై (తమిళనాడు) శ్రీ రాజలక్ష్మి ఫౌండేషన్ వారి రాజ్యలక్ష్మి బహుమతి 1982లో,

1991లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి గౌరవ డాక్టరేట్ కళాప్రపూర్ణ,

1992లో అమెరికా తెలుగు అసోసియేషన్ (%ూూూ%) వారిచే శిరోమణి బహుమతి అమెరికాలో స్వీకరణ,1993లో మిస్టర్ పెళ్ళాం సినిమాకు ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా భారత ప్రభుత్వ బహుమతి,1995లో తెలుగు అసోసియేషన్ అఫ్ నార్త్ అమెరికా వారిచే తెలుగు చిత్ర కళా, సాహిత్య, సాంస్కృతిక, సినిమా రంగాలకు తన ఏభై సంవత్సరాల (గోల్డెన్ జూబ్లీ సెలెబ్రేషన్) సేవకు గాను ఘన సన్మానం,

బాపు మీద ప్రముఖ తెలుగు సినిమా దర్శకుడు వంశీ తీసిన డాక్యుమెంటరీ చిత్రానికి 1996 వ సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నంది అవార్డు,

2001 జూన్ 9 వ సంవత్సరంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్టూనిస్ట్స్ (%××జ%) వారిచే జీవిత సాఫల్య బహుమతి, 2002లో తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట బహుమతి, అకాడమీ అఫ్ ఫైన్ ఆర్ట్స్, తిరుపతి వారిచే ప్రెసిడెంట్ అఫ్ ఇండియా అవార్డు,

బాలరాజు కథ (1970), అందాల రాముడు (1973), ముత్యాల ముగ్గు (1975), పెళ్లి పుస్తకం (1991), మిస్టర్ పెళ్ళాం (1993), శ్రీరామరాజ్యం (2011) సినిమాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి నంది పురస్కారాలు, 2013 కు ప్రకటించిన పద్మ పురస్కారాలలో కళల విభాగంలో తమిళనాడు రాష్ట్ర విభాగంలో పద్మశ్రీ బహుమతి లభించాయి.

2014 ఆగస్టు 31న చెన్నైలోని ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాపు తిరిగి రాని లోకాలకు వెళ్లి పోయారు.

కొంటెబొమ్మల బాపు
కొన్ని తరముల సేపు
గుండె ఊయలలూపు
ఓ కూనలమ్మా!

ఇలా ఆరుద్ర బాపుకు ఎప్పుడో చేసిన పద్యాభిషేకం బాపు అభిమానుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్...**
**9440595494**


**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

Chola
Enter a better life

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") నిబంధనల క్రింద

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (ది సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీతలను కోరారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం.(లు): LAP3IDD000043886<br>1. శ్రీ/శ్రీమతి బానోత్ నవీన్<br>2. శ్రీ/శ్రీమతి బానోత్ సంగీత<br>క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: ఇం.నెం. 1-7/ఎ/6, రుద్రంగి కరీంనగర్, మెయిన్ రోడ్, చందుర్తి, తెలంగాణ - 505307 క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: సర్వే సం. 92/ఎ/ఇ/2/1/1 / ఇం.నెం. 1-7-ఎ/6 సమీపాన, రుద్రంగి లోకాలిటీ రెసిడెన్షియల్ బిల్డింగ్ గ్రామం & మండలం: రుద్రంగి, జిల్లా:- రాజన్న సిరిసిల్ల, అంగన్వాడీ స్కూల్ దగ్గర, చందుర్తి- 505307 | Rs. 19,00,000/- | 09.12.2025<br>09.12.2025 నాటికి రూ. 20,24,707/- (రూపాయలు ఇరవై లక్షల ఇరవై నాలుగు వేల ఏడు వంద ఏడు మాత్రమే) | తెలంగాణ, రాజన్న సిరిసిల్ల జిల్లా, రుద్రంగి గ్రామం & మండలం వద్ద ఉన్న సర్వే నెం. 92/ఎ/ఇ/2/1/1లో 605 చ.గ.ల విస్తీర్ణం గల భూమి గల ఇంటి నెం (కేటాయించబడలేదు) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: 15 అడుగుల రోడ్డు, ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం. |
| 2 | రుణ ఖాతా నెం.(లు): HL02SRC000053136<br>1. శ్రీ/శ్రీమతి గౌరీ పరశురాములు<br>2. శ్రీ/శ్రీమతి గౌరీ స్వప్న<br>క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా:- ఇం.నెం. 4-33, జక్కాపూర్ చిన్నకోడూర్, సిద్దిపేట, వాటర్ ట్యాంక్, మెదక్, తెలంగాణ- 502276. క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా:- సర్వే నెం. 99/ఎఎ/ ఇంటి నెం. 10-4-30/9/3 సమీపాన, నసర్పూర కాలనీ లొకాలిటీ రెసిడెన్షియల్ బిల్డింగ్ సిద్దిపేట్ సిద్దిపేట్ సిద్దిపేట్ జిల్లా- 502103 తెలంగాణ నసర్పూర కాలనీ లొకాలిటీ రెసిడెన్షియల్ బిల్డింగ్ సిద్దిపేట్ సిద్దిపేట్ సిద్దిపేట్ జిల్లా- 502103 తెలంగాణ సిద్దిపేట్ టెంపుల్ దగ్గర, మెదక్- 502114 | Rs. 20,25,000/- | 09.12.2025<br>09.12.2025 నాటికి రూ. 21,54,985/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల యాభై నాలుగు వేల తొమ్మిది వందల ఎనభైదు మాత్రమే) | తెలంగాణ, సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ మున్సిపాలిటీ, ప్రశాంత్ నగర్ వద్ద ఉన్న సర్వే నెం. 99/ఎఎలోని 85 చ.గ.ల విస్తీర్ణము గల భూమి పై నిర్మించబడిన జి+2 గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గీతకు చెందిన ఖాళీ ప్రదేశం, పశ్చిమం: మల్లేశంకు చెందిన ఖాళీ ప్రదేశం, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: అశోక్ యొక్క ఖాళీ ప్రదేశం & 6 అడుగుల రోడ్డు.<br>డిపాజిట్ తన సాక్ష్యాన్ని పైన తెలిపిన రోజు, నెల మరియు సంవత్సరంలో అతను/ఆమె తెలియజేసారు |
| 3 | రుణ ఖాతా నెం.(లు): HL29KRM000128987<br>1. శ్రీ/శ్రీమతి గజ్జెల విజయ్ థామస్ (అలియాస్) గజ్జెల థామస్<br>2. శ్రీ/శ్రీమతి గజ్జెలా స్వర్ణలత<br>క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: ఇంటి నెం 5-55/4/2, రాజీవ్ నగర్, చింతకుంట, హనుమాన్ దేవాలయం దగ్గర, కరీంనగర్, తెలంగాణ - 505001 క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: ఇంటి నెం. 5-55/4/2, ఇంటి నెం. 5-55/4/2, చింతకుంట గ్రామం, కొత్తపల్లి మండలం, కరీంనగర్ జిల్లా, చింతకుంట గ్రామం, కొత్తపల్లి మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ, 505001 | Rs. 21,00,000/- | 09.12.2025<br>09.12.2025 నాటికి రూ. 21,59,378/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల యాభై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే) | కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మండలం, చింతకుంట గ్రామం, రాజీవ్ నగర్ లొకాలిటీ వద్ద ఉన్న 193.20 చ.గ.ల విస్తీర్ణం గల భూమి పై నెం. 5-55/4/2 గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వెంకటేశం ఇల్లు, పశ్చిమం: శ్రీకాంత్ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఖాళీ ప్రదేశం.<br>డిపాజిట్ తన సాక్ష్యాన్ని పైన తెలిపిన రోజు, నెల మరియు సంవత్సరంలో అతను/ఆమె తెలియజేసారు |

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీనుండి 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/లేదా సీలు వేయుటకు** కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

సం/-
ప్రదేశం: రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట్, కరీంనగర్, తెలంగాణ
తేది: 09.12.2025
అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున


# యువత స్వయంకృషితో ఎదగాలి

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** యువత స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరి కొంతమందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. ఆదివారం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ది జావేద్ హబీబ్ సెలూన్ షాప్ ను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అన్వర్ షరీఫ్, షరీఫ్, సీతారామయ్య, పూర్ణ చందర్ రావు,రోషన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సమయపురం మారెమ్మ(మహాలక్ష్మి) ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 14 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లో శ్రీ సమయపురం మారెమ్మ ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆలయ నిర్మాణం భక్తుల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చేలా అన్ని సౌకర్యాలతో చేపట్టాలని తెలిపారు. భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుం డా నిర్మాణ పనులు కొనసాగించాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, వెంకటేశ్వర ఆలయ మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆలయ ధర్మకర్త రామకృష్ణ, కాలనీ వాసులు విట్టల్, మల్లా చారి, త్రివేణి, తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కె.వి.రాజు, శ్రీను, విజయ్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్, మహంకాళి, పరశురాం, ప్రభాకర్ ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా 84.7శాతం పోలింగ్ జరిగింది

**మిర్యాలగూడ, డిసెంబర్ 14:** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని 1మండలాల్లో ఆదివారం జరిగిన గ్రామంచయేతిల ఎన్నికల్లో సుమారు 84.7 శాతం పోలింగ్ జరిగింది. డివిజన్ లో సుమారు 2,09576 మంది ఓటర్లుండగా అందులో 1,46,709పురుషులు, 1,52,840మహిళలున్నారు. ఓటర్లు అధికం ఓటింగ్ లో మహిళలలే అధికంగా పా ల్గొన్నారు. పురుషులు 1,30,941మంది ఓటు హక్కు వినియోగించుకోగా, మహిళలు 1,34,901మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలంలో 55,537 మొత్తం ఓటర్లలో 22,583 మంది పురుషులు, 23, 341మహిళలున్నారు. వారిలోమహిళలే ఓటింగ్ లో ముందున్నారు. మిర్యాలగూడ మండలంలో కొత్తపేటలో477 ఓటర్లలో 341 ఓటు హక్కు వినియోగించుకున్నారు, 71.5 శాతం నమోదు కాగా, జెత్యతండాలో 96.7 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. కొన్ని పంచాయతీల్లో ఓటర్లు ఉదయం 11 గంటలకే 70 శాతం ఓటు వేశారు.

# గ్రంథాలయ ఉద్యమ నేత కోదాటి

**డిసెంబర్ 15... కోదాటి నారాయణ రావు జయంతి**



కోదాటి నారాయణరావు (డిసెంబరు 15, 1914 - నవంబరు 11, 2002) గ్రంథాలయోద్యమం నేత, విశాలాంధ్ర ప్రచారకులు, జర్నలిస్టు, సామాజిక సేవకులు. ఆయన నల్గొండ జిల్లా రేపాల గ్రామంలో జన్మించారు. తండ్రి రంగారావు గారు రేపాల కరణం . రేపాలలోని శ్రీ లక్ష్మీనరసింహ మనోహర బాలభారతీ పుస్తక భాండాగారం బాల్యం నుండే అతన్ని ఆకర్షించింది. దాని కార్యకర్తగా గ్రంథాలయ మంచి చెడ్డలు చూసేవారు. ప్రాథమిక తర్వాత సూర్యాపేటలో మెట్రిక్ పూర్తిచేశారు. ఆర్థిక కారణాల వలన సాయం కళాశాలలో చేరి పట్టా పొందారు. బీఎస్సీ, ఎల్ఎల్బి అభ్యసించి హైదరాబాదులో స్థిరపడి, హైదరాబాదు సంస్థానంలో తెలంగాణ ప్రజలను జాగృతం చేశారు. విజయవాడ నుంచి వెలువడే ఆంధ్రవాణి పత్రికకు విలేకరిగా, కొంతకాలం గోల్కొండ పత్రికలో కూడా పనిచేశారు. మందుకుల నరసింగరావు సంపాదకత్వంలోని "రయ్యత్" పత్రికలో ఏజెంట్ గా పనిచేశారు. తర్వాత ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ ఏజన్సీ తీసుకోవడంతో ప్రజా జీవనంతో సంబంధంలో ఏర్పడింది. అయన అస్పృశ్యతా నివారణోద్యమం, గ్రంథాలయోద్యమం, జాతీయోద్యమం లలో ప్రముఖ పాత్ర పోషించారు. ఖమ్మంలోని విజ్ఞాన నికేతన గ్రంథాలయం ఆయన కృషి వలన స్థాపించ బడింది. గ్రంథాలయోద్యమం ద్వారా విశాలాంధ్రకు నాంది పలికారు. విజ్ఞాన నికేతనానికి జరిగే వార్షికోత్సవాల ద్వాతా నిజాం, బ్రిటిష్ వారిలో ప్రముఖులను కోదాటి సమావేశ పరిచేవారు. 1940లో ధర్మవరంలో జరిగిన సభలో నిజాం ప్రభుత్వ రాజకీయ సంస్కరణలను వ్యతిరేకిస్తూ తీర్మానం ప్రవేశ పెట్టారు. 1941ఆంధ్ర మహాసభలో విశాలాంధ్ర తీర్మానం ప్రవేశ పెట్టారు. క్విట్ ఇండియా ఉద్యమంలో అజ్ఞాతంగా పనిచేశారు. 1948లో నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారు. 1948-49లో అఖిల భారత కాంగ్రెస్ కమిటి సభ్యులుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘానికి, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థకు అధ్యక్షులుగా పనిచేశారు. 1944లో ఇల్లెందులో 25వ ఆంధ్ర గ్రంథాలయ మహాసభకు బూర్గుల రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది. కోస్తా, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల నుండి అనేకమంది ప్రముఖులు విచ్చేశారు. విశాలాంధ్ర స్వరూపాన్ని ఆ సభ ప్రతిబింబించింది. గ్రంథాలయోద్యమం యావదాంధ్ర దేశానికి ప్రాతినిధ్యం వహించే ఉద్యమంగా మారింది. ఖమ్మంలో అస్పృశ్యతా నివారణ కోసం నిర్విరామంగా కృషిచేశారు. కోదాటి నాయకత్వంలో ఎందరో యువకులకు తిరుగుబాటు బీజాలు వేసి కనువిప్పు కలిగించారు. తెలంగాణా ఉద్యమంలో కోదాటి, కాళోజీ, కొమరగిరి నారాయణరావు గారలు ఎంతో సన్నిహితంగా ఉండేవారు. ముగ్గురిని నారాయణ త్రయం లేదా కకారత్రయం అనేవారు. గాంధీ స్మారక నిధి కార్యదర్శిగా, గాంధీ భవన్ మేనేజింగ్ ట్రస్టీగా, సర్వోత్తమ గ్రంథాలయానికి అధ్యక్షునిగా ఆయన వ్యవహరించారు. కృష్ణదేవ రాయాంధ్ర భాషానిలయం అధ్యక్షులుగా, భాగ్యనగర ఖాదీ సమితి కార్యదర్శిగా కూడా పనిచేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం కోదాటికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. కోదాటి నారాయణరావు నవంబరు 11, 2002న మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్..**
**9440595494/**

# ప్రశాంతంగా ముగిసిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు

## ప్రశాంతంగా రెండవ విడత పంచాయతీ ఎన్నికలు

**- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-రెండవ విడత పోలింగ్ 91.21 శాతం నమోదు**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 14 (నినాదం):**
రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆదివారం ఖమ్మం జిల్లా లోని 6 మండలాల్లో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి తెలిపారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెం డవ విడత 160 గ్రామ పంచాయ తీలకు,1379 వార్డులకు నిర్వహిం చిన పోలింగ్ లో 91.21 శాతం మంది తమ ఓటు హక్కును సద్వి నియోగం చేసుకున్నారని అన్నా రు.ఉదయం 9 గంటల వరకు 27. 78 శాతం,11 గంటలకు 64.32 శాతం,1 గంట వరకు 85.95 శాతం పోలింగ్ నమోదైందని, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకు న్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవ కాశం కల్పించామని, వారితో కలిపి మొత్తం ఖమ్మం జిల్లాలో 91.21 శాతం పోలింగ్ నమోదైందని అన్నా రు. రెండవ విడత పోలింగ్ నిర్వ హించిన కామేపల్లి మండలంలో 87.03 శాతం, ఖమ్మం రూరల్ మం డలంలో 93.76 శాతం, కూసుమం చి మండలంలో 90.92 శాతం, ము దిగొండ మండలంలో 91.52శాతం, నేలకొండపల్లి మండలంలో 91.69 శాతం, తిరుమలాయపాలెం మండ లంలో 91.57 శాతం పోలింగ్ న మోదైందని, మొత్తం 2 లక్షల 48 వేల 239 మంది ఓటర్లకు గాను 2 లక్షల 26 వేల 417 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియో గం చేసుకున్నారని, మొత్తంగా రెం డవ విడతలో 91.21 శాతం పోలిం గ్ నమోదు అయినట్లు కలెక్టర్ అ న్నారు.ప్రశాంతంగా ఎన్నికలు జ రిగేలా కలెక్టరేట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని, ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క లెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మాని టరింగ్ సెల్ ద్వారా 6 మండలాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని ప రిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, సిపిఓ ఏ. శ్రీనివాస్, కలెక్ట రేట్ ఏఓ కె. శ్రీనివాస రావు,రెవె న్యూ సిబ్బంది,టెక్నికల్ టీమ్ స భ్యు లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో 76.71 శాతం పోలింగ్

**కామారెడ్డిలో 86.08శాతం పోలైన ఓట్లు**





**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 14 (నినాదం) :** నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోరెండో విడత పంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరి గాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9 నుంచి 11 మధ్య ఊపందుకుంది. 11 గంటల వరకు ఉమ్మడి జిల్లా లో సగానికి పైగా ఓటర్లు ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. మధ్యాహ్నం 1 గంటల వరకు కూడాపోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఉండటంతో 2 గంటల వరకు అవకాశం ఇచ్చారు. దీనితో నిజామాబాద్ జిల్లాలో మొత్తంగా 76.71 శాతం,కామారెడ్డి 86.08 శాతం ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ ప్రక్రియ ముగిసిన చోట మధ్యాహ్నం 2గంటల నుంచి వార్డు సభ్యులు ఎన్నుకున్నారు. అందులో మెజారిటీ సభ్యుల ఇష్టం ప్రకారంఉప సర్పంచ్ ల ఎన్నిక జరిగింది. సర్పంచ్ పదవికి ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం ప్రారంభమైరాత్రి వరకు సాగింది. నిజా మాబాద్ జిల్లా రెండో విడత పంచాయతీ ఎన్నికల్లోభాగంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో158 పంచాయతీలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి. 158 పంచాయతీలకు 568 మంది సర్పంచ్అభ్యర్థులు, 1081 వార్డు మెంబర్స్ స్థానాలకు 2634 మంది బరిలో నిలిచారు.. మొత్తం2,38,838 మంది ఓటర్లు కి గాను 1,83,219మంది ఓట్లు వేశారు. అందులో 1.06,737 మంది మహిళలు ఉండగా, 76,479 మంది పురుషులుఉన్నారు. ధర్పల్లి మండలం లో 29019 మందిఓటర్లకు 21,049 మంది ఓట్లు వేయగా, డిచ్పల్లిలో 43,382 ఓట్లకు గాను 33,111 ఓటు వేయగా, ఇందల్వాయి 29258 మందికి గాను 22054 , జక్రాన్ పల్లిలో 31266ఓట్లకు గాను 23471, మాక్లూర్ లో 25665 కిగాను 20255, మోపాల్ లో 29062 ఓట్లకు గాను 23031, నిజామాబాద్ రూరల్ లో 19641 ఓట్లకు గాను 15806, సిరికొండ మండలం లో31545 మంది ఓట్లకు గాను 24442 ఓట్లు పోలయ్యాయి. నిజామాబాద్ రూరల్ లో అత్యధికంగా80.47 శాతం, అత్యల్పంగా ధర్పల్లి లో 72.54శాతం ఓట్లు నమోదు అయ్యాయి..కామారెడ్డి జిల్లాలో రెండో విడత ఎన్నికలు 153 పంచాయతీలకు,873 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాలకు చెందిన 8మండలాల్లో పంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో 1,64,301 మంది ఓటర్లకు గాను 1,41,424 మందిఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 67,768 మంది పురుషులు, 73656 మంది మహిళలు ఓట్లు వేశారు. జిల్లాలో 86.08 శాతంఓటింగ్ జరిగింది. ఎల్లారెడ్డి అత్యధికంగా 18,389 మంది ఓటర్లకు గాను 16498 మందిఓట్లు వేయగా , అత్యల్పంగా పిట్లం మండలంలో35,073 మందికిగాను 29502 మంది, గాంధారిమండలం లో 30,886 ఓట్లకు గాను 26322 మందిఓట్లు వేశారు. లింగంపేట్ లో 30489 కి గాను 25,501 ఓట్లు పోల్ అయ్యాయి. మహమ్మద్ నగర్లో 13,607 మందికిగాను 11795 మంది,నాగిరెడ్డి పేట్ 21,994 కు గాను 19506 మంది ఓట్లు వేశారు.

## నాలుగు తరాలు ఓటేసిన వేళ



**కొత్తగూడెం, డిసెంబర్14(నినాదం):**
ఈ చిత్రంలో కనిపిస్తున్న వీరంతా... ఒకే కుటుంబానికి చెందిన వారు. అయితే ఇందులో విశేషం ఏముందని అనుకుంటున్నారా..!! అయితే ఈ విశేషం మీరు తెలుసుకోవాల్సిందే.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలోని నందతండా పంచాయతీకి ఆదివారం జరిగిన ఎన్నికలలో ఓటేసేందుకు వచ్చారు ఈ మహిళలు. అయితే వీరు ఐదు తరాలకు చెందిన వారు. వీరిలో నాలుగు తరాల వారు ఓటేశారు. లక్ష్మికాంతమ్మకు(102) ఓటేయ్యగా, ఆమె కుమార్తె వాణి(80), ఆమె కుమార్తె శ్రీదేవి(52), ఆమె కూతురు స్వాతి(32) కూడా ఓటేశారు. అయితే వీరితో పాటు స్వాతి కుమార్తె షణ్ముక అన్నిక్ష(6) కూడా వచ్చింది. దీంతో మొత్తం ఐదు తరాల వారు ఈ ఎమ్నికలకు హాజరు కావడంతో పంచాయతీ ప్రజలు ఎంతో ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మి కాంతమ్మ మాట్లాడుతూ.. ఈ వయసులో కూడా ఎంతో ఓపికతో ఓటు వేసేందుకు వచ్చానని, ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. కాగా శతాధిక వృద్ధురాలు హాజరు కావడం పట్ల అందరూ సంతోషం వ్యక్తం చేశారు.

## కాకతీయ పాఠశాలలో విద్యార్థులకు 'లెర్నర్స్ లెడ్ కాన్ఫరెన్స్'





**విద్యార్థులను అభినందించిన మండల విద్యాధికారి**

**మెరుగైన విద్యను అందించడమే కాకతీయ విద్యా సంస్థల లక్ష్యం**

**విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు**

**జమ్మికుంట, డిసెంబర్ 14 ( నినాదం ):**
జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలలో విద్యార్థులు వివిధ అంశాలపై ప్రెజెంటేషన్లు, ప్రాజెక్టులు, సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించేందుకు 'లెర్నర్స్ లెడ్ కాన్ఫరెన్స్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే స్వయంగా తయారు చేసిన ప్రాజెక్టులు ఏర్పాటు చేసి విద్యార్థులు తమ అభిప్రాయాలు, ఆలోచనలు, నేర్చుకున్న విషయాలను స్వయంగా ప్రదర్శించే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి హేమలత ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. కాకతీయ విద్యాసంస్థల అధినేత చైర్మన్ కరస్పాండెంట్ సుధాకర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ కరస్పాండెంట్ సుధాకర్ రావు మాట్లాడుతూ... విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. నేటి విద్యా విధానంలో కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రెజెంటేషన్ నైపుణ్యాలు కూడా కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, లైబ్రరీ, క్రీడా సౌకర్యాలు వంటి వసతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ, విద్యార్థులు స్వయంగా నేర్చుకున్న విషయాలను వేదికపై వ్యక్తపరచడం వల్ల ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. నేటి విద్యా విధానంలో విద్యార్థి కేంద్రిత బోధన ఎంతో అవసరమని పేర్కొన్నారు. 'లెర్నర్స్ లెడ్ కాన్ఫరెన్స్' వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.కాకతీయ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఉత్తమ విద్యా సంస్థగా నిలుస్తోందని ప్రశంసించారు... ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ముఖ్య అతిథులను తల్లిదండ్రులను అలరించారు. విద్యార్థులు వివిధ అంశాలపై ప్రెజెంటేషన్లు, ప్రాజెక్టులు, సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అన్నం ఫౌండేషన్ ఆశ్రీతులకు దుప్పట్ల బహూకరణ



**ఖమ్మం, డిసెంబర్ 14(నినాదం):**
ఖమ్మం నగరంలో శ్రీ అన్నం శ్రీనివాసరావు నిర్వహిస్తున్న అన్నం ఫౌండేషన్ రెస్క్యూ హోమ్ లో ఆశ్రయం పొందుతున్న అరవై మంది అనాధ మహిళలకు, మధిర పుల్లఖండం సత్యనారాయణ మూర్తి, కల్పన, పుల్లఖండం వెంకట పురుషోత్తం, అనసూయ మెమోరియల్ ట్రస్ట్" తరపున 14,000 రూపాయల విలువగల అరవై దుప్పట్లు బహూకరించినారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపిన వనమా రాఘవ



**కొత్తగూడెం, డిసెంబర్14(నినాదం):**
కొత్తగూడెం నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు సర్పంచ్లుగా ఘన విజయం సాధించడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయం సాధిం చిన సర్పంచ్లకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, విశ్వాసంతోనే ఈ విజయం సాధ్యమైందని వనమా రాఘవ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు చేసిన అభివృద్ధి ఫలాలు ప్రజల్లోకి బలంగా చేరాయని, అదే ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా ప్రతిబింబించిందని అన్నారు. సర్పంచ్లుగా ఎన్నికైన వారు గ్రామాల్లో పారదర్శక పాలన అందిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుం డాలని సూచించారు. గ్రామ స్థాయిలో బీఆర్ఎస్ బలపడేందుకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు చేసిన కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో కూడా కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు బీఆర్ఎస్ నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని నూతన సర్పంచ్లకు వనమా రాఘవ పిలుపునిచ్చారు.

## సర్పంచ్ అభ్యర్థికి మద్దతుగా ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రచారం



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 14 (నినాదం) :**
ఆర్మూర్ నియోజకవర్గంలోని నంది పేట్ మండలంలోని కంఠం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఉంగ రం గుర్తు అజిగిరి సాయినాథ్ కి మద్దతుగా నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనా రాయణ గ్రామంలో ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారా యణ మాట్లాడుతూ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తన సమస్యలుగా తీసుకుని పనిచేసే సజ్జన నాయకుడు అజిగిరి సాయి నాథ్‌ని ప్రశంసించారు. కంఠం గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా స్పష్టమైన దృష్టి, నిబద్ధత, కార్యాచర ణతో ముందుకు సాగుతున్న నాయకుడు ఆయనేనని పేర్కొ న్నారు. గ్రామంలో తాగునీరు, రో డ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ, మహిళల సంక్షేమం వంటి ప్రతి అంశంపై సాయినాథ్ స్పష్ట మైన అభివృద్ధి ప్రణాళికను రూపొం దించారని తెలిపారు. సర్పంచ్‌గా ఎన్నికైన వెంటనే అభివృద్ధి పరుగులు పెట్టేలా కృషి చేస్తారనీ నమ్మకం వ్యక్తం చేశారు.అందుకే కంఠం గ్రామ ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి ఉంగరం గుర్తుపై ఓటు వేసి అజిగిరి సాయినాథ్ ని భారీ మెజారిటీతో గెలిపించి గ్రామ భవిష్యత్తును సురక్షిత చేతుల్లో పెట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మి నారాయణ, ఏబీవీపీ నాయ కులు నరేష్, బీజేపీ నాయకులు ప్రభాకర్, మఠం పవన్, ఆనంద్, మారెవర్ కృష్ణ, సుగంధం, హరీష్, ఏబీవీపీ రాకేష్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యు వత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. కంఠం గ్రామం మొ త్తం ఉత్సాహం, విశ్వాసంతో నిండి న వాతావరణంలో ఈ ప్రచారం విజయవంతంగా కొనసాగింది.

## అరేంపులలో కాంగ్రెస్ అభ్యర్థి బండి సతీష్ ఘనవిజయం



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్14 (నినాదం ):**
ఖమ్మం రూరల్ మండలం అరెం పులగ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి బండి సతీష్ ఘన విజయం సాధించారు. ఆదివారం జరి గిన గ్రామ పంచా యతీ ఎన్ని కలలో ఉత్కంఠ భరితం గా సాగిన ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ అభ్యర్థి బండి సతీష్ తనదైన శైలి లో దుసుకుపోతు ప్రత్యర్థి అభ్యర్థి జెల్ల సుధకర్ పై ఓట్ల మెజారిటీతో గెలు పొందారు.ఈ సందర్భం గా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు,అభిమానులు, సానుభూతి పరులు అక్కడికి చేరుకొని బాణా సంచా కాల్చి సంబురాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా బండి సతీష్ మాట్లాడుతూ నన్ను గెలి పించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



**గుండాల, డిసెంబర్ 14 (నినాదం):**
మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే ప్రజల అభివృద్ధికి దారితీసే కీలక అడుగు అని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజల్లో స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రచార యాత్ర సందర్భంగా ఆయన ప్రజలతో నేరుగా మాట్లాడి, గ్రామ స్థాయి సమస్యలు, అభివృద్ధి అవసరాలు, భవిష్యత్ ప్రణాళిక లను వినిపిస్తూ, కాంట్రిబ్యూషన్ ఎంత ముఖ్యమో వివరించారు.ఈ సందర్భంగా ఆయన వివరించిన ముఖ్య అంశాలు:గ్రామాల్లో అభివృద్ధి కొనసాగాలంటే స్ఫూర్తిదాయక నాయకత్వం అవసరం గ్రామ పంచాయతీలే గ్రామాల పురోగతికి పునాది అని ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా ప్రజలకు చేరాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల నాయకత్వం అత్యంత కీలకం అని ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామస్థాయి నాయకత్వం బలంగా ఉంటేనే భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు పోతాయని ఆయన స్పష్టంగా తెలియజేసారూ.మన గ్రామ అభివృద్ధి కోసం, ప్రతి కుటుంబం మెరుగైన జీవన ప్రమాణాల కోసం, కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థులందరినీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గుండాల మండలంలోని అభ్యర్థులు కాచనపల్లి - బోడ వెంకట్రామ్మో,ట్టుపల్లి - ఢిల్లీ వసంతరావు, శెంబునిగూడెం - ఈసం సుమలత, లింగగూడెం - కుంజ కృష్ణ, రోళ్లగడ్డ - దుగ్గి జ్యోతి ఈ అభ్యర్థులు గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్ జిమ్‌ల నిర్వహణ ఎవరి బాధ్యత

**కాంట్రాక్టర్ దా నగరపాలక సంస్థదా...?**

**కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేశ్**



**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం):**
కరీంనగర్ నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ల నిర్వహణ బాధ్యత కాంట్రాక్టర్ దా,నగరపాలక సంస్థ దా అని కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ ప్రశ్నించారు. ఆదివారం కిసాన్ నగర్ డివిజన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 3.60 కోట్లతో నగరంలో పలుచోట్ల యుద్ధ ప్రాతిపాదికన 30 జిమ్ములు ఏర్పాటు చేశారని. ఒక్కో ఓపెన్ జిమ్ కు 12 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసి వాటి నిర్వహణ మాత్రం గాలికి వదిలేశారని మండిపడ్డారు.. చలికాలం కావడంతో ఎక్కడ చూసినా ఓపెన్ జిమ్ లు కిటకిటలాడుతు న్నాయని, వ్యాయామం చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని. తీరా ఓపెన్ జిమ్ముల వద్ద పరికరాలు చెడిపోయి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే ఓపెన్ జిమ్ లు చెడిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. పేర్కొన్నారు. ఎన్నిసార్లు నగరపాలక సంస్థ అధికారులకు నిర్వహణ విషయం తెలియజేసిన పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు.. ఓపెన్ జిమ్ లు గత పాలక వర్గం నగర ప్రజల ఆరోగ్యం కోసం పెట్టారా. కమిషన్ల కోసం పెట్టారా అర్థం కావడం లేదని పేర్కొన్నారు.పార్కులు ప్రైవేటు వ్యక్తులకు లీజుకి ఇవ్వడం నేరం.నగరంలో చాలా పార్కుల్లో పిల్లల ఆట వస్తువులు, చెడిపోతు న్నాయని ప్రజల ఆరోగ్యం - ఆహ్లాదం కోసం ఏర్పాటుచేసిన పార్కులను ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వడంపై విమర్శలుచాలా ఉన్నాయని, ముఖ్యంగా ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పార్కులను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వల్ల సామాజిక ప్రయోజనాలు తగ్గి, వాణిజ్య ప్రయోజనాలు పెరిగే అవకాశం ఉందని, ఇది పర్యావరణం, ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని వెల్లడించారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పార్కులను అభివృద్ధి చేసి..ప్రైవేటు భాగస్వామ్యం అవసరమైతే, దానిపై కఠినమైన నిబంధనలు విధించాలని..ప్రజల భాగస్వామ్యంతో పార్కులను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెంచాల కరుణాకర్ చాతర్ల సాయిరాం, ఫరజ్ తదితరులు ఉన్నారు.

## నందతండాలో ఎగిరిన గులాబీ

**60 ఓట్ల మెజారిటీతో బలరాం ఘన విజయం**

**కాంగ్రెస్ అభ్యర్థి మంగీలాల్ కు రెండో "సారి" ఓటమి**

**పోటాపోటీ ఇచ్చిన సిపిఐ అభ్యర్థి మురళి**

**10 వార్డుల్లో ఏడు బిఆర్ఎస్ మూడు సిపిఐ కైవసం**





**కొత్తగూడెం, డిసెంబర్ 14 (నినాదం)**
నందతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బలరాం ఘన విజయం సాధించి రాజకీయంగా తన సత్తా చాటుకు న్నారు. ఉత్కంఠభరితంగా సాగిన పోటీలో 60 ఓట్ల మెజారిటీతో బల రాం విజయం సాధించారు. ఎన్నికల ఫలితాల్లో బిఆర్ఎస్‌కు 557 ఓట్లు లభించగా, కాంగ్రెస్‌కు 497 ఓట్లు, సీపీఐకి 325 ఓట్లు మాత్రమే వచ్చా యి. చివరి రౌండ్ వరకు ఉత్కంఠ కొనసాగినప్పటికీ, తుది ఫలితాల్లో బిఆర్ఎస్ స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించింది. కాగా పంచాయతీలోని 10వార్డుల్లో ఏడు బిఆర్ఎస్, మూడు సిపిఐ కైవసం చేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఒక్క వార్డు మెంబర్ కూడా గెలుచు కోలేకపోయింది.కాగా ఈ విజయం నందతండా ప్రజలు బిఆర్ఎస్ పాల నపై, అభ్యర్థి బలరాం నాయక త్వంపై ఉంచిన నమ్మకానికి నిదర్శ నంగా భావిస్తున్నారు. గ్రామాభి వృద్ధి, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలులో బలరాం చూపిన చురుకుదనం ఈ విజయా నికి ప్రధాన కారణమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నా రు. ఫలితాలు వెలువడగానే నంద తండా పరిసర ప్రాంతాల్లో బిఆర్ ఎస్ శ్రేణులు సంబ రాల్లో మునిగి పోయాయి. డప్పులు, నృత్యాలు, బాణసంచా మధ్య కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

**ఇది ప్రజల గెలుపు..**

**బిఆర్ఎస్ అభ్యర్థి బలరాం నాయక్..**

విజయం అనంతరం మాట్లాడిన నూతన సర్పంచ్ బలరాం మాట్లాడు తూ, "ఈ గెలుపు నా ఒక్కడిది కాదు నందతండా ప్రజలందరిదీ. ప్రజలు నాకు ఇచ్చిన బాధ్యతను న్యాయంగా నిర్వర్తిస్తాను. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను" అని హా మీ ఇచ్చారు. ఈ ఎన్నికల ఫలితం రానున్న రోజుల్లో స్థానిక రాజకీ యాలపై ప్రభావం చూపనుందని, బిఆర్ఎస్ బలాన్ని మరింత పెంచిన విజయంగా భావిస్తున్నారు. నంద తండాలో బిఆర్ఎస్ విజయంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెల కొంది.

**కాంగ్రెస్ అభ్యర్థి మంగీలాల్ కు రెండో"సారి" ఓటమి..**

నందతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మంగీలాల్ మరోసారి పరాజయం ఎదుర్కొన్నారు. గత ఎన్నికల్లో ఓట మి పాలైన మంగీలాల్ ఈసారి గట్టి ప్రయత్నం చేసినప్పటికీ, ప్రజల మద్దతు పొందలేకపోయారు. ఈ ఎన్నికల్లో మంగీలాల్‌కు 497 ఓట్లు మాత్రమే లభించగా, బిఆర్ఎస్ అ భ్యర్థి బలరాం 557 ఓట్లు సాధించి 60 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. దీంతో మంగీలాల్‌కు ఇది వరుసగా రెండోసారి సర్పంచ్ ఎన్నికల్లో ఎదురైన ఓటమిగా నమో దైంది. ఈ ఫలితం నందతండా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ శిబిరంలో నిరా శ నెలకొంది.

**సిపిఐ అభ్యర్థి గట్టిపోటి..**

నందతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి మురళి గట్టి పోటీ ఇచ్చారు. పరి మిత వనరులు, ప్రతికూల పరిస్థి తుల మధ్యనూ ప్రజల్లోకి వెళ్లి సమ స్యలను లేవనెత్తుతూ ఎన్నికల బరి లో నిలిచిన సిపిఐ అభ్యర్థి చివరి వరకు పోరాటం కొనసాగించారు. ఈ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థికి 325 ఓట్లు లభించాయి. మూడు వార్డుల ను సైతం గెలుచుకున్నారు. సర్పం చిగా గెలుపు సాధించలేకపోయినా, ప్రజల నుంచి వచ్చిన మద్దతు పార్టీ బలాన్ని, సిద్ధాంతాలపై ఉన్న నమ్మ కాన్ని చాటిందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్న డిప్యూటీ సీఎం

**అమరావతి, (నినాదం):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆంధ్రుల క్రికెట్లో ప్రపంచ కప్ విజేతగా నిలిచిన మహిళ జట్టు సభ్యురాల వేదనకు చలించి పోయారు. జట్టు సభ్యులు ఆర్థిక పరిస్థితి తెలుసుకొని వారికి అండగా నిలిచారు. ఎవరు కష్టంతో తన దగ్గరకు వచ్చినా వారి సమస్యను హృదయపూర్వకంగా విని వెంటనే పరిష్కారం చూపించడమే తన విధానమని ఈ సంఘటనతో మరోసారి ఆయన నిరూపించారు. ఇటీవలే ప్రపంచ కప్ గెలిచిన ఆంధ్ర మహిళా క్రికెటర్ జట్టు సభ్యురాలు దీపిక.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా జట్టు కెప్టెన్ దీపిక తాను ఎదుర్కొన్న కష్టాలు, తన పరిస్థితులు ఆయన మనసును కదిలించాయి.. మ్యాచ్ ఫీజుతోనే తన కుటుంబ సభ్యుల ఆకలి తీరుస్తున్నట్టు చెప్పుకొచ్చింది. దీంతో సత్యసాయి జిల్లాకు చెందిన కెప్టెన్ దీపిక, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన పాంగి కరుణకుమారి కుటుంబాల దయస్థితిని పవన్ కళ్యాణ్ తెలుసుకున్నారు. అనంతరం వారికి తక్షణ సాయం అందించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో వారికి అండగా ఉంటానని ఆయ మాట ఇచ్చారు. అయితే ఇచ్చిన మాట



ప్రకారం 24 గంటల్లోనే ప్రపంచ కప్ విజేతల కుటుంబాలకు టీవీ , టేబుల్ ఫ్యాన్ , మిక్సర్ గ్రైండర్ , ప్రెజర్ కుక్కర్ , స్టీల్ ప్లేట్లు , కుర్చీలు , చాపలు , ఇస్త్రీ పెట్టె , ఎల్ఈడి బల్బులు , పాత్రలు, దుప్పట్లు , దిండ్లు , నిత్యవసర సరుకులు, కుటుంబం మొత్తానికి నూతన వస్త్రాలు అందేలా ఏర్పాట్లు చేశారు. ఆంధ్ర క్రికెటర్ ఇళ్లలో వెలిగిన ఈ వస్తు కాంతులు వారి కుటుంబాల్లో కొత్త ఆశలను నింపాయి.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంత త్వరగా స్పందిస్తారని ఊహించలేదంటూ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు.. ఇదే కాదు క్రికెట్ జట్టు సభ్యులు కలిసిన సమయంలో తమ గ్రామానికి వెళ్లే రెండు రహదారులు దుర్భందంగా ఉన్నాయని దీపిక ఆవేదన వ్యక్తం చేయగా పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించారు.. మధ్యాహ్నం ఆమె చెప్పిన సమస్యకు సాయంత్రానికే పరిష్కారం చూపారు. తంబాలహట్టి తండా నుంచి హైమావతి కి వెళ్లే రహదారికి 3.2 కోట్ల రూపాయలు.. గున్నేహళ్లికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల రూపాయల అంచనాతో మొత్తం ఆరు పాయింట్ రెండు కోట్ల విలువైన రెండు రోడ్లకు అనుమతులను మంజూరు చేశారు.అంతటితో ఆగకుండా ఇద్దరు ఆంధ్ర క్రికెటర్లకు క్రీడాకారుల కోట కింద నూతన గృహాలు నిర్మించి ఇవ్వాలని అధికారులకు పవన్ కళ్యాణ్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.. గృహాల నిర్మాణం పూర్తయిన తర్వాత డైనింగ్ టేబుల్ మంచాలు వంటివి అదనపు గృహ ఉపకరణాలు కూడా అందించాలని నిర్ణయం తీసుకున్నారు.

## రసకందాయంలో నెల్లూరు రాజకీయాలు..

### పదవికి వైసీపీ మేయర్ రాజీనామా






**అమరావతి, (నినాదం):** నెల్లూరు రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 54 మంది కార్పొరేటర్లు ఉండగా అందరూ వైసీపీకి చెందిన వారే ఉండడం గమన్హారం. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు అనేక మంది తమ పదవులకు రాజీనామా చేసి కూటమి పార్టీల్లో చేరారు. అందులో భాగంగా నెల్లూరు నగర పాలక పరిధిలో ఉన్న 54 మందిలో 42 మంది వైసీపీ సభ్యులు టీడీపీలో చేరారు. అప్పటి నుంచి మేయర్ పదవిని దక్కించుకోవడం కోసం ఎదురుచూస్తున్న సభ్యులకు అవిశ్వాస సమయం రావడంతో కూటమి ఎమ్మెల్యేలు, స్థానిక మంత్రి వేగంగా రాజకీయ పావులు కదల్చటం మొదలు పెట్టారు. వైసీపీకి సంఖ్యబలం లేకపోవటంతో ప్రస్తుతమున్న మేయర్ పొట్లూరు స్రవంతి తన పదవికి రాజీనామా చేశారు. ఈనెల 18న అవిశ్వాస తీర్మానానికి ముందుగానే ఆమె మేయర్ పదవికి శనివారం రాజీనామా చేశారు. ఆదివారం ఉదయం స్వయంగా వెళ్లి జిల్లా కలెక్టర్‌కు రాజీనామా పత్రాన్ని అందజేస్తానని ప్రకటంచారు. అయితే ఆదివారం కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో రాజీనామా పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు వాట్సాప్‌లో పంపారు. ఆమె రాజీనామా ఆమోదంపై నెల్లూరు ఉత్కంఠ నెలకొంది.

## గ్రామంలో తిష్టవేసిన ఎలుగుబంట్లు..

### జనాలు జరభద్రం






**కడప, (నినాదం):** అరణ్యాలలోని వన్యప్రాణులలో భారీగా భయంకరంగా ఉండే సాధు జంతువులలో ఎలుగు బంట్లు కూడా ఒకటి.. అవి సామాన్యంగా ఎవరికీ హానీ చేయవు. వాటికి కావలసిన ఆహారాన్ని చెట్లు చేమలలో సంపాదించుకుంటూ దొరికిన దుంపలను తింటూ ఉంటాయి. అయితే వీటితో ప్రమాదం లేదా అంటే ఉంది.. అవి ఒంటరిగా ఉన్నప్పుడు ఏమీ చేయవు.. కాని వాటితో పాటు వాటి పిల్లలు ఉన్నా, గుంపుగా ఉన్నా ఎలుగు బంట్లు దాడిచేసే అవకాశం ఉంటుంది అందుకే లంకమలో ఎలుగుబంట్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు వాటితో జర జాగ్రత్త అంటున్నారు. కడప జిల్లా బద్వేల్ ఫారెస్ట్ రేంజ్‌లో ఉన్న లంకమల అటవీ ప్రాంతంలో ఎలుగు బంట్ల సంఖ్య క్రమ క్రమంగా పెరుగుతుంది.. గతంలో ఈ ప్రాంతంలో సంచార జీవిగా ఉండే ఎలుగు బంట్లు ఇప్పుడు లంకమల అటనీ ప్రాంత పరిధిలో వాటి ఆవాసాలను ఏర్పరుచు కుంటున్నాయి. ఆ అభయారణ్యం పొడి ఆకురాల్చే మిశ్రమ ముళ్ళ అడవులు.. లోతైన లోయలు, ఏటవాలు ప్రాంతాలను కలిగి ఉంటుంది. అందుకే ఇక్కడ ఎలుగుబంట్లు ఆవాసాలను ఏర్పాటు చేసుకుంటున్నాయని అటవీ శాఖ అధికారులు అంటున్నారు ఎలుగుబంట్లు ఇక్కడ ఆవాసాలను ఏర్పరుచుకోవడంతో పాటు సంతానోత్పత్తికి అనువైన ప్రాంతంగా దీనిని మలుచుకుంటున్నాయని .. అందుకే ఈ ప్రాంతంలో వాటి సంఖ్య పెరిగిందని చెబుతున్నారు. ప్రస్తుతం అటవీ శాఖ అధికారుల లెక్కల ప్రకారం 50 పైగా ఎలుగుబంట్లు లంకమల అటవీ ప్రాంతంలో ఉన్నాయని అంచనా వేశారు.. దీని వలన సిద్దవటం, బద్వేల్, అట్లూరు మండలాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల గ్రామాలకు ప్రమాదం పొంచి ఉందని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ మధ్య కాలంలో ఎలుగుబంట్లు పలు గ్రామాలలోకి రావడం, చెట్లపైకెక్కి గంటలు తరబడి కూర్చొని జనాలను ఇబ్బంది పెట్టడం వంటివి చేశాయి. అయితే ఎక్కడా కూడా ఎటువంటి ఇబ్బంగి పెటేటలేదు. అయితే గుంపుగా వచ్చినప్పుడు మాత్రం వాటితో జాగ్రత్తగా ఉండాలని అటవీశాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

## ప్రజల అర్జీలు.. స్పాట్‌లోనే మంత్రి పరిష్కారం

**అమరావతి, (నినాదం):** ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను ఆయన స్వయంగా స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధితో కూడిన సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి అంశాలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించానని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

# అమరావతికి ధీటుగా విజయవాడ రైల్వేస్టేషన్

**అమరావతి, (నినాదం):** అమరావతి రాజధానికి దీటుగా విజయవాడ రైల్వే స్టేషన్ ను పిపిపి మోడ్ లో అభివృద్ధి చేయడానికి రైల్వే శాఖ సంసిద్ధమైంది. ఇప్పటికే ప్రతిపాదనలపై ఒక నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ ద్వారా రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సెంట్రల్ గవర్నమెంట్ 661.11 కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరు చేయడంతో రైల్వే యంత్రాంగం ఈ ప్రతిపాదనలకు శ్రీకారం చుట్టింది. మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్ వంటి తరహాలో అమరావతి రాజధానికి అతి సమీపంలోని విజయవాడ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రతిపాదనలు రూపొందించారు. రైల్వే స్టేషన్ అభివృద్ధికి కావాల్సిన బ్లూ ప్రింట్ ను కూడా తయారు చేశారు. విజయవాడ రైల్వే స్టేషన్ ప్రాంతంలో 83.367 చదరపు మీటర్లుగా నిర్ణయించుకోగా వ్యాపార లావాదేవీలకు, స్టాల్స్, హోటల్ లాంటివి దగ్గర నుంచి రైల్వే కోటర్స్, స్టేషన్ కార్యాలయం వరకు 81.948 చదరపు మీటర్లలో అభివృద్ధి చేయనున్నారు. బెజవాడ రైల్వే స్టేషన్ ను విజయవాడ నగరానికి ఆకర్షణీయంగా నిలిచే విధంగా తూర్పు, పడమర వైపు ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నారు. తూర్పు ముఖద్వారం వైపు పార్లమెంటు ముఖద్వారానికి ధీటుగా సూపర్ లుక్‌తో ఆకట్టుకునే విధంగా నమూనాలను ఇప్పటికే తయారు చేశారు. అలాగే పడమర వైపు వన్ టౌన్ ప్రాంతమంతా కూడా వ్యాపారాలకు ప్రసిద్ధి. ఆ ప్రాంతంలో రైల్వే స్టేషన్ లో సైతం వివిధ వ్యాపారులకు అనుకూలంగా ఉండే విధంగా భవనాలను నిర్మిస్తున్నారు. ఇందులో రెండు మూడు అంతస్తులు వ్యాపారులకు అనుకూలంగా నిర్మించడానికి రంగం సిద్ధం చేశారు. ప్రస్తుతం విజయవాడ రైల్వే స్టేషన్ లో మూడు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ప్రయాణికులకు అందుబాటులో ఉన్నాయి. అయితే పెరిగిన రైళ్లకు తోడు ప్రయాణికుల సంఖ్య అత్యధికంగా పెరిగింది. దీంతో బడ్జెట్ను కూడా



కేటాయించారు. ఇదిలా ఉండగా రైల్వే స్టేషన్ కు తూర్పు వైపు బయట ఉన్న సిటీ బస్టాండ్, స్కూటర్ పార్కింగ్ దగ్గర నుంచి టవర్ క్లాక్ ప్రాంతమంతా కూడా ఈ అభివృద్ధిలో మార్పులు చోటుచేసుకుని ఉన్నాయి. ఈ ప్రాంతం దగ్గర్లో స్టేషన్ కు చెందిన 41.70 చదరపు మీటర్ల ప్రాంతంలో జి ప్లస్ టు భవనం నిర్మించనున్నారు. అలాగే పడమర వైపు జి ప్లస్ టు 6.647 చదరపు మీటర్ల పరిధిలో భవనాలను నిర్మించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో రైల్వే అధికారులు చర్చలు జరిపారు. తూర్పు వైపు నిర్మించనున్న ముఖద్వారం కానీ జి ప్లస్ టు వంటి భవన నిర్మాణాలే కానీ అన్నిటికీ అనుకూలమైన ప్రదేశం ఉండగా పడమర వైపు గాంధీ హిల్ కొండ ప్రాంతంలోని 100 మీటర్ల మేర ఇప్పటికే రైల్వే వెస్ట్ బుకింగ్ కార్యాలయం, టీటీల విశ్రాంతి భవనంతో పాటు ఆర్పీఎఫ్ విశ్రాంతి భవనాలు నిర్మించి ఉన్నాయి. రైల్వే స్టేషన్ నిర్మాణానికి ఇప్పటికే గాంధీ హెల్కొండ ప్రాంతంలో మరికొంత భాగం స్టేషన్ అభివృద్ధికి కేటాయించాలని ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటికే చర్చలు జరిగినట్టు సమాచారం దీనికి ప్రభుత్వం సానుకూలం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది.

## అర్ధరాత్రి ఉలిక్కిపడిన మంగళగిరి..

### రంగురాళ్ల కోసం పెద్ద కథే నడిచింది



**మంగళగిరి, (నినాదం):** మంగళగిరి సమీపంలోని యర్రపాలెం ఇండ్రస్ట్రీయల్ ఏరియాలో జరిగిన చోరి కలకలం రేపుతోంది. బంగారు ఆభరణాల్లో వినియోగించే పది లక్షల రూపాయల విలువైన రంగు రాళ్లను పదిహేను మంది సభ్యుల ముఠా వచ్చి తీసుకెళ్లింది. ఈ చోరిపై పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు చేస్తున్నారు. మంగళగిరికి చెందిన నాగరాజు యర్రపాలెం ఇండ్రస్ట్రీయల్ ఏరియాలో రంగు రాళ్లను సాన బెట్టే పరిశ్రమను నిర్వహిస్తున్నారు. విలువైన ముడి రంగురాళ్లను తీసుకొచ్చి వాటికి పాలిష్ పడతారు. అనంతరం వాటిని బంగారు షాపులకు విక్రయిస్తుంటారు. ముడి రాళ్లను పాలిష్ చేసే ఫ్యాక్టరీలోకి రాత్రి పదిహేను మంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చారు. మూడు కార్లలో వచ్చిన వ్యక్తులు ఫ్యాక్టరీలోకి చొరబడ్డారు. ఫ్యాక్టరీ వాచ్ మెన్ ను అతని భార్యను కత్తులతో బెదిరించారు. వారి వద్ద కాపాలాగా ఐదుగురు వ్యక్తులు ఉండగా మరొకి ఐదుగురు ఫ్యాక్టరీ షట్టర్ తాళం పగులగొట్టి లోపలికి వెళ్లారు. పాలిష్ చేసిన ఏ గ్రేడ్ రాళ్లను మూడు సంచుల్లో సర్దుకున్నారు. మరొక ఐదుగురు కాపాలా ఉండగా మూడు సంచులను కార్ లో పెట్టుకొని అక్కడ నుండి వెళ్లిపోయారు. ఆ తర్వాత మిగిలిన పది మంది కూడా అక్కడ నుండి ఉడాయించారు. వాచ్ మెన్ కొడుకుపై కూడా దాడి చేశారు. ఈ చోరి స్థానికంగా కలకలం రేపింది. అర్ధరాత్రి పన్నెండు గంటల సయమంలో ఫ్యాక్టరీలోకి వచ్చిన దొంగలు దాదాపు మూడు గంటల పాటు ప్యాక్టరీలోనే ఉన్నారు. ఫ్యాక్టరీ యజమాని నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు చేస్తున్నారు. సిసి కెమెరా విజువల్స్ లో గుర్తు తెలియని వ్యక్తులు ఫ్యాక్టరీలోకి ప్రవేశించినట్లు రికార్డు అయ్యాయి. అయితే తెలిసిన వ్యక్తులే చోరికి పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. అయితే రాజధాని పక్కనే ఉన్న ఫ్యాక్టరీలోకి అర్ధరాత్రి పదిహేను మంది ప్రవేశించి చోరికి పాల్పడటం కలకలం రేపుతోంది. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దర్యాప్తు కొనసాగుతోంది.

# మళ్లీ మొదలైన తిరువూరు తిరునాళ్ల..

### ఈసారి మార్ఫింగ్ ఫొటోలతో ఫైటింగ్

**తిరువూరు, (నినాదం):** తిరువూరు టీడీపీలో మళ్లీ రచ్చ మొదలైంది. మొన్నటి వరకూ ఎంపీ కేశినేని నాని, విస్సన్నపేట మండలా ధ్యక్షుడు.. ఇప్పుడు ఎమ్మెల్యే కొలికిపూడి వర్సెస్ స్థానిక టీడీపీ నేతలుగా మారింది. ఒకరి ఫొటోలు మరొకరు మార్ఫింగ్ చేసుకు ంటూ వాట్సప్‌లో పెట్టుకుని మరీ విమర్శలు చేసుకుంటు న్నారు. ఓ మహిళతో ఎమ్మెల్యే కొలికిపూడి సన్నిహితంగా ఉన్నట్లుగా మార్ఫ్ చేసిన ఫొటోలను కొన్ని వాట్సప్ గ్రూపుల్లో టీడీపీ నేతలు బుద్దయ్య, చెరుకూరి రాజేశ్ షేర్ చేశారు. అయితే ఎమ్మెల్యే కొలికిపూడి సైతం కౌంటర్‌గా ఓ మహిళతో సన్నిహి తంగా ఉన్నట్లుగా రాజేశ్ ఫొటోను మార్ఫి




ంగ్ చేసి ఆయన వాట్సప్ స్టేటస్‌లో పెట్టు కున్నారు. దీంతో తిరువూరు టీడీపీలో ముసలం మరోసారి బయటపడింది. ఇటీ వలె విస్సన్నపేట టీడీపీ నేతలతో కొలికి పూడి వివాదం జరిగింది. ఈ వ్యవహారం మర్చిపోకముందే మళ్లీ ఇప్పుడు మహిళతో మార్ఫింగ్ ఫొటోల రచ్చ కొనసాగుతోంది. సీఎం స్వయంగా హెచ్చరించినప్పటికీ తిరువూరు వ్యవహారం కొలిక్కిరాకపోవడం ఇప్పుడు జిల్లాలో చర్చగా మారింది. ఎమ్మె ల్యే కొలికిపూడి శ్రీనివాస్, స్థానిక టీడీపీ నేతలతో కొనసాగుతున్న వివాదం ప్రస్తుతం పార్టీని ఇబ్బందుల్లోకి నెడుతోందని సీనియన్ నేతలు అంటున్నారు.

# మంత్రాలయంలో ప్రైవేట్ ట్రావెల్స్ ఇష్టారాజ్యం

**మంత్రాలయం, (నినాదం):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ప్రైవేటు బస్సుల ఇష్టారాజ్యం కొనసాగుతుంది. సాధారణంగానే మంత్రాలయం ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న విషయం అందరికీ తెలిసిందే. దీనికి తోడు అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ప్రైవేట్ ట్రావెల్స్ వల్ల నానాటికీ ఇబ్బందులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా స్లీపర్ కోచ్ బస్సులు ట్రాఫిక్ లోకి వచ్చి నడి రోడ్డుపై నిలుపుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రయాణికులను ఎక్కించుకోవడంతో స్థానిక ప్రజానీకం, భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీని వల్ల పలుమార్లు భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని మంత్రాలయవాసులు చెబుతున్నారు. నడిరోడ్డులో స్లీపర్ కోచ్ బస్సులు నిలుపుదల చేసి ప్రయాణికులను ఎక్కించుకునే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, స్థానిక పోలీసు యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరించడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

**పట్టించుకునే నాథుడే లేడు..**

ఇటీవల కర్నూలు జిల్లాలో స్లీపర్ బస్సుల కారణంగా జరిగిన నష్టం విదితమే. అలాంటి స్లీపర్ కోచ్ బస్సుల కారణంగా మంత్రాలయంలో ప్రజలు ఇబ్బందిపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తున్నాయి. ఏకంగా పోలీసు స్టేషన్ ఎదుటే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను గంటల తరబడి నిలిపి.. ట్రాఫిక్ ఇబ్బందులకు కారణమైనా పట్టించుకునేనాథుడు కరువయ్యాడని స్థానికులు అంటున్నారు.

**బాధ్యతారాహిత్యంగా ట్రావెల్స్ నిర్వహణ**

మంత్రాలయంలోని ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. రిజర్వేషన్ చేయించుకున్న వారిని కార్యాలయాల వద్ద కాకుండా ఎక్కడపడితే అక్కడ వాహనాలను ఆపి ఎక్కించుకోవడం పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. దాని వల్ల ట్రాఫిక్




కు ఇబ్బందులు తలెత్తుతున్నాయనే మాటలు వినిపిస్తున్నాయి. ఉదయం వేళల్లో కూడా బస్టాండ్ ఎదురుగా ప్రైవేట్ బస్సులను ఇష్టానుసారంగా నిలుపుతూ వాహనదారులను ఇబ్బందులు గురి చేయడం పట్ల వాహనదారుల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం స్లీపర్ బస్సుల విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ స్థానిక అధికారుల పర్యవేక్షణ కొరవడడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**స్థానికుడు వీరేష్ స్పందిస్తూ...**

మంత్రాలయంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు రోడ్డుపైనే నిలిచి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. ఈ క్రమంలో చాలాసేపు బస్సులను ఆపి ఉంచుతున్నారు. దాని వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. మాలాంటి వారు బస్సుల నుంచి వచ్చే పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాము. కొన్నిసార్లు రోడ్డు దాటాలంటే కూడా కష్టంగా ఉంటుంది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల నిర్లక్ష్యం కారణంగా కొన్నిసార్లు పదిహేను నిమిషాలు ట్రాఫిక్ లో నిలిచిపోతున్నాము.

# నారా లోకేశ్ నాయకత్వంలో విద్యా రంగానికి ప్రాధాన్యం

### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**టెక్కలి, (నినాదం):** సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికత.. విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో విద్యా రంగానికి ప్రాధాన్యం లభిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలిలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ ఆవరణలో పలు కీలకమైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన విషయాన్ని ఆయన తన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో విద్యా రంగం కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. సాంకేతికతతో ముడిపడుతూ అంతర్జాతీయ ప్రమాణాలను చేరుకుంటోందన్నారు. మెగా పేరెంట్ టీచర్స్, మీటింగ్ వంటి అద్భుతమైన కార్యక్రమాలు, విద్యార్థులను ప్రోత్సహించేందుకు నిర్వహించిన మాక్ అసెంబ్లీ వంటివి విద్యార్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్ల పంపిణీకి కూడా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాల ఒక ఆదర్శ కేంద్రంగా మారాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. టెక్కలి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల భద్రతకు పెద్దపీట వేస్తున్నాం అన్నారు. ఆరోగ్య సంరక్షణకు కూడా తగిన చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. మెరుగైన విద్యాభ్యాసం కోసం పరిశుభ్రమైన వాతావరణం అందుబాటులోకి తీసుకొచ్చాం అన్నారు.



అందులో భాగంగా ఆధునిక మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వివరించారు. పాఠశాలకు పటిష్టమైన ప్రహరీ గోడ నిర్మాణం ద్వారా విద్యార్థులకు మరింత భద్రత కల్పించనున్నామని వెల్లడించారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా టెక్కలి విద్యార్థినులు మరింత భద్రంగా, ఆనందంగా చదువుకునే వాతావరణం ఏర్పడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు చూపిన ఆదరణ మరపురానిదన్నారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు వేయడం కాదని, ఇలాంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా భవిష్యత్ పౌరులను బలోపేతం చేయడమేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు సిద్ధం

### మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**అమరావతి, (నినాదం):** అవుకు రిజర్వాయర్ లీకేజీ అరికట్టడానికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రకటించారు. అవుకు రిజర్వాయర్ ను ఆయన ఆదివారం సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అవుకు రిజర్వాయర్ లో లీకేజీ సమస్య ఉందన్నారు. ప్రభుత్వం సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికే కోటి రూ పాయల వరకు నిధులను విడుదల చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. రానున్న పదిహేను ఇరవై రోజుల్లో పనులను పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. లీకేజీలను పూర్తి స్థాయిలో గుర్తించేందుకు నిపుణులు పని చేస్తున్నారు. వారు రిజర్వాయర్ అంతటా గాలించి లీకేజీలను గుర్తిస్తారన్నారు. లీకేజీలు నిర్ధారణ అయిన తరువాత వాటిని కాంక్రీట్ తో ఫిట్ చేస్తున్నారని వివరించారు.

**లీకేజీలున్న మాట వాస్తవమే..**

గత పదిహేనేళ్లుగా అవును రిజర్వాయర్ లో చిన్న చిన్న లీకేజీలు ఉన్నమాట వాస్తవమేనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. నాడు ఈ లీకేజీలపై దృష్టి పెట్టకపోవడం వల్ల నేడు ప్రమాదకరంగా మారిన పరిస్థితి నెలకొందని




అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం అవుకు రిజర్వాయర్ ఉన్న పరిస్థితి వల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదం ముంచుకొస్తుం దేమోనని ఆందోళన చెందుతున్నారన్నారు. ఇది ప్రజల భద్రతకు సంబంధించిన అంశం అని.. లీకేజీలను పూర్తి స్థాయిలో అరికడతామని.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం ఎంత మాత్రం లేదని మంత్రి భరోసానిచ్చారు. ఇంకా వేరే లీకేజీలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో కూడా పరిశీలిస్తున్నామని తెలియజేశారు. రిజర్వాయర్ కట్ట కూడా కొద్దిగా కుంగిన క్రమంలో నెలాఖరులోపు దాన్ని బలోపేతం చేస్తామని ప్రకటించారు. లీకేజీలను అశ్రద్ధ చేయకూడదని ఇప్పటికే తాను రెండుసార్లు స్వయంగా వచ్చి పర్యవేక్షించానని వెల్లడించారు. ఏపీ టూరిజం శాఖ ఆధ్వర్యంలో అవుకు రిజర్వాయర్ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాని తెలిపారు.

# టీడీపీలోకి వరుస కట్టిన వైసీపీ నేతలు..

### టీడీపీలోకి చేరికలు

**అమరావతి, (నినాదం):** టీడీపీలోకి వైసీపీ నేతలు వరుస కట్టారు. మంచి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని, కూటమి ప్రభుత్వ పాలనను బలపరుస్తూ ప్రజా సేవలో భాగస్వాములయ్యేందుకు ముందుకొస్తున్నారు. ఈ క్రమంలో శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం రాజకీయాల్లో ఓ శుభ పరిణామం చోటు చేసుకుంది. కోటపాడు, వడ్డితాండ్ర పంచాయతీలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలోకి వచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో పసుపు కండువాలను కప్పుకున్నారు. నిమ్మాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో చేరికల కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వైసీపీ శ్రేణులకు



మంత్రి స్వయంగా కండువాలను కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రగతిశీల పాలన, సంక్షేమ కార్యక్రమాలను విశ్వసించి వైసీపీ నేతలు చేరడం హర్షణీయమన్నారు. కోటపాడు పంచాయతీ మాజీ సర్పంచ్ అప్పలరాజు, రెడ్డి అప్పన్న వంటి కీలక వ్యక్తులు పార్టీలో చేరడం కూటమి ప్రభుత్వానికి మరింత బలాన్నిచ్చిందన్నారు. అభివృద్ధిని కాంక్షించే ప్రజలంతా తండ్రి సమానులైన చంద్రబాబు నాయకత్వాన్ని ఆశిస్తున్నారు అనడానికి ఈ చేరికలే నిదర్శనం అని ప్రకటించారు. కొత్తగా పార్టీలో చేరిన నాయ కులు, కార్యకర్తలకు మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నామన్నారు. అందరూ కష్టపడి పని చేస్తే, ఆయా గ్రామాల అభివృద్ధికి తాను మంత్రిగా తన వంతు పూర్తి సహకారం ఎప్పుడూ అందిస్తానని భరోసానిచ్చారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.



# భారత్ 'గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్'గా మారనుందా !

ఎడిటోరియల్

పురాతన కాలంలోనే విద్యకు పుట్టిల్లుగా మన భారతదేశం నిలిచింది. నాడు ప్రఖ్యాత తక్షశిల, నలంద, వల్లభి, విక్రమసింహ, ఓదాంతపురి లాంటి విశ్వవిద్యాలయాలు విజ్ఞాన వితరణ కేంద్రాలుగా నిలిచాయి. గత 75 ఏండ్లలో భారత ఉన్నత విద్య వ్యవస్థ అత్యంత విస్తరణకు గురైంది. నేడు దేశవ్యాప్తంగా 1,338 యూనివర్సిటీలు, 52,081 కళాశాలలు 4.65 కోట్ల యువతకు ఉన్నత విద్యను అందిస్తున్నాయి. 2014 – 15 వివరాల ప్రకారం, దేశవ్యాప్తంగా 760 యూనివర్సిటీలు, 38,498 కళాశాలలు ఉన్నత విద్యను అందించేవి. నేడు డిజిటల్–ఏఐ యుగంలో గ్లోబల్ స్థాయిలో ఉన్నత విద్య పునర్నిర్వచించబడుతున్నది. నేడు ప్రపంచ యూనివర్సిటీలు విద్య వితరణతో పాటు పరిశోధనలు, ఆవిష్కరణలు, సృజనశీ మేధకు చిరునామాలుగా నిలుస్తున్నాయి.

పరిమాణాత్మక వృద్ధితో పాటు గుణాత్మక ప్రగతి కావాలి : జాతీయ విద్య విధానం–2020 ప్రకారం, ప్రపంచ స్థాయి పోటీని తట్టుకోవడానికి తగిన విద్యను అందించడానికి అధిక కృషి, ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. జాతీయ స్థాయి యూనివర్సిటీలు నాణ్యతకు మారు పేరుగా నిలుస్తున్నప్పటికీ పలు రాష్ట్ర యూనివర్సిటీల నాణ్యత 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా తిరోగమన దిశగా అడుగులు వేస్తున్నాయి. భారతీయ విద్యార్థుల్లో 97 శాతం మంది భారతీయ యూనివర్సిటీల్లోనే చదువులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ పోటీని తట్టుకోవడానికి మన యూనివర్సిటీల సంఖ్య పెరగడంతో పాటు విద్య, పరిశోధనల్లో నాణ్యతను కూడా కాపాడుకోవడం తప్పనిసరి అని తెలుసుకోవాలి. ఇక్కడ ఉన్నత విద్యలో రాణించిన ప్రతిభ కలిగిన యువత విదేశీ చదువులు, ఉద్యోగాలంటూ రెక్కలు కట్టుకొని విదేశాల్లో వాలుతున్నారు. 2024 వివరాల ప్రకారం, దాదాపు 13.35 లక్షల యువత కెనడా, యూఎస్, ఆస్ట్రేలియా, యూకె లాంటి పలు దేశాల్లో చదువులకు వెళ్లడం జరిగింది. దీనికి ప్రతిగా 2022లో కేవలం 47,000 మంది విదేశీ విద్యార్థులు మాత్రమే భారత విశ్వవిద్యాలయాల్లో చదవడం జరుగుతోంది. భారత్‌లో చదువుతున్న విదేశీ విద్యార్థుల్లో మూడవ వంతు నేపాల్ దేశస్తులే ఉన్నారని తేలింది. భారత్‌లో చదువుతున్న ప్రతి విదేశీ విద్యార్థికి సగటున 28 మంది భారత యువత విదేశాల్లో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. విదేశీ విద్యకు భారత కుటుంబాలు ప్రతి ఏట దాదాపు 6 లక్షల కోట్ల ధనం వెచ్చిస్తున్నారు.

భారత్‌లో విదేశీ యూనివర్సిటీలు – విదేశాల్లో భారత ఉన్నత విద్య కేంద్రాలు: విదేశీ విద్యార్థులను ఆకర్షించడానికి భారత ప్రభుత్వం యూజీసీ నియమాలు–2023, 'ఐఎఫ్ఎస్‌సిఏ గిఫ్ట్ సిటీ' పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతున్నది. నేడు విదేశీ యూనివర్సిటీలు తమ యూనివర్సిటీ శాఖలను భారత్‌లో ప్రారంభించడం కొనసాగుతున్నది. డేకిన్, వొల్లగాంగ్ యూనివర్సిటీలు తమ విద్యాలయ శాఖను ప్రారంభించాయి. ఇదే వరుసలో సౌథాంప్టన్, లివర్‌పూల్, యార్క్, వెస్టర్న్ ఆస్ట్రేలియా, అబెర్డీన్, ఇల్లినోయిస్ లాంటి యూనివర్సిటీలు తమ కేంద్రాలను భారత మహా నగరాల్లో ప్రారంభించాయి. భారత యూనివర్సిటీలు కూడా తమ శాఖలను విదేశాల్లో నెలకొల్పడం జరిగింది. మన 'నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ' ఉగాండాలో తమ శాఖను ప్రారంభించింది. దీనితో పాటు ఐఐటీ – మద్రాస్, ఢిల్లీలు తమ శాఖలను జంజీబార్, అబు దాబీల్లో స్థాపించాయి. ఐఐఎం – అహ్మదాబాద్ కూడా తన శాఖను దుబాయ్‌లో, ఐఐటీ – ముంబాయి శాఖను జపాన్‌లో ప్రారంభించడం జరిగింది.

**భారత్ వేయవలసిన అడుగులు:**

విదేశీ విద్యార్థులను ఆకర్షించడానికి, విదేశాల్లో భారత విశ్వవిద్యాలయాలు తమ శాఖలను తెరవడానికి పటిష్ట కసరత్తు చేయవలసి ఉంటుంది. ప్రపంచ స్థాయి మౌలిక వనరులు, అత్యాధునిక పరిశోధనాలయాలు, ప్రపంచ స్థాయి పాఠ్యాంశాలు, అనుభవంతో పాటు ప్రతిభ కలిగిన బోధన సిబ్బంది, వీసా పద్ధతుల్లో సరళత, ఆవిష్కరణ – సృజన పోషక కేంద్రాలు, ఇంటర్న్‌షిప్ సదుపాయాలు లాంటివి నెలకొల్పాల్సి ఉంటుంది. భారత యూనివర్సిటీల్లో/ఉన్నత విద్య కేంద్రాల్లో అంతర్జాతీయ పరిశోధన భాగస్వామ్యాలు, ప్రపంచ మేటి ఆచార్యులతో ముఖాముఖి, ఫ్యాకల్టీ వినిమయాలు, పరిశోధనల్లో విదేశీ శాస్త్రవేత్తలతో సమన్వయాలు లాంటి అంశాల్లో చొరవ తీసుకోవడం తక్షణ కర్తవ్యంగా భావించాలి. 'స్టెమ్ (ఎస్‌టిఈఎం)' విద్యతో పాటు భారతీయ జ్ఞాన పరంపరను విదేశీయులకు పరిచయం చేయాల్సి ఉంటుంది. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, విద్య, డిజిటల్ విద్యకు సంబంధించిన కోర్సులను రూపొందించాలి.

2030 నాటికి భారత్‌లో చదివే విద్యార్థుల సంఖ్య కనీసం 1.5 లక్షలకు పెంచడానికి కృషి జరుగుతోంది. 2047 నాటికి భారత విద్యా వ్యవస్థలో విదేశీ విద్యార్థుల సంఖ్య లక్ష్యాలను దాటి పెరగడానికి తగిన నాణ్యమైన విద్య వసతులు, వ్యవస్థలో సంస్కరణలు, నియంత్రణ, నియమ నిబంధనలు, సంస్థల వ్యూహాలు, సరళ విదేశీ విద్య వలసలు జరిగితే మన దేశ వారసత్వ జ్ఞాన సంపద ప్రపంచానికి దారి దీపంగా నిలువగలదని నమ్ముదాం. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ప్రపంచ ఉన్నత విద్య కేంద్రంగా భారతం ఎదగాలని కోరుకుందాం, విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడుకుందాం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
విశ్రాంతి ప్రిన్సిపాల్ - కరీంనగర్
9949700037

# ఉక్కుమనిషి 'సర్దార్'

## డిసెంబర్ 15.. పటేల్ వర్ధంతి

సర్దార్ వల్లభభాయ్ పటేల్ పేరు వినగానే– దేశ స్వాతంత్ర్యం అనం తరం స్వదేశీ సంస్థానాల విలీనం అంశం ఎవరికైనా గురుకొస్తుంది. 1948 సెప్టెంబర్ 13న హైదరాబాద్ నిజాం పైకి భారత సైన్యంతో దాడి చేయించి, రజాకార్లను పారద్రోలి, ఆ సంస్థానాన్ని ఇండియన్ యూనియ లో విలీనం చేసిన పటేల్ ఘనత అందరికీ స్ఫురణకు వస్తుంది. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగించి, మీర్ ఉస్మాన్ అలీఖాన్ ను లొంగ దీసుకున్న మహా సాహసి మన 'సర్దార్'. 'ఉక్కుమనిషి'గా దేశ ప్రజ లంతా కీర్తించిన ఆయన 1875 అక్టోబర్ 31న గుజరాత్ లోని నడియాలో పటేల్ జవేరి భాయ్, లాడ్ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించాడు. ఇంట్లో అన్నలు తనపై అధికారం చెలాయించిన క్రమంలో ఆయన తరుచూ ఎదురు తిరిగేవాడు. ఆ మనస్తత్వ ప్రభావమే పెద్దయ్యాక ఆయనలో స్పష్టంగా కనిపించింది. బాల్యంలో ఆకతాయిగా తిరుగుతూ చదువుపై అంతగా ధ్యాస పెట్టని పటేల్ ఏళ్ల వయసులో మాత్రం ఆంగ్లభాషపై మమకారం పెంచుకున్నాడు. నాలు గేళ్లు కష్టించి మెట్రిక్యులేషన్ పూర్తి చేశాక, జిల్లా ప్లీడర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయవాద వృత్తిని చేపట్టారు. లండన్ వెళ్లి 'బారిస్టర్' చదవనిదే తనకు గౌరవం దక్కదని భావించి, మూడేళ్ళు శ్రమించి తగిన ధనాన్ని సంపా దించారు. సోదరుడు విఠల్ భాయ్ పటేల్ కోరికపై తాను సంపాదించిన డబ్బుతో అతడిని బారిస్టర్ చదివించారు. అన్న తిరిగి వచ్చాక, మళ్లీ సంపాదించిన డబ్బుతో లండన్ వెళ్లి బారిస్టర్ పూర్తి చేశారు. తాను చదివిన విద్యాసం స్థలో ఉత్తమ విద్యార్థిగా 57 పౌనుల బహుమానాన్ని పొందారు. స్వదేశం వచ్చాక సూటు,బూటు,హ్యాటు ధరించి అహమ్మదాబాద్ లో గొప్ప క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు. లో ఒకరోజు స్నేహితులతో కలిసి క్లబ్లో పేకాడుతున్న సమయంలో గాంధీజీ అక్కడికి వచ్చి, జాతీయ పాఠశాలను నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. అపుడు గాంధీజీ వైపు పటేల్ కన్నెత్తైనా చూడలేదు. అయితే, అదే ఏడాది గాంధీజీ అధ్యక్షత వహించిన 'గుజరాత్ కాంగ్రెస్ సభకు పటేల్ కార్యదర్శిత్వం వహించాల్సి వచ్చింది. అపుడు మహాత్ముని ప్రభావంతో పటేల్ జీవితం దేశానికి అంకితమైంది. 1918లో కైరా జిల్లాలో కరవు కారణంగా పన్ను మినహా యింపు ఇవ్వాలని రైతులు చేసిన విజ్ఞప్తిని బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోలేదు. కైరా సత్యాగ్రహాన్ని పటేల్ విజయవంతంగా పూర్తి చేయగా, తనకు సరైన అనుచరుడు, కార్యదీక్షాపరుడు లభించాడని గాంధీ ప్రశంసిం చారు. ఆ తర్వాత అహమ్మదాబాద్ మున్సిపల్ చైర్మన్ గా 1928లో బార్డోలీ సత్యాగ్రహ సారథిగా, 1931లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, 1912లో క్విట్ ఇండియా ఉద్యమంలో పటేల్ చురుకైన పాత్ర నిర్వహించారు. దేశ విభజన సమయంలో, భారత రాజ్యాంగ నిర్మాణంలో సంస్థానాల విలీనంలో పటేల్ నాయకత్వ పటిమ ఉప యోగపడింది.

గాంధీజీ సహచరుడిగా, జైలులో ఆయనకు సంరక్షకు నిగా వ్యవహరించిన పటేల్ వాస్తవ దృక్పథంతో ఆలో చిస్తూ, అరుదైన వ్యక్తిత్వంతో దేశానికి సేవలందించారు. ఒకసారి కోర్టులో వాదిస్తున్న సమయంలో ఆయనకు టెలిగ్రాం రాగా, దానిని చదువుకుని కొద్దిసేపు కళ్లు మూసుకొని, ఏమీ కానట్లు తన వాదనను కొనసాగిం చారు. ఆ తర్వాత అందరికీ తెలిసింది– ఆయన భార్య మరణించినట్లు టెలిగ్రాంలో వర్తమానం ఉందని. దేశ విభజన వేళ– 'కుళ్లిన అవ యవాన్ని ఖండించి, మిగిలిన శరీరాన్ని కాపాడడమే మన కర్తవ్యం. దేశ విభజ నకు ఒప్పుకోకుంటే స్వాతంత్ర్యం వచ్చే అవకాశమే ఉండదు. మొత్తాన్ని కోల్పో వడం కంటే కొంత వదులుకోవడానికే నేను ఇష్టపడతాను' అని ఆయన చెప్పే

వారు. బార్డోలి సత్యాగ్రహం సందర్భంగా– 'తక్కువ మాట్లాడండి, ఎక్కువ సాధించండి, విప్లవం.. అని కేకలు వేయకండి, అలా కేకలు వేసే నాయకులకు కొదవ లేదు. క్రమశిక్షణాశీలురైన అనుచరులు లేనిదే పోరాటం విజయవంతం కాదు. మంచి సైనికులుగా తయారుకండి' అని పటేల్ పిలుపునిచ్చారు కాగా, జాతీయోద్యమ సమయాన పటేల్ నెహ్రూతో విభేదించారు. 1938 నాటి కాంగ్రెస్ సదస్సులో నెహ్రూ ప్రవచించిన సోషలిజాన్ని పటేల్ వ్యతిరేకించారు. సంస్థానాల విలీనంలో నెహ్రూ శాంతి కాముకతను కాదని, సైనిక చర్యలు చేపట్టి సర్దార్ విజయం సాధించారు. పాకిస్తాన్ కు 55 కోట్ల రూపా యలు ఇవ్వరాదని నెహ్రూతో వాదించారు. తొలి రాష్ట్రపతి ఎన్నికలలో నెహ్రూ రాజగోపాలాచారిని సమర్థించగా, పటేల్ రాజేంద్ర ప్రసాద్ ను ప్రతిపాదించి సఫలీకృతులైనారు. భారత రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షునిగా అంబే ద్కర్‌ను నియమించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. 1950లో కాంగ్రెస్ అధ్యక్షునిగా నెహ్రూ కృపలానీని సమర్థించగా, పటేల్ పురుషోత్తమ్ దాస్ టాండన్ ను గెలిపించారు. కేంద్ర హోం మంత్రిగా, ఉప ప్రధానిగా 1947 నుండి 1950 డిసెంబర్ 15న మరణించే వరకు పదవిలో ఉన్నారు. పటేల్ సేవలకు గుర్తింపుగా 1991లో 'భారతరత్న' పురస్కారం ప్రకటించింది.



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# తెలంగాణలో రైతులకు లభించే వ్యవసాయ రంగ రుణాలు.... మార్కెటింగ్ వసతులు

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగం భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొని ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 55.7% మంది వ్యవసాయ శ్రామికులు ఉండగా భారత దేశంలో 54.6% ఉన్నారు. రాష్ట్రంలో సుమారు 40% కుటుంబాలకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. దీనిలో 26.5% రైతుల కుటుంబాలు స్వయం ఉపాధి పొందుతుండగా 12.5% కుటుంబాలు వ్యవసాయ శ్రామికులుగా జీవిస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్ర స్థూల జాతీయ ఉత్పత్తులు వ్యవసాయ రంగం వాటా 2004 లో నిలకడగా ఉంటే2005 లో పాయింట్ 9% ఉంది. ఇంతటి ప్రాధాన్యతగల వ్యవసాయ రంగం అభివృద్ధి చెందడంలో ఉత్పాదకాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తాయి. వ్యవసాయంలో ఉపయోగించే ముఖ్యమైన ఉత్పాదికాలు భూమి, నీటిపారుదల, విత్తనాలు, వీటిలో అధిక దిగుబడి ఇచ్చే వంగడాలు ఎరువులు, క్రిమిసంహారక మందులు సమయానికి కావలసిన వ్యవసాయ పరపతి లభ్యత మార్కెటింగ్ మొదలైనవి వ్యవసాయ రంగపు ఉత్పత్తి ఉత్పాదకాల పైన పేర్కొన్న పథకాలు ఉపయోగించే తీరు మీదే ఆధార పడి ఉంటాయి.



వ్యవసాయ (పరపతి) రుణాలు: వ్యవసాయ ఉత్పాదకాలలో మరొక ముఖ్యమైన అంశం రైతులకు లభించే రుణం. ఇది అభివృద్ధికి అత్యంత అవసరం. రైతులు ప్రధానంగా గృహ వినియోగ అవసరాలకు వ్యవసాయ అభివృద్ధికి అవసరాలకు రుణాన్ని తీసుకుంటారు. గృహ అవసరాల కోసం తీసుకుని రుణం సహజంగానే వినియోగ పరపతి అవుతుంది. తిరిగి చెల్లించడం భారంగా మారి రైతులు అప్పుల ఊబిలో కూరుక పోతున్నారు. విత్తనాలు ఎరువులు క్రిమిసంహారక మందులు యంత్రాలు వ్యవసాయ పంప్ సెట్లు పశువులును కొనుగోలు చేసేందుకు రుణాలు తీసుకుంటున్నారు. వ్యవసాయ అభివృద్ధి పనులు చేసే రుణం అభివృద్ధి పరపతి రుణం అయినప్పటికీ వ్యవసాయ రైతుకు అనుకూలంగా లేనప్పుడు అభివృద్ధి పరపతి కూడా భారంగా మారుతుంది. రైతులు సహజంగా వారి అవసరాలను బట్టి స్వల్పకాలిక మధ్యకాలిక దీర్ఘకాలిక రుణాలు తీసుకుంటారు. వ్యవసాయంలో చరమూల ధన అవసరాల కోసం స్వల్పకాలిక రుణాలపై అవసరాల కోసం మధ్య కాలిక, దీర్ఘకాలిక రుణాలు తీసుకుంటారు. రైతులకు వ్యవసాయ రుణాన్ని అందించే సంస్థలు స్థూలంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి ఒకటి సంస్థాగత రుణాలు2. సంస్థాగతం కాని రుణాలు.

నాబార్డ్: వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు గ్రామీణ వ్యవసాయేతర రంగంలో పెట్టుబడి కార్యకలాపాలను చేపట్టడానికి తగిన రుణాన్ని అందించడానికి నాబార్డ్ చట్టం 1981 లోని సెక్షన్ 25 ప్రకారం ఆమోదించబడిన ఆర్థిక సంస్థలకు నాబార్డు దీర్ఘకాలిక రీ ఫైనాన్స్ అందిస్తుంది.

ప్రభుత్వ వాణిజ్య బ్యాంకులు: కేంద్ర ప్రభుత్వం వాణిజ్య బ్యాంకులను 1969 ,1980లో జాతీయకరణ చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించినప్పటికీ వారికి తిరిగి రుణాలను ఇవ్వడంలో వైఫల్యం చెందాయి అనే ఉద్దేశంతో ప్రభుత్వం తన ఆధీనంలో తీసుకుంది. 1969 నుంచి ప్రభుత్వ వాణిజ్య బ్యాంకులు ఏర్పడ్డాయి. అప్పటినుండి ప్రభుత్వ ప్రాధాన్యాల ప్రకారం రుణాలను మంజూరు చేస్తూ సమాజ అవసరాల కోసం కొంత తీర్చడానికి ప్రయత్నం చేస్తున్నాయి.

గ్రామీణ వికాస బ్యాంకులు: ఈ బ్యాంకులను 1975 వ సంవత్సరంలో బ్యాంకులపై నియమించిన వర్కింగ్ గ్రూప్ సిఫారసులను అనుసరించి ఏర్పాటయ్యాయి. ఈ బ్యాంకులు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలోని చిన్న, సన్న కారు రైతులకు భూమిలేని శ్రామికులకు నిరుపేదలకు సకాలంలో రుణాలను అందించి అవసరాలు తీర్చాలి. ప్రతి గ్రామీణ బ్యాంకు ఏదో ఒక ప్రభుత్వ వాణిజ్య బ్యాంకు సహాయంతో నెలకొల్పారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు పనిచేస్తున్నాయి.

సహకార బ్యాంకులు: సహకార బ్యాంకులు రాష్ట్రంలో అతి పురాతనమైన బ్యాంకులు. అవి మూడు అంచల లో పనిచేస్తున్నాయి. 1. ప్రాథమిక సహకార బ్యాంకులు2. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు 3. కేంద్ర సహకార బ్యాంకులు. కేంద్ర సహకార బ్యాంకు సహకార వ్యవస్థలో రాష్ట్ర స్థాయిలో పనిచేస్తున్న అత్యున్నత సంస్థ. ఇది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందించే నిధులతో పాటు వాణిజ్య బ్యాంకుల నుండి రుణాల సేకరించి జిల్లా సహకార బ్యాంకులకు అందించడం జరుగుతుంది. దీనిలో జిల్లా సహకార బ్యాంకులు అధ్యక్షులు సభ్యులుగా కొనసాగుతారు. రైతులకు పంట ఉత్పత్తి కోసం ప్రాథమిక జిల్లా సహకార బ్యాంకుల ద్వారా వీలైనంత ఎక్కువగా రుణం అందించడం జరుగుతుంది.

వ్యవసాయ మార్కెటింగ్: సాధారణంగా రైతుల తాము పండించిన పంటను తమ వినియోగ అవసరాలకు పోగా మిగిలినవి ఇతరులకు అమ్మడం జరుగుతుంది. పూర్వం రైతులు తాము పండించిన పంటను మరొకరు పండించిన పంటతో వస్తు మార్పిడి చేసుకునేవారు. కానీ వస్తు ఉత్పత్తి ఎక్కువ మొత్తంలో జరుగుతున్నప్పుడు ఏకకాలంలో వస్తు మార్పిడి ద్వారా రైతులు తమ పంటలను అవసరం కొద్దీ అమ్ముకోవాల్సి వస్తుంది. అందుకుగాను వస్తువుకు మార్కెట్ అవసరం ఏర్పడింది. వస్తువుల అమ్మకం కొనుగోలు జరిగే బట్టి ప్రాంతాన్ని బట్టి కాలాన్ని బట్టి వివిధ రకాల మార్కెట్లు ప్రాచుర్యం లోకి వచ్చాయి. అవి ఒకటి సంతలు, రెండు టోకు మార్కెట్లు, మండీలు, మూడు జిల్లాల మార్కెట్లు, నాలుగు రైతు బజార్లు, 5 మార్కెట్ కమిటీలు, ఈ విధంగా మార్కెటింగ్ వ్యవస్థలో తెలంగాణ రాష్ట్రం మార్కెటింగ్ రంగంలో ప్రభుత్వ సహకారంతో వీలైనంత ఎక్కువగా రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు గిడ్డంగి సౌకర్యాలు కల్పించడం వల్ల రైతు వేదికలు ఏర్పాటు చేయడం వల్ల రైతుల తమ ఉత్పత్తులను రైతు వేదికల ద్వారా నిల్వపరిచి ధరలు వచ్చినప్పుడు అమ్ముకునే వీలు కల్పించడం వల్ల తెలంగాణలో రైతులకు తమ ధాన్యాలు ఆపరాలు సరి అయిన మార్కెటింగ్ ద్వారా విక్రయించడం ద్వారా తెలంగాణ రైతులు మార్కెటింగ్ మెలుకువలు తెలుసుకొని అధిక ఆదాయాన్ని సంపాదిస్తున్నారు.



పందిరి: శ్రీనివాసులు
ఎంఏ (జాగ్రఫీ), బీఈడీ,
ఎంసీజె (జర్నలిజం)
పీజీ డీసీజె (జర్నలిజం),
ఉస్మానియా యూనివర్సిటీ

# గిగ్ వర్కర్లకు చట్టం..దశాబ్దాల సేవకు న్యాయం ఎక్కడ?

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆవేదన.. కొత్తవారికి రక్షణ, పాతవారికి నిర్లక్ష్యమా?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దానికి పైగా గడిచినా, స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు దాటినా, ప్రభుత్వ వ్యవస్థల్లో పనిచేస్తున్న లక్షలాది మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీవితాలు మాత్రం కన్నీటి గాథలుగానే మిగిలిపోయాయి. అలనాడు తెల్లదొరల పాలనలో ఉన్న బానిసత్వ సంకెళ్లు కేవలం రూపాంతరం చెందాయే తప్ప, పూర్తిగా తొలగిపోలేదు; ఈనాడు నల్లదొరల చేతుల్లో – అంటే, అధికారుల అలసత్వం, ఏజెన్సీల ధనదాహం, ప్రభుత్వాల ద్వంద్వ వైఖరి – వంటి మూడు విషవలయాల్లో చిక్కుకుని వీరి బతుకులు ఆగమైపోతున్నాయి. కోటి ఆశలతో, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణాలో సామాజిక న్యాయం ఎక్కడ ఉందని ప్రశ్నించక తప్పదు. రాష్ట్రంలోని సుమారు ముప్పై శాఖల్లో ఐదు లక్షలకు పైగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వానికి వెన్నెముకలా నిరంతరం సేవలు అందిస్తున్నారు, కానీ వారికి దక్కేది కనీస వేతనం కూడా కాదు, ఉద్యోగ భద్రత ఎంతమాత్రం లేదు, వేతనాలు తరచూ ఆలస్యం అవుతుంటాయి, అత్యంత ముఖ్యంగా వారి భవిష్యత్తుకు ఎలాంటి హామీ లేదు. వారు చేసే పని రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా, కొన్నిసార్లు అంతకంటే ఎక్కువగా ఉన్నా, హక్కులు మాత్రం పూర్తిగా సున్నాగా ఉన్నాయి, ఇదేనా మనం కోరుకున్న ప్రజా సంక్షేమ రాష్ట్రం అని వారి ఆవేదనకు సమాధానం చెప్పేవారే లేరు.

> **దశాబ్దాల సేవకు దక్కని ప్రతిఫలం..అభద్రత**
>
> ఉద్యోగులు అనుభవించే శారీరక, మానసిక వేదనలు, దశాబ్దాలుగా ప్రభుత్వ సేవలో ఉన్నప్పటికీ వారికి దక్కని కనీస గౌరవం, భద్రత లేమి... ఇవన్నీ చూస్తుంటే, కోటి ఆశలతో, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణాలో సామాజిక న్యాయం ఎక్కడ ఉందని ప్రశ్నించక తప్పదు. రాష్ట్రంలోని సుమారు ముప్పై శాఖల్లో ఐదు లక్షలకు పైగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వానికి వెన్నెముకలా నిరంతరం సేవలు అందిస్తున్నారు. కానీ వారికి దక్కేది కనీస వేతనం కూడా కాదు, ఉద్యోగ భద్రత ఎంతమాత్రం లేదు, వేతనాలు తరచూ ఆలస్యం అవుతుంటాయి, అత్యంత ముఖ్యంగా వారి భవిష్యత్తుకు ఎలాంటి హామీ లేదు. వారు చేసే పని రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా, కొన్నిసార్లు అంతకంటే ఎక్కువగా ఉన్నా, హక్కులు మాత్రం పూర్తిగా సున్నాగా ఉన్నాయి.

### గిగ్ వర్కర్స్‌కు న్యాయం, వీరికి అన్యాయమా?

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల గిగ్ వర్కర్స్‌కు చట్టపరమైన గుర్తింపు, సామాజిక భద్రత కల్పిస్తూ తెచ్చిన "ప్లాట్‌ఫామ్–బేస్డ్ గిగ్ వర్కర్స్ యాక్ట్, 2025" ను స్వాగతించినా, అదే సమయంలో 15, 20 సంవత్సరాలుగా ప్రభుత్వ సంస్థల్లోనే సేవలు అందిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల హక్కులను మాత్రం నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ ప్రాధాన్యతలపై అనుమానాలను రేకెత్తిస్తోంది. కొత్తవారికి న్యాయం చేస్తూ, దశాబ్దాలుగా సేవలో ఉన్నవారిని విస్మరించడం ఏ రకమైన సామాజిక న్యాయం? ఈ విధానం ప్రభు త్వాల ద్వంద్వ వైఖరికి నిదర్శనంగా నిలుస్తోంది. ఒకవైపు సంక్షేమ రాష్ట్రం గురించి మాట్లాడుతున్న ప్రభుత్వం, మరోవైపు తమ వ్యవస్థలోనే శ్రమదోపిడీని ప్రోత్సహిస్తోంది.

### ప్రభుత్వమే దోపిడీని ప్రోత్సహిస్తోంది.. ఏజెన్సీల దందా!

ప్రభుత్వ వ్యవస్థలోనే అత్యంత హేయమైన దోపిడీ జరుగుతుందనడానికి ఈ ఏజెన్సీ వ్యవస్థే నిదర్శనం. అధికారులు, ఏజెన్సీలు కుమ్మక్కై నిరుద్యోగుల నుండి ఉద్యోగాల పేరుతో లక్షలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు అత్యంత దుర్మార్గమైన చర్య. ప్రభుత్వ ఖజానా నుండి వందల కోట్ల రూపాయలు పొందుతున్న ఏజెన్సీలు, ఆ సొమ్మును ఉద్యోగులకు చేరకుండా మధ్యలోనే దోచుకుంటున్నాయి. ఇంతటి ఆర్థిక దోపిడీ, శ్రమ దోపిడీ జరుగుతుంటే, ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం లేదా పరోక్షంగా ప్రోత్సహించడం అనేది ప్రభుత్వ నిస్సత్తువను తెలియజేస్తోంది. ఏజెన్సీలు లాభాల కోసం ఉద్యోగుల PF, ESI వంటి హక్కులను కూడా సరిగా చెల్లించకపోవడంతో, ఉద్యోగులు తమ భవిష్యత్తు నిధిని కూడా కోల్పోతున్నారు.

### మనుషులపై 'పీడన పన్ను' 18% జీఎస్టీ!

అంతేకాకుండా, దేశంలో ఎక్కడా లేని విధంగా, మనుషుల శ్రమపై 18% జీఎస్టీ కడుతూ, ఉద్యోగులను మనుషులుగా కాకుండా కేవలం వస్తువులుగా పరిగణించడం రాజ్యాంగం కల్పించిన ఆత్మగౌరవ హక్కుకు విరుద్ధం. ఈ పీడన పన్ను భారం మొత్తం ఆయా సంస్థలు, చివరికి ఉద్యోగుల మీదే పడుతోంది. వేతనం ఆలస్యమైనా, లేక పూర్తిగా నిలిచిపోయినా ఎవరికి చెప్పుకోవాలో తెలియని నిస్సహాయతలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు బతుకుతున్నారు. వారు చేసే పనికి తగ్గ గౌరవం, వేతనం లేకపోవడంతో, ఆకలి కేకలతో వీధిన పడాల్సిన పరిస్థితి వస్తోంది.

### కనీస గౌరవం లేని మరణం.. రోడ్డున పడ్డ కుటుంబాలు

సమస్య యొక్క తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే, అనేక సంవత్సరాలు ప్రభుత్వ సేవలో ఉన్న ఉద్యోగి అకాల మరణం చెందితే, వారి కుటుంబాలకు కనీసం ఒక్క రూపాయి ఆర్థిక సహాయం కూడా అందడం లేదు. వందల కోట్ల లాభాలు పొందుతున్న ఏజెన్సీలు గానీ, ప్రభుత్వం గానీ చనిపోయిన ఉద్యోగి కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో, ఆ కుటుంబాలు రోడ్డున పడి ఆకలి కేకలు వేయాల్సిన దుస్థితి నెలకొంది. రిటైర్మెంట్ వయసుకు చేరుకున్న చాలా మంది ఉద్యోగులు కూడా పెన్షన్ లేదు, భద్రత లేదు, భవిష్యత్తుకు హామీ లేదు అనే భయంతో బతుకుతున్నారు. ఇది ఏ న్యాయవ్యవస్థ చెబుతుంది, ఏ రాజ్యాంగం అనుమతిస్తుంది?

### ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు

ఈ పరిస్థితులలో, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆత్మగౌరవంతో బతికేందుకు కొన్ని ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నారు. ఏజెన్సీ వ్యవస్థను వెంటనే రద్దు చేసి, ఉద్యోగుల జీతాల చెల్లింపు కోసం కార్పొరేషన్ వ్యవస్థ ద్వారా చట్టబద్ధత కల్పించాలి. కనీస వేతనాలు చట్టబద్ధంగా అమలు చేయాలి. PF, ESI, గ్రాచ్యుటీ వంటి సామాజిక భద్రతా హక్కులు కల్పించాలి. ముఖ్యంగా, పదిహేనేళ్లకు పైగా పనిచేసిన ఉద్యోగులకు నిర్దిష్టీకరణ (Regularisation)పై స్పష్టమైన హామీ ఇవ్వాలి. వేతనాలు సమయానికి అందేలా కేంద్రీకృత చెల్లింపు విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఉద్యోగ భద్రత లేకుండా ప్రజా సేవలు నడవవు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యను నిర్లక్ష్యం చేయడం సామాజిక న్యాయానికి విరుద్ధం. తెచ్చుకున్న తెలంగాణాలో బతుకులు ఆగమైపోతున్నాయని నడిరోడ్డు మీద ఆకలి కేకలు వేస్తున్న ఈ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి. ఏజెన్సీ విధానాలను పూర్తిస్థాయిలో రద్దుచేసి, కార్పొరేషన్ ద్వారా ఒక చట్టబద్ధత తీసుకొచ్చి, వారి కుటుంబాలకు ఆత్మగౌరవం నింపాల్సిన చారిత్రక బాధ్యత తెలంగాణ ప్రభుత్వంపై ఉంది.

వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863

# ఆహ్లాదం ఆరోగ్యం

## సెంటెడ్ కొవ్వొత్తులు.. ఆహ్లాదంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు



కొవ్వొత్తులు.. తాను కాలుతూ ఇతరులకు వెలుగులు పంచుతుంది. పూరి గుడిసెలో ఉండే వారి నుంచి ఫైవ్ స్టార్ హోటల్ వరకు కొవ్వొత్తులను ఏదో ఒక రకంగా వినియోగిస్తున్నారు. రోజంతా ఎన్నో పను లతో అలసిపోయి ఇంటికి వచ్చే వారికి ఈ సెంటెడ్ క్యాండిల్స్ మన శ్శాంతితోపాటు ఆనందాన్నిస్తాయని నిపుణులు చెప్తున్నారు. సెంటెడ్ క్యాండిల్స్‌తో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఓ లుక్కేద్దాం..

**మెరుగైన నిద్ర...** మనలోని జీవ గడియారం ఎప్పుడు విశ్రాంతి తీసుకోవాలో సూచిస్తుంది. నిద్రవేళకు ముందు సెంటెడ్ క్యాండిల్స్ వెలిగిస్తే.. కొవ్వొత్తి జ్వాల శక్తివంతమైన నిద్ర ఆరోగ్యాన్ని పెంచుతుంది. ముఖ్యంగా పెద్ద వయసులో వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. కళ్ళు నీలి కాంతికి గురికాకుండా నిరోధించడమే కాకుండా మానసిక ప్రశాంతతను ప్రోత్సహిస్తుంది.

**మెరుగైన జ్ఞాపకశక్తి...** మెదడు అత్యంత ముఖ్యమైన విధుల్లో ఒకటి జ్ఞాపకశక్తి. ఇటీవల జ్ఞాపకశక్తి కొద్దిగా మబ్బుగా లేదా గజిబిజిగా ఉన్నట్లయితే లేదా విషయాలు గుర్తుకు తెచ్చుకోవడంలో సమస్య ఉంటే సువాసన గల కొవ్వొత్తులు వాడినట్లయితే ప్రయోజనకరంగా ఉంటుంది. జ్ఞాపకశక్తి, భావోద్వేగం అన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. మంచి అనుభూతిని కలిగిస్తాయి.

**మైండ్‌ఫుల్‌నెస్ ప్రభావం...** ఒకరి మానసిక స్థితి, ఉత్పాదకత స్థాయి, ఒత్తిడిపై వాసన ప్రభావం గణనీయంగా ఉంటుంది. ప్రత్యేకించి సువాసనగల కొవ్వొత్తులు మానసిక స్థితిని మెరుగుపరుస్తాయి. ఆందోళనను తగ్గిస్తాయి.

**ఒత్తిడి నివారిణి...** కొన్ని రకాల కొవ్వొత్తుల సువాసనలు శరీరంలోని కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తాయి. అదే సమయంలో డోపమైన్, సెరోటోనిన్ వంటి రసాయనాలు స్రవించేందుకు కారణంగా నిలుస్తుంది. ఇవి శక్తిని పెంచి, ఉత్పాదక మనస్తత్వాన్ని అలవర్చుకోవడంలో సహాయపడుతుంది.


**ఆధ్యాత్మిక ఆరోగ్యం...** క్రమం తప్పకుండా మైండ్‌ఫుల్‌నెస్, మెడిటేషన్ సాధన చేసేవారికి సెంటెడ్ క్యాండిల్స్ సన్నిహిత స్నేహితులుగా ఉంటాయి. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. జాస్మిన్, లావెండర్, పిప్పరమింట్ వంటి రకాలు ఆహ్లాదకరమైన వాసనలు అందిస్తాయి. ఇవి స్వీయ-విజువలైజేషన్ వ్యాయామాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే యోగాభ్యాసం చేయాలన్న కోరికను పెంచుతాయి.



# అధిక బరువు తగ్గాలని... చూస్తున్నారా..?

## అయితే ఈ ఆయుర్వేద సూత్రాలను పాటించండి..!

**అధిక బరువును తగ్గించుకోవడం చాలా కష్టంగా ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. అధిక బరువు చాలా సులభంగా పెరుగుతారు. కానీ బరువు తగ్గడం చాలా అవస్థగా అనిపిస్తుంది. బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే అధికంగా ఉన్న బరువును తగ్గించుకు నేందుకు చాలా మంది అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. రోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం, వేళకు నిద్రించడం చేస్తారు. ఈ క్రమంలోనే సరైన జీవనశైలిని పాటిస్తేనే బరువును తగ్గించుకోవడం తేలికవు తుంది. అయితే బరువు తగ్గేందుకు పలు ఆయు ర్వేద సూత్రాలు కూడా ఎంతో మేలు చేస్తాయి. వాటిని పాటించడం వల్ల కేవలం బరువు తగ్గడం మాత్రమే కాదు, ఇంకా అనేక ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.**





**కరక్కాయ పెచ్చులు..**
బరువు తగ్గాలని చూస్తున్న వారు ఆయుర్వేద ప్రకారం రోజూ ముల్లంగి రసాన్ని తాగుతుంటే ఎంతో ఫలితం ఉంటుంది. ముల్లంగి రసాన్ని పూటకు 3 టీస్పూన్ల చొప్పున రోజుకు 3 సార్లు తీసుకోవాలి. దీని వల్ల శరీరంలో కొవ్వు చేరకుండా ఉంటుంది. బరువు తగ్గేందుకు ఈ రసం సహాయం చేస్తుంది. అలాగే కరక్కాయ పెచ్చులను చూర్ణం చేయాలి. దాన్ని అర టీస్పూన్ మోతాదులో తీసుకుని అందులో అంతే మోతాదులో తేనె లేదా వేడి నీరు కలపాలి. ఈ మిశ్రమాన్ని రెండు పూటలా తీసుకోవాలి. ఇలా చేస్తున్నా కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. అదేవిధంగా రేగు చెట్టు ఆకులను చిన్న ముద్దగా చేసి ఉలవచారు లేదా శనగలతో చేసిన చారుతో కలిపి తీసుకోవాలి. ఇది కూడా ఫలితాన్ని ఇస్తుంది. అలాగే ప్రతి రోజూ ఉదయం పరగడుపునే ఒక తమలపాకులో 5 మిరియాల గింజలను చుట్టి తిని వెంటనే ఒక గ్లాసు నీటిని తాగాలి. ఈ చిట్కా కూడా బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**తేనె..**

ఆముదం ఆకులను కాల్చి బూడిద చేసి నిల్వ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని చిటికెడు చొప్పున తీసుకుని అందులో చిటికెడు ఇంగువ పొడిని కలిపి రెండు పూటలా బియ్యం కడిగిన నీళ్లతో కలిపి తీసుకోవాలి. అలాగే అర టీ స్పూన్ వాయు విడంగాల చూర్ణాన్ని తేనెతో కలిపి రెండు పూటలా తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇక బరువు తగ్గేందుకు గాను పలు ఆయుర్వేద సూచనలను కూడా పాటించాల్సి ఉంటుంది. రోజూ ఆహారంలో అన్ని రుచులు కలిసిన పదార్థాలు ఉండేలా చూసుకోవాలి. అన్ని రుచులు ఉన్న ఆహారాలను రోజూ తినాలి. వేపుళ్లకు బదులుగా సాధారణ కూరలను తినాలి. భోజనం చేసినప్పుడల్లా జీర్ణాశయంలో కొద్దిగా ఖాళీ ఉండేట్లు తినాలి. అవసరం అయితే తక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు భోజనం చేయాలి. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**ఆయుర్వేద సూత్రాలు..**
బరువు తగ్గాలని చూస్తున్నవారు వ్యాయామానికి ముందు 2 టీస్పూన్ల తేనెను ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగాలి. దీని వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. బరువు తగ్గుతారు. అలాగే ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలను రోజూ తీసుకోవాలి. ఓట్స్, బార్లీ, చిరుధాన్యాలు, ఏడాది పాతబడిన బియ్యం, బ్రౌన్ రైస్ వంటివి తింటుంటే ఫలితం ఉంటుంది. అదేవిధంగా ఎట్టి పరిస్థితిలోనూ చల్లని నీళ్లను తాగరాదు. గోరు వెచ్చని నీళ్లనే తాగాల్సి ఉంటుంది. అలాగే మరీ చల్లగా లేదా మరీ వేడిగా ఉండే నీళ్లను స్నానానికి ఉపయోగించకూడదు. దీని వల్ల బరువు తగ్గడం కష్టమవుతుంది. కేవలం గోరు వెచ్చని నీళ్లను మాత్రమే స్నానానికి వాడాలి. అలాగే ఆహారంలో పెరుగుకు బదులుగా పలుచని మజ్జిగను తీసుకుంటుంటే ఉపయోగం ఉంటుంది. ఇలా పలు చిట్కాలు, ఆయుర్వేద సూత్రాలను పాటిస్తే చాలా సులభంగా బరువు తగ్గవచ్చు.



# అవని



## తీపి కారం రవ్వ స్నాక్స్

**కావలసిన పదార్థాలు**
బొంబాయి రవ్వ: రెండు కప్పులు
చక్కెర: ముప్పావు కప్పు
యాలకులు: రెండు మూడు
ఉప్పు: తగినంత
కారం: పావు స్పూను
వాము,జీలకర్ర: కొద్దిగా
నెయ్యి: ఒకటిన్నర టేబుల్ స్పూన్
నూనె: పావుకిలో

**తయారు చేసే విధానం...**
ముందుగా బొంబాయి రవ్వను పిండిలా మిక్సీ పట్టి పెట్టుకోవాలి. చక్కెరను కూడా పొడి చేసి పెట్టుకోవాలి. రవ్వను పిండి చేసినప్పుడు సగం పిండితో హాట్, సగం పిండితో స్వీట్ చేసుకోవచ్చు. స్వీట్ కోసం కప్పు పిండిలో, పొడి చేసిన చక్కెరను వేసి, ఇలాచీలు దంచి వేసుకోవాలి. నెయ్యిని కరగబెట్టి ఈ మిశ్రమంలో వేసి, కొద్దిగా నీళ్లు పోసి గట్టిగా కలుపుకోవాలి. హాట్ కోసం%ా% కప్పు పిండి తీసుకొని వాము, కారం, జీలకర్ర తగినంత ఉప్పు వేసి ఒకటిన్నర టేబుల్ స్పూన్ నూనె వేసి, కొద్దిగా నీళ్లు చల్లి బాగా కలుపుకోవాలి. రెండు మిశ్రమాలనూ ఒక అరగంట పాటు మూత పెట్టి వదిలేయాలి. తర్వాత ఉండలు చేసుకుని పల్చగా ఒత్తి డైమండ్లలాగా కత్తిరించుకోవాలి. పొయ్యి మీద బాణలి పెట్టి నూనె పోసి కాగనిచ్చి వీటిని వేయించుకోవాలి. చిన్న మంటలో బంగారు రంగు వచ్చేదాకా వేయిస్తే కరకరలాడతాయి. తీపి వాటిని వేడిగా ఉన్నప్పుడే కొద్దిగా పొడిచక్కెరలో పొర్లిస్తే%ా% పాకం పట్టినట్టు రుచిగా ఉంటాయి. అవసరం లేదనుకుంటే నేరుగా అయినా తినొచ్చు. మైదా లేకుండా స్నాక్స్ చేసుకోవాలనుకుంటే ఇలా ట్రై చేస్తే సరి!



## బరువు తగ్గడానికి సింపుల్ రెమిడీ



బరువు తగ్గాలని, బెల్లీ ఫ్యాట్ కరిగించుకోవాలని చాలా మందికి ఉంటుంది. ఇందుకోసం రోజూ యోగా, ఎక్సర్ సైజ్‌లు చేస్తుంటారు. రకరకాల రెమిడీలు ఫాలో అవుతుంటారు. అయితే, ఈ సింపుల్ హోం రెమిడీతో బరువు, బెల్లీ ఫ్యాట్ తగ్గించుకోవచ్చని అంటున్నారు హెల్త్ ఎక్స్‌పర్ట్స్. తేనే, దాల్చిన చెక్క బరుగు తగ్గేందుకు బాగా ఉపయో గపడతాయని ఆరోగ్య నిపుణలు అంటున్నారు. తేనె ఆకలిని నియంత్రించడంతో పాటు అందులోని యాంటీ ఆక్సి డెంట్స్, పోషకాలు బరువు తగ్గేందుకు సహకరిస్తాయి. దాల్చిన చెక్క రక్తంలో చక్కెర శాతాన్ని తగ్గించి మెటబాలిజం రేటు పెంచుతుంది. శరీరంలోని అధిక కొవ్వును కరిగించి బరువు తగ్గడానికి సాయపడుతుంది. అందుకే తేనె, దాల్చిన చెక్క కలిపిన నీళ్లు తాగితే బెల్లీ ఫ్యాట్‌ని కరిగించుకోవడంతో పాటు బరువు కూడా తగ్గుతారు.

**తేనె, దాల్చిన చెక్క రెమిడీ:** ఒక కప్పు నీటిని మరిగించి అందులో ఒక దాల్చిన చెక్క ముక్క లేదా అర టీ స్పూన్ దాల్చిన చెక్క పొడిని కలపాలి. ఆ మిశ్రమం చల్లారాక అందులో ఒక టీ స్పూన్ తేనె వేసి బాగా కలపాలి. కావాలనుకుంటే కొంత నిమ్మరసాన్ని కూడా యాడ్ చేయొచ్చు. ఈ మిశ్రమాన్ని పరిగడుపున, ఎక్సర్‌సైజ్ చేసే ముందు, ఆకలి వేసినప్పుడు లేదా రాత్రి నిద్రపోయేముందు తాగితే బరువు తగ్గి, బెల్లీ ఫ్యాట్ పోతుంది.

# మార్కెట్

## ఐపీఓ షెడ్యూల్: ఈసారి లిస్టింగ్‌ల పైనే అందరి చూపు!




ప్రైమరీ మార్కెట్‌లో ఐపీఓల హవా కొనసాగుతోంది. ఓవైపు కొత్త ఐపీ ఓల సబ్‌స్క్రిప్షన్.. మరోవైపు కంపెనీల లిస్టింగ్‌లతో వచ్చేవారం (15-19 తేదీల మధ్య) కూడా సందడి వాతావరణం కనిపించనుంది. మెయి న్‌బోర్డు నుంచి ఒకేఒక్క సంస్థ పబ్లిక్ ఇష్యూకు సిద్ధమవుతుం డగా.. కొరోనా రెమిడీస్, వేక్‌ఫిట్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ వంటి సంస్థ లు లిస్టింగ్‌కు రానున్నాయి. దీంతో కొత్త ఇష్యూల కంటే.. లిస్టింగ్‌ల పైనే ఎక్కువమందికి ఆసక్తి నెలకొంది. ఆ వివరాలేంటో ఇప్పుడు చూద్దాం.

**రాబోయే ఐపీఓలు ఇవే..** వచ్చే వారం కేఎస్‌హెచ్ ఇంటర్నేషనల్ ఒక్కటే మెయిన్‌బోర్డు కేటగిరీలో సబ్‌స్క్రిప్షన్‌కు వస్తోంది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ కలిపి దాదాపు రూ.700 కోట్లు సమీకరించనుంది. ఈ పబ్లిక్ ఇష్యూ డిసెంబర్ 16న ప్రారంభమై 18న ముగుస్తుంది. ధరల శ్రేణిని రూ.365- 384గా నిర్ణయించారు. బీఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈలో ఈ షేర్లు లిస్ట్ కానున్నాయి. ఎస్‌ఎంఈ సెగ్మెంట్‌లో మొత్తం మూడు కంపెనీలు వచ్చేవారం ఐపీఓకు రానున్నాయి. నెప్ట్యూట్ లాజిటెక్ డిసెంబర్ 15న ప్రారంభం కానుంది. మార్క్ టెక్నోక్రాట్స్, గ్లోబల్ ఓషన్ లాజిస్టిక్స్ సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 17న ప్రారంభమవుతుంది.

**లిస్టింగ్ టైమ్..** మెయిన్ బోర్డు కేటగిరీ నుంచి ఫార్మా కంపెనీ కొరోనా రెమిడీస్, ఫర్నీచర్ సంస్థ వేక్‌ఫిట్ ఇన్నోవేషన్ డిసెంబర్ 15న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కాబోతున్నాయి. కొరోనా రెమిడీస్ ఏకంగా 144 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకోగా.. వేక్‌ఫిట్ 2.52 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది. అదేరోజు రిద్ధి డిస్‌ప్లే, ప్రోడాక్స్ సొల్యూషన్స్, కేవీ టాయ్స్ షేర్లు ఎస్‌ఎంఈ కేటగిరీ నుంచి ఎంట్రీ ఇవ్వనున్నాయి. మెయిన్‌బోర్డు కేటగిరీ నుంచి నెఫ్రోకేర్ హెల్త్, పార్క్ మెడి వరల్డ్ డిసెంబర్ 17న లిస్టింగ్‌కు రానున్నాయి. యునిసెమ్ అగ్రిటెక్, షిప్‌వేవ్స్ ఆన్‌లైన్ ఎస్‌ఎంఈ కేటగిరీలో మార్కెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నాయి. పాజ్సన్ ఆగ్రో ఇండియా, హెచ్‌ఆర్‌ఎస్ అలుగ్లేజ్ ఎస్‌ఎంఈ కేటగిరీలో డిసెంబర్ 18న లిస్ట్ కానున్నాయి. రూ.10వేల కోట్లు సమీకరించేందుకు ఐపీఓకు వస్తున్న ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ డిసెంబర్ 19న లిస్టింగ్‌కు రానుంది. డిసెంబర్ 12న సబ్‌స్క్రిప్షన్ ఓపెన్ కాగా.. 16న ముగియనుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.2,061- రూ.2,165గా కంపెనీ నిర్ణయించింది. దీంతోపాటు స్టాన్‌బిక్ ఆగ్రో, అశ్విని కంటెయినర్, ఎగ్జిమ్ రూట్స్ కంపెనీలు అదేరోజు ఎస్‌ఎంఈ సెగ్మెంట్‌లో మార్కెట్‌లోకి ప్రవేశించనున్నాయి.

## రాజకీయ విరాళాల పేరుతో బోగస్ క్లైయిమ్‌లు

గుర్తింపులేని రాజకీయ పార్టీలు లేదా ఛారిటీలకు విరాళాల పేరిట నకిలీ క్లైయిమ్‌లు చేసిన వారిపై ఆదాయపు పన్ను విభాగం దృష్టి పెట్టింది. ఈ మేరకు వారికి ఎస్సెమ్మెస్‌లు/ ఈ-మెయిల్స్ పంపుతోందని ఆర్థిక మంత్రిత్వశాఖ శనివారం వెల్లడించింది. ఆదాయపు పన్ను భారాన్ని తగ్గించుకోవడానికి పెద్ద సంఖ్యలో బోగస్ విరాళాలు చూపిస్తూ క్లైయిమ్‌లు నమోదయ్యాయని, కొందరు రిఫండ్లు కూడా క్లైయిమ్ చేసినట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు గుర్తించింది. ఈ నేపథ్యంలో ఆయా పన్ను చెల్లింపుదారుల రిజిస్టర్డ్ మొబైల్, ఇ-మెయిల్స్‌కు డిసెంబర్ 12వ తేదీ నుంచి సందేశాలు పంపుతున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. బోగస్ క్లైయిమ్‌లు దాఖలు చేసిన పన్ను చెల్లింపుదారులకు తప్పును సరిదిద్దుకునే అవకాశాన్ని ఆర్థిక మంత్రిత్వ శాఖ కల్పిస్తోంది. సదరు క్లైయిమ్‌లను ఉపసంహరించుకుని, ఐటీఆర్‌లను అప్‌డేట్ చేసుకోవాలని సూచిస్తోంది. రిజిస్టర్డైన గుర్తింపు పొందని రాజకీయ పార్టీల్లో చాలా వరకు ట్యాక్స్ ఫైల్ చేయడం లేదని, రిజిస్టర్డ్ చిరునామాల్లో ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించడం లేదని, ఎలాంటి రాజకీయ కార్యకలాపాల్లోనూ పాల్గొనడం లేదన్న విషయం సీబీడీటీ గుర్తించింది. ఇలాంటి పార్టీలు నిధుల అక్రమంగా తరలింపు, హవాలా లావాదేవీలు, సీమాంతర చెల్లింపులు, బోగస్ రసీదులు జారీ వంటి కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నట్లు తేలింది. ఇలాంటి పార్టీలు, ట్రస్ట్‌లపై సోదాలు నిర్వహించినప్పుడు వ్యక్తుల బోగస్ విరాళాలు, కంపెనీల బోగస్ సీఎస్‌ఆర్‌ల గుట్టు రట్టయ్యింది. సీబీడీటీ డేటా అనలిటిక్స్ ప్రకారం.. పన్ను చెల్లింపుదారులు క్లైయిమ్ చేసిన వాటిల్లో చాలా వరకు అనుమానాస్పద సంస్థలకు విరాళాలు ఇచ్చినట్లుగా ఉంది. అంతేకాదు అవి నిజమైన ఛారిటీ సంస్థలే అని ధ్రువీకరించేలా ఎలాంటి సమాచారాన్ని వారు అందించలేదని సీబీడీటీ పేర్కొంది. ఇప్పటికే చాలా మంది పన్ను చెల్లింపుదారులు తమ రిటర్నులను రివైజ్ చేశారని సీబీడీటీ తెలిపింది. అలాగే, ఆదాయపు పన్ను విభాగం నుంచి వచ్చే సమాచారం మిస్ అవ్వకుండా ఉండేందుకు రిటర్నుల దాఖలు సమయంలో సరైన మొబైల్ నంబర్, ఇ-మెయిల్ ఇవ్వాలని పన్ను చెల్లింపుదారులకు విజ్ఞప్తి చేసింది.




## హైదరాబాద్‌లో డబ్ల్యూజీఎస్2డీ కార్యాలయం



అమెరికాకు చెందిన మేనేజ్‌మెంట్ సేవల సంస్థ డబ్యూజీఎస్2డీ ఆసియాలో తన తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించిం ది. కేవలం సలహాలు, సూచనలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థా యిలో ఫలితాలను సాధించే లక్ష్యంతో తాము పనిచేస్తామని సంస్థ గ్లోబల్ సీఈఓ స్టీవ్ అలెస్సీ తెలిపారు. సంస్థలకు సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ వినియోగం, ఖర్చుల నియంత్రణ, విక్రయాలు తదితర విభాగాల్లో సేవలు అందిస్తామన్నారు. సంస్థల అవసరాలకు తగ్గట్లుగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, పారదర్శకతతో సేవలు అందిస్తా మని చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ క్రిస్టోఫర్ పోర్సెనా పేర్కొన్నారు. సంస్థ ఇండియా సీఈఓ నిఖిల్ చౌహాన్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని సాంకేతిక నైపుణ్యం, మౌలిక వసతులు సంస్థ అంతర్జాతీయ వృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఇక్కడి నుంచే ఆసియా, అమెరికా మార్కెట్లకు సేవలు అందిస్తామని వెల్లడించారు. భవిష్య త్తులో కృత్రిమ మేధ (ఏఐ) సేవలను విస్తరించేందుకు ఇక్కడ 'గ్లోబల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్'ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# ఖాతా కావాలంటే బ్యాంకుకు రావాల్సిందే

పొదుపు ఖాతాను అందించడం దగ్గర్నుంచి, అన్ని రకాల బ్యాంకింగ్ సేవలనూ డిజిటల్‌లోకి మార్చేందుకు ఇటీవలి వరకు బ్యాంకులు పోటీ పడ్డాయి. వీలైనంత వరకూ బ్యాంకు శాఖకు రావాల్సిన అవసరం లేకుండానే అన్ని సేవలనూ అందిస్తున్నామనే హామీనీ ఇచ్చాయి. కానీ, మారిన పరిస్థితుల్లో బ్యాంకులు తమ వ్యూహాన్ని మార్చుకుంటున్నాయి. పెరుగుతున్న మ్యూల్ ఖాతాలను, గుర్తింపు (ఐడెంటిటీ) చోరీలను అరికట్టేందుకు పలు బ్యాంకులు మళ్లీ భౌతిక, ఖాతాదారుల ప్రత్యక్ష ధ్రువీకరణ విధానాలను అమలు చేస్తున్నాయి. ఖాతా ప్రార్యభించే ప్రక్రియను వేగంగా, ఒకే క్లిక్‌తో డిజిటల్ పద్ధతిలోకి మార్చేందుకు కొన్నేళ్లుగా ప్రయత్నించిన బ్యాంకులు.. మ్యూల్ ఖాతాలతో జరుగుతున్న మోసాల నేపథ్యంలో ఈ విధానంపై పునరాలోచిస్తున్నాయి. ఆన్‌లైన్‌లో ఖాతాలు ప్రారంభించేప్పుడు బలమైన కేవైసీ (మీ ఖాతాదారు గురించి తెలుసుకోండి) నిబంధనలు పాటించకపోవడంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఇటీవలి కాలంలో పలు బ్యాంకులకు జరిమానా విధించింది. దీంతో బ్యాంకులు ఈ కీలక మార్పులు చేపట్టాయి. పలు ప్రభుత్వ బ్యాంకులు సహా ప్రైవేటు బ్యాంకులు పూర్తిగా డిజిటల్ ఖాతాలను ప్రారంభించడాన్ని తాత్కాలికంగా నిలిపివేశాయి. కొత్తగా ఖాతా ప్రారంభించాలనుకునే వారు ఇప్పుడు తమ ధ్రువీకరణ పత్రాలు తీసుకొని, శాఖకు వెళ్లాల్సిందే. లేదా ఇంటి వద్దకు వచ్చే బ్యాంకు అధికారులకు ఆ పత్రాలను చూపించాలి.

**మరింత సురక్షితంగా..** పలు బ్యాంకులు ఆన్‌లైన్‌లో ఖాతాలను ప్రారంభించే వీలును నిలిపి వేయగా, కొన్ని బ్యాంకులు వేతనం ఖాతాలాంటివి అందిస్తున్నాయి. పెద్ద ప్రైవేటు బ్యాంకులు డిజిటల్ ఆన్‌బోర్డింగ్‌ను కొనసాగిస్తున్నప్పటికీ, వాటి డిజిటల్ వ్యవస్థలను మరింత సురక్షితం చేస్తున్నాయి. వినియోగదారులకు సరైన ఉత్పత్తులను ఎంచుకునేందుకు సహాయం చేసేందుకు అవసరమైన అసిస్టెడ్ డిజిటల్ మోడల్‌కు మారుతున్నామని ఒక ప్రైవేటు బ్యాంకు ప్రకటించింది.

**రూ.36,000 కోట్ల వరకూ..** బ్యాంకులు ఖాతాదారుల ధ్రువీకరణను కఠినతరం చేస్తున్నప్పటికీ ఆర్‌బీఐ వెల్లడించిన నివేదిక ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు మోసాల కేసులు సంఖ్య పరంగా తగ్గినప్పటికీ, వాటి విలువ మాత్రం భారీ స్థాయిలో పెరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో నమోదైన మోసాల సంఖ్య 23,953. అంతకు క్రితం ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 34 శాతం తక్కువే. కానీ, మోసాల విలువ దాదాపు మూడు రెట్లు పెరిగి రూ.36,014 కోట్లకు చేరుకుంది. రూ.లక్ష అంతకంటే ఎక్కువ విలువైన మోసాలనే ఈ నివేదికలో పరిగణలోకి తీసుకున్నారు. చిన్న మొత్తాల్లో నష్టపోయిన వారూ ఎంతో మంది ఉండొచ్చు. క్రెడిట్ కార్డు మోసాల విలువ రూ.520 కోట్లు ఉండగా, రుణాల రూపంలో జరిగిన మోసాల విలువ రూ.33,148 కోట్లకు పైగా ఉంది. ప్రైవేటు బ్యాంకుల్లో డిజిటల్ చెల్లింపుల్లో, ప్రభుత్వ బ్యాంకుల్లో రుణాల విషయంలో పెద్ద మోసాలు జరిగాయని ఆర్‌బీఐ నివేదిక పేర్కొంది. వీటన్నింటి నేపథ్యంలోనే బ్యాంకులు తమ డిజిటల్ ఆన్‌బోర్డింగ్ ప్రక్రియను మరింత కఠినంగా చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.



## సంక్షేమ సంఘం సభ్యులు సమిష్టిగా ఉండి దేవాలయ అభివృద్ధికి సహకరించాలి : కొలను శ్రీనివాసరెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్14 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ బండారి లేఅవుట్ కనకాల కట్ట మైసమ్మ దేవస్థానం నూతన కమిటీ సభ్యులను కాలనీ ప్రజలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిజాంపేట్ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ మేకల వెంకటేష్, కొలన్ జనార్ధన్ రెడ్డి, కుమార్ యాదవ్, ఆవుల సురేష్ యాదవ్ కాలనీ ప్రజల సమక్షంలో దేవస్థానం కమిటీ సభ్యులు ఎన్నిక కావడంతో సీనియర్ నాయకులు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. దేవస్థానం నూతన కమిటీ లో భాగంగా నూతన కమిటీ అధ్యక్షుడిగా తాటికాయల వెంకటేష్, 15 మంది జనరల్ బాడీ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిజాంపేట గ్రామ పెద్దలు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపి కమిటీ సభ్యులందరూ సమిష్టిగా సమన్వయంతో ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మీరు తీసుకున్న ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తే అమ్మవారి ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా145 జ్ఞాన మాల కార్యక్రమం



**అల్వాల్, డిసెంబర్ 14 (నినాదం) :** అల్వాల్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం 145వ వారం జ్ఞాన మాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులు గా కళావతిబౌద్ధ మతస్థురాలు, సువర్ణ, జర్నలిస్ట్ పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మార్గాన్ని అనుసరించి, రాజ్యాంగ హక్కులు నిబంధనలను అమలు చేయడంలో మరియు రాజ్యాంగాన్ని పరిరక్షించడంలో అనంతరాజ్, బౌద్ధ మతస్థులు రమేష్ కమల (పై కమిటీకి సలహాదారులు) సమర్థవంతమైన నాయకత్వంలో "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మిషన్" అనే పేరు మరియు శైలితో ఒక కమిటీని లోతుకుంట లో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.ఎల్. యాదగిరి, పి. కన్నయ్య,సి. సురేష్ ఢిల్లీ,చార్లిన్‌రాజ్, శివ శంకర్, కె.ఎం. సురేష్, డి. శ్రీనివాస్,ఎల్. మహేందర్, ఆర్.ఎస్.జి. ప్రకాష్, పి.ఎస్. అనంతరాజ్ రావు, డి.పి. శ్రీనివాస్ రావు, జి. నవీన్ కుమార్, ఇంజనీర్ ఎస్. రామేశ్వర్, జె. అనిల్ కుమార్, ఎస్. వినోద్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో 750 కోట్ల విలువైన 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కాపాడిన హైడ్రా

### కాపాడిన స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు





**కుత్బుల్లాపూర్, డిసెంబర్14 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి సర్వేనెంబర్ 191 లో సుమారు 750 కోట్ల విలువైన 10 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రాధికారులు కాపాడారు. వందల కోట్ల విలువైన ప్రభుత్వ స్థలంలో అక్రమార్కులు స్థలాన్ని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టిన విషయాన్ని స్థానికుల ఫిర్యాదుకు స్పందించిన హైడ్రాధికారులు గురువారం అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రభుత్వ భూమి కబ్జా జరుగుతుందని స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులతో కలిసి పర్యవేక్షించి పరిశీలించారు. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని నిర్ధారణకు వచ్చారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు శాశ్వత నివాసాల జోలికి వెళ్లకుండా మిగతా షెడ్డులను, ప్రహరీలను తొలగించి 10 ఎకరాల భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసి బోర్డు లు ఏర్పాటు చేసింది. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ హైడ్రా అధికారుల పనితనాన్ని అభినందిస్తున్నారు.

## గంగా ఎంక్లేవ్‌లో పార్క్ అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు : భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 14 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ గంగా ఎంక్లేవ్ కాలనీలో ఉన్న పార్క్ అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని, కాలనీలోని ఇతర సమస్యలను కాలనీ వాసులు తెలియజేయడంతో, వారి వెంట కలిసి కాలనీ అంతటా పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్,కొర్మిల్ల సంజీవ రెడ్డి,కిష్టయ్య,రమేష్,జీవన్ రెడ్డి,రగునాథ్ రెడ్డి,లక్ష్మి నారాయణ,ఆదిత్య రెడ్డి,సుబ్బారావు,డి.బి.వి.రమణ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డివిజన్ల కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** చందానగర్ డివిజన్ పరిధిలోని క్రిస్టల్ గార్డెన్ లో ఐవిఫ్ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ పబ్బా మల్లేష్ గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ నూతన ప్రధాన, మహిళా, యువజన, డివిజన్ల కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో ఐవిఎఫ్ కూడా 84 డివిజన్లు ఏర్పాటు చేసి ఆర్య వైశ్యుల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. మహాత్మాగాంధీ స్ఫూర్తితో మా తాత నాపేరు ఆరెకపూడి గాంధీగా నామకరణం చేశారని గుర్తు చేసుకున్నారు. ఆర్య వైశ్యులు రెండు రాష్ట్రాల్లో ఎదుగుతూ దాన ధర్మాల్లో ముందు ఉన్నారని అన్నారు. ఎడ్యుకేషన్, వ్యాపార, రియల్ ఎస్టేట్, అన్ని రంగాల్లో వైశ్యులు దూసుకు పోతున్నారని, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో ఉన్నత స్థానంలలో ఉండలని కోరుకుంటున్నానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అవొపా తెలంగాణ అధ్యక్షుడు మలిపెద్ది శంకర్, ఐవీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ గుప్తా, కోశాధికారి కొడిప్యాక నారాయణ, యూత్ ప్రెసిడెంట్ కట్ట రవి కుమార్, యూత్ ట్రెజరర్ కోల్పురి నరేష్ గుప్తా, అడిషనల్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్ గుప్తా, ధార్మిక కమిటీ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి, వైస్ ప్రెసిడెంట్ వాస రాజేంద్రప్రసాద్, సికింద్రాబాద్ అధ్యక్షులు బెల్దే రవి కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పాండయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల రజనీకాంత్ గుప్తా, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నేతి శ్రీనివాస్, ప్రథమ మహిళ ఉప్పల శ్రీనివాస్, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి, జనరల్ సెక్రెటరీ లెంకలపల్లి మంజుల, ఐవిఎఫ్ ఆంధ్రప్రదేశ్ అడ్వైసర్ రత్నమాల, ఐవిఎఫ్ తెలంగాణ టీం, జిల్లా టీంలు, డివిజన్ టీంలు, ఐవిఎఫ్ మహిళా జిల్లాల, డివిజన్ల కమిటీ మెంబర్లు పబ్బా మల్లేష్ గుప్తా ఐవిఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ గంప సత్యనారాయణ గుప్తా, గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ కైలాష్ శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ రాచూరి కృష్ణ గుప్తా, గ్రేటర్ హైదరాబాద్ ఐవిఎఫ్ ట్రెజరర్ నటరాజ్ గుప్త, ఐవిఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ పొలిటికల్ చైర్మన్ నవీన్ గుప్తా గ్రేటర్ హైదరాబాద్ ఐవిఎఫ్ యూత్ ప్రెసిడెంట్ పసుమర్తి శ్రీనివాస్ గుప్తా, చిన్నం సత్యనారాయ గుప్త, కట్ట రవి కుమార్ గుప్తా, యాదగిరి గుప్తా, దారం లక్ష్మయ్య గుప్తా, జయకృష్ణ గుప్తా, నాగరాజు గుప్తా, భాస్కర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితంగా విద్యుత్ ఉత్పత్తికి సోలార్ కేంద్ర బిందువుగా మారింది

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** కాలుష్యం లేకుండా, సహజ వనరులను ధ్వంసం చేయకుండా, పర్యావరణ హితంగా విద్యుత్ ఉత్పత్తికి సోలార్ కేంద్ర బిందువుగా మారిందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రాంగుడాలోని సుమధుర ఆక్రోపోలీస్ అపార్టుమెంట్స్ లో రూ. 1 ఒక కోటి 30 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన 295 కె డబ్ల్యూ (కిలోవాట్) రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ ని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సహజ సిద్ధమైన వనరులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, తరిగిపోతున్న వనరుల తరుణంలో సహజ సిద్ధమైన సౌర శక్తిని వాడుకొని సద్వినియోగం చేసుకుంటూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. 295 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసిన మొట్టమొదటి అపార్ట్మెంట్ ఇదే కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సుమధుర అపార్ట్మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ను గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తు బాగుండాలని కాలుష్యం నివారించాలని ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గేటెడ్ కమ్యూనిటీలకు స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ ప్రభుత్వం పునరుత్పాదక శక్తికి సంబంధించిన ఏ కార్యక్రమం అయినా ప్రోత్సహించ డానికి సిద్ధంగా ఉందని చెప్పారు. రూఫ్ టాప్ సోలార్ ప్యానల్స్ పెడితే పైకప్పు వేడెక్కడం కూడా తగ్గడంతో పాటు విద్యుత్ వినియోగం, విద్యుత్ బిల్లుల భారం కూడా తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రిపగడ సత్య నారాయణ, మల్లేష్, నగేష్, సల్లావుద్దీన్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, పింటు, మహేందర్, జాకీర్, సుమధుర ఆక్రోపోలిస్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీరామ రావు చైర్మన్, ప్రదీప్ కుమార్ వైస్ చైర్మన్, డి వి రెడ్డి సెక్రెటరీ, విజయ రాజ్ కుమార్ డైరెక్టర్, జె ఎస్ రావు డైరెక్టర్, అభిషేక్ డైరెక్టర్, మనోహర్ రెడ్డి, నితిన్ శర్మ ,అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా : చింతల రాజ్యలక్ష్మి



**నినాదం, సిద్దిపేట, కొండపాక :** గత పాలకుల నిర్లక్ష్యంతో జప్తినాచారం గ్రామం అభివృద్ధిలో కుంటుపడిదని, గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నానని జప్తి నాచారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి చింతల రాజ్యలక్ష్మి సాయిబాబాగౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం జప్తి నాచారం గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన తయారైందని గ్రామంలో అభివృద్ధి అనేది ఎక్కడా కనిపించడం లేదని పేర్కొన్నారు. తాను మీ అందరి బిడ్డని మాట ఇచ్చాను అంటే కచ్చితంగా నిలబెట్టుకొని పనిచేస్తానని, మీకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం చేస్తూనే ఉంటానని తెలిపారు. గ్రామంలో యువత కోసం ప్రత్యేక కార్యకరణ రూపొందించి వారికి నచ్చిన రంగాల్లో రాణించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. గెలిచిన తర్వాత ప్రతి వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని, సిసి రోడ్లు వేయిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు సహకరించి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం



**అల్వాల్, డిసెంబర్14 (నినాదం) :** మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ లో రాగి స్వామి .రాగి అరవింద్ 13వ అయ్యప్ప స్వామి మహాపడి పూజ భాస్కర్ గురువు స్వామి అధ్వర్యం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజకు పరిసరాల ప్రాంతాలలోని భక్తులు పాటు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు దర్శించుకుని పూజలు చేశారు. గురుస్వాముల భజన బృందం ఆలపించిన అయ్యప్ప స్వామి వారి పాటలు అందని ఆకట్టుకున్నాయి. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. సతీష్ స్వామి,నాగేష్ స్వామి, శ్రీనివాస్ స్వామి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సేవే లక్ష్యం.. అభివృద్ధే ధ్యేయం



**నినాదం, సిద్దిపేట, కొండపాక :** ఉద్యమ కాలం నుంచి మొదలుకొని నేటి వరకు గ్రామాభివృద్ధే ధ్యేయంగా ప్రజా సేవే మార్గంగా ముందుకు సాగుతూ.. కోతులను గ్రామం నుంచి తరిమి వేయడానికి శతవిధాలా ప్రయత్నం చేయడంతో పాటు, రైతులకు శాశ్వత వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని దుద్దెడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గొనె శ్రీనివాస్ తెలిపారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఆదివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలుగా క్రియాశీల రాజకీయాల్లో ఉండి ప్రజా సేవ చేస్తున్నానని, ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమంలో కూడా పాల్గొన్న తనను ప్రజలు సర్పంచ్ గా గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా కృషిచేసి తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా చేస్తాన న్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా మరుగు దొడ్లు నిర్మిస్తానని, బస్టాండును పూర్తిస్థాయిలో వినియోగం లోకి తెచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబం ధించిన దాదాపు 1000 నుంచి 1500 పుస్తకాలు అందు బాటులో ఉంచుతాననీ నిరుద్యోగ యువత ఏ రంగంలో నైనా ఆసక్తి కనబరిస్తే ఆ రంగంలో వారు రాణించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కావున ప్రజలందరూ లేడీ పర్సు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా సేవ చేస్తానని తెలిపారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా : నరేందర్



**నినాదం, సిద్దిపేట, కొండపాక :** రైతులకు శాశ్వత వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి, గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని దుద్దెడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి అనంతుల నరేందర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండుసార్లు సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సేవ చేశానని తెలిపారు. పదవిలో లేనప్పటికీ గతంలో గ్రామంలో వాటర్ ట్యాంకులు నిర్మించి ప్రజలకు మంచినీటిని అందించడం జరిగిందని, బోర్లు వేయించడం జరిగిందని, సీసీ రోడ్లు నిర్మించానని తెలిపారు. గ్రామ ప్రజలంతా తనను సర్పంచ్ గా గెలిపిస్తే గెలిచిన మూడు నెలల్లోనే గ్రామ ప్రధాన సమస్య అయినటువంటి కోతులను గ్రామం నుంచి తరిమివేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో పేదింటి ఆడబిడ్డ పెళ్లిళ్లు చేయాలంటే ఫంక్షన్ హాల్ కోసం లక్షలు వెచ్చించాల్సి వస్తుందని అందువల్ల గ్రామంలో ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. అలాగే గ్రామంలో మోడ్రన్ మార్కెట్ యార్డును ఏర్పాటు చేస్తానని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తానని, అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మిస్తానన్నా రు. బతుకమ్మ చెరువును అభివృద్ధి చేసి మినీ ట్యాంక్ బండ్ చేసి చెరువు కట్ట వరకూ సీసీ రోడ్లు నిర్మిస్తానని తెలిపారు. రెండుసార్లు సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయానని ప్రజలు ఈ ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. కావున ప్రజలందరూ ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## లేబర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అల్వాల్, డిసెంబర్ 14 (నినాదం):** మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అర్హత కలిగిన కార్మికులకు స్వయంగా లేబర్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ గారు, బిఆర్ఎస్ నాయకులు శ్రీ బంగారు మల్లేష్ గారి ఆధ్వర్యంలో లేబర్ నమోదు ప్రక్రియ చేపట్టారు. దరఖాస్తుదారులపై సమగ్ర ఎంక్వయిరీ నిర్వహించిన అనంతరం అర్హత కలిగిన లేబర్లను గుర్తించి వారికి లేబర్ కార్డులు పంపిణీ చేశారు. కార్మికుల సంక్షేమానికి లేబర్ కార్డులు ఎంతో ఉపయోగకరమని, వీటివల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా కార్మికులకు అందుతుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం తన వంతు కృషి కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీ హేమంత్ పటేల్, శ్రీ గోపాల్, శ్రీ చిందం శ్రీనివాస్, శ్రీ శివ గౌడ్, శ్రీ సుమన్ గౌడ్ తదితర నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జవహర్ నగర్ పేద ప్రజల ఏకత.. జ్ఞానమాల ప్రత్యేకత

### సీనియర్ నాయకులు కొయ్యాడ వెంకటేష్



**జవహర్ నగర్, డిసెంబర్ 14 (నినాదం):** జవహర్ నగర్ పేద ప్రజల ఏకత.... ఈ జ్ఞానమాల ప్రత్యేకత అని సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొయ్యాడ వెంకటేష్ తెలిపారు. జవహర్ నగర్ పురపాలక సంఘ పరిధిలోని బాలాజీ నగర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 70 వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేష్ మహనీయులకు పూలమాలలు వేసి వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు ఆలోచనలకు అనుగుణంగా ఆయన ఆలోచనలకు ప్రతిరూపకంగా వ్యవహరిస్తూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం జవహర్ నగర్ ప్రజలందరూ పాటుపడాలని తద్వారా అంబేద్కర్ కలలుగన్న సమానత్వ రాజ్యం సిద్ధిస్తుందని అన్నారు. అంబేద్కర్ పేదల కొరకు బలహీన వర్గాల కొరకు నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి అని అతనికి ప్రతివారం జ్ఞానమాల కార్యక్రమం ద్వారా ఆయన ఆశయాలను ఆలోచనలు ప్రతి ఒక్కరికి అలవాడేలా చేయాలన్నారు. సమ సమాజ స్థాపనకు, సార్వజనియతకు సర్వజనుల అభివృద్ధి కోసం జ్ఞానమాల కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుందని, ప్రతి ఒక్కరు జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ పి ఎస్ నిర్వాహకులు మహంకాళి బిక్షు, బిఆర్పిఎస్ సెక్రటరీ కొమ్ము ఇలా కాంత్, కళాకారులు గద్దం గిరి, అశోక్, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యం

### బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరు కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 14 (నినాదం) :** పేద ప్రజానీకానికి మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యమని బి కే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి తెలిపారు. ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ డివిజన్ 295 బౌరంపేట్ లో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్ రెడ్డి మాట్లాడుతూ బి కేర్ ఫౌండేషన్ ఉచిత వైద్య సేవలకు ప్రజల నుండి విశేషమైన ఆదరణ లభించడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఉంటున్న బస్తీలలో బి కే ఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య సేవలు మరింత విస్తృతం చేస్తామని తెలియజేశారు. కంటి ఆపరేషన్, మోకాలు నొప్పి ఆపరేషన్ సర్జరీలు చేయించుకున్న వారితో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు మహేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, ఏ ఆర్ సాదు యాదవ్, ఆకుల ప్రేమ్ కుమార్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, సాల్మన్ రాజ్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కల్చరల్ సెంటర్ భవనాన్ని ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సెంట్రల్ పార్క్ ఫేస్1 కాలనీలో కల్చ రల్ సెంటర్ భవనాన్ని ఆది వారం పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ పార్క్ ఫేస్ 1 కాలనీలో కల్చరల్ సెంటర్ భవనాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో తీర్చిద్దిడడం జరిగిందని, నేటితో కాలనీ వాసులకు అందుబాటులోకి రావడం జరిగిందని తెలిపారు. ఈ కల్చరల్ సెంటర్ లో చిన్న చిన్న సమావేశాలు, సభలు, ఫంక్షన్ లు నిర్వహించుకునేందుకు వీలుగా కల్చరల్ సెంటర్ ను నిర్మించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సమా జంలో పెరుగుతున్న మానసిక ఒత్తిళ్లు, యాంత్రిక జీవనానికి పరిష్కారం చూపిం చేవి ఇలాంటి కల్చరల్ సెంటర్స్ అంటూ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సెంట్రల్ పార్క్ ఫేస్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామ కృష్ణ, జనరల్ సెక్రటరీ వీ ధనుంజయ, వైస్ ప్రెసిడెంట్ హరికృష్ణ, ట్రెజరర్ సంతోష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మురళీధర్ డీఎల్ఎస్ఎన్ ప్రసాద్ రావు, టీ చంద్రశేఖర్, సతీష్ కుమార్, శ్రీధర్ రెడ్డి మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, మల్లేష్, పవన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక అభివృద్ధిని అడ్డుకుంటున్న అక్రమార్కులను అరికట్టాలి : రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** స్మశానవాటిక అభివృద్ధిని అడ్డుకుంటున్న అక్రమా ర్కులను అరికట్టాలని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ సంబంధిత అధికారులను కోరారు. ఆదివారం హఫీజ్ పేట్ డివిజన్, మదీనా గూడ గ్రామంలోని స్మశానవాటిక వద్ద గ్రామస్తులు గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి షెట్టర్స్ నిర్మించి వచ్చిన అద్దెలతో స్మశానవాటిక, దేవాలయాల నిర్వహణ నిమిత్తం వాడుతుండగా అక్రమ నిర్మాణాలను చేస్తున్నారని కావాలని అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారని గ్రామస్తులు బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ కు తెలియజేసారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ బీజేపీ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ ఇతర నాయకులతో కలసి వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామస్తులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. గత కొన్ని ఏళ్లుగా ఇక్కడ నిర్మించిన షెట్టర్స్ అద్దెకు ఇవ్వగా వచ్చినా ఆదాయంతో స్మశానవాటిక, గ్రామ పరిధిలోని చిన్న దేవాలయాల నిర్వహణ నిమిత్తం వాడుతున్నారని, ఎవరో ఒకరు స్వలాభం కోసం కావాలని అధికారులకు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేశారని, అధికారులు కూడా సరైన సమాచారం లేక గ్రామస్తులను ఇబ్బందిపెడుతున్నారని అన్నారు. నాయకులు , కార్యకర్తలుతో స్వయంగా వచ్చి పరిశీలించామని, కానీ గ్రామంలో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టలేదని ఇదే విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామస్తులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితేందర్, సురేష్, శ్రీనివాస్ యాదవ్, రమేష్, శివ, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వలస కార్మికులకు కరువైన సామాజిక భద్రత



**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం):** కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో వలస కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతుంది. శ్రమను దోచుకుంటున్నారు పట్టించుకోని కార్మిక అధికారులు అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఆరోపించారు. ప్రభుత్వం చొరవ తీసుకొని రైస్ మిల్లు. ఇటుకబట్టి యాజమాన్యాలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లులో. ఇటుకబట్టిలో వలస కార్మికులను అతి తక్కువ రేటుకు తీసుకొని వచ్చి రాత్రి .పగలు పనిచేయించు కుంటూ, వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా కనీస భద్రత కల్పించకుండా రాత్రి. పగలు పనిచేయించుకుంటూ, వాళ్ళ శ్రమను దోపిడీ దోచుకుంటున్నారని మండిపడ్డారు. వలస కార్మికులను ఇటుకబట్టి కార్మికులను ట్రాక్టరులపై.లారీల పైన మార్కెట్ కు నిత్యవసరాల కోసం తరలిస్తూ సందర్భంలో ఒక్క ట్రాక్టర్లో 60. 70 మందిని తరలించి నిత్యవసరాలు సరుకులను తీసుకొని వచ్చే సమయంలో ట్రాక్టర్. లారీలలో ప్రమాదాలకు కార్మికులు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఏ అధికారి కూడా ఈ సంఘటనపై విచారణ చేపట్టకపోవడం దారుణమని ఆర్పిఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు. వెంటనే విచారణ జరిపించి ప్రభుత్వం చర్య తీసుకొని ఇలాంటి సంఘటనలు జరగకుండా యజమానులపై నిఘా ఏర్పాటు, చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యం

**కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి**

**అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ప్రణవ్**



**జమ్మికుంట, డిసెంబర్ 14 (నినాదం):** గ్రామాల్లో ఉన్న సమస్యలను ఒక్కఒక్కటిగా పరిష్కరిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందజేస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున ఇల్లందకుంట మండల పరిధిలోని మల్లనపల్లి, రాచపల్లి, వంతడుపుల, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు డప్పు, చప్పుళ్ళతో, మంగళహారతులతో,బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు.అనంతరం వోడితల ప్రణవ్ మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ప్రధానంగా,పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ ముందుకు వెళ్తున్నామని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బల పరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఓటేస్తే గ్రామాల అభివృద్ధికి నిధులు వరదలా వస్తాయని,ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయడం తప్ప ఏం చేయడంలేదని, అధికారంలో ఉన్నప్పుడు కౌశిక్ రెడ్డి గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తి చేయలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో ఉన్న సమస్యలను, అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని దీని బట్టి పని చేసే వారు ఎవరో మాయమాటలు చెప్పే వారెవరో అర్థం అవుతుందని అన్నారు.ఓడినా,గెలిచినా ప్రజల పట్ల ఉంటామని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మీకు సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో రెండో విడత పోలింగ్

**వివిధ గ్రామాల్లో పోలింగ్ ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం):** రెండవ విడత గ్రామపం చాయతీ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత వాతా వరణంలో సజావుగా నిర్వహిం చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. తిమ్మాపూర్ మండలం తిమ్మాపూర్ పంచాయతీ పరిధిలోని జోగయ్య పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, రామకృష్ణ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. చిగురు మామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, గన్నేరువరం మండలం గుండ్లపల్లి లోని శ్రీ రామకృష్ణ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆయా కేంద్రాల్లో అప్పటివరకు నమోదైన పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ల సంఖ్య పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. క్యూలైన్లు పోలింగ్ కేంద్రాలలోనికి కాకుండా, కేంద్రం బయటే ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ గురించి బిఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తపరచాలని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు.

# కాంగ్రెస్ హామీలు ప్రజలకు శాపాలు

**రెండు సంవత్సరాల పాలనలో అభివృద్ధి శూన్యం**

**ప్రజల ఓటు దెబ్బతో కాంగ్రెస్ బుద్ధి చెప్పాలి**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, డిసెంబర్ 14 (నినాదం):** ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు శాపాలుగా మారాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురా బాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని గ్రామపం చాయతీ ఎన్నికల ప్రచా రంలో భాగంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి వసు ళ్ళకు పాల్పడుతూ రాష్ట్ర అభివృ ద్ధిని దయనీయంగా మార్చిందని అన్నారు. గడిచిన రెండు సంవ త్సరాల లో అభివృద్ధి తిరోగమనం దిశగా మారింది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి రైతులకు కనీసం యూరియా బస్తా కూడా అందించకుండా ఇబ్బందులకు గురి చేశాయి అన్నారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ముఖ్యంగా రైతులు రాజు చేసి చూపించాడని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత రైతులను నడిరో డ్డున నిలబెట్టిన ఘనత కూడా కాంగ్రెస్కే దక్కుతుందన్నారు. ఒక వైపు రాష్ట్రంలో పాఠశాల చిన్నారులు అస్వస్థులకు గురి అయితే విద్యాశాఖ తన దగ్గర పెట్టుకున్న ముఖ్యమంత్రి మాత్రం వందల కోట్లు పెట్టి ఆటలు ఆడుకుంటు న్నాడని ఎద్దేవ చేశారు. రాష్ట్ర ప్రజ లందరూ కాంగ్రెస్కు ఓటు ఎందు కు వేశామని ఇప్పుడు బాధపడుతు న్నారని పూర్తి చేశారు. కెసిఆర్ తెలంగాణ ప్రజలకు ముందుగానే చెప్పాడని మోసపోతే గోసపడతా మని చెప్పింది ఈరోజు అక్షర సత్యమైందని అన్నారు. మొదటి విడతలు కాంగ్రెస్కు ప్రజలు తమ ఓటుతో చాలా బాగా బుద్ధి చెప్పారని, రెండో విడతలో కూడా అలాగే బుద్ధి చెబుతారని, రానున్న మూడో విడుదల కూడా ప్రజలు తమ ఓటుతో కాంగ్రెస్ ప్రభుత్వా నికి బుద్ధి చెప్పాలన్నారు.

### అందుబాటులో ఉంటా..
# ఆశీర్వదించండి
**-బండమీది కవిత గోపి**



**వెల్టూర్, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** అన్ని వర్గాల ప్రజలకు అందుబా టులో ఉండి గ్రామ అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తా నని గ్రామ సర్పంచ్ అభ్యర్థి బండ మీది కవిత గోపి పేర్కొన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో భా గంగా వెల్టూర్ గ్రామ సర్పం చ్ అభ్యర్థిగా బండ మీది కవిత గోపి వారి అదృష్టాన్ని పరీక్షించుకోమన్నారు.ఈ సందర్భంగా గ్రామం లోని వాడవాడలా తిరుగుతూ బండమీది కవిత గోపి వారి ప్రచారాన్ని వేగవంతం చేశారు. గ్రామంలో పేరుకుపోయిన సమస్యలన్నిటిని తీరుస్తా మని,ఉంగరం గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.అందరీ సహకారంతో ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నామణి గోపి తెలిపారు.

### తాత బాగున్నావా..
# ప్రణవ్ ఆత్మీయ పలకరింపు



**జమ్మికుంట, డిసెంబర్ 14 (నినాదం) :** సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఇల్లంతకుంట మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రణవ్ ను చూడడానికి వచ్చిన ఒక వృద్ధుడిని ప్రాణం ఆప్యాయంగా తాత బాగున్నావా అని పలకరించగా సంతోషంతో ఆ తాత ప్రణవును ఆశీర్వదించి బాగున్న బిడ్డ అంటూ ఆప్యాయంగా పలకరించడం కనిపించింది. నాయకుడు అంటే ఇలా ఉండాలి అని స్థానికులు ప్రణవ్ బాబును కొనియాడారు. ప్రచారమే కాదు మనిషికి పలకరింపులు కూడా అవసరమే అని ఆప్యాయతతో పలకరిస్తే ఎవరైనా స్పందిస్తారు అనేదానికి ఇదే నిదర్శనం. ప్రచారంలో భాగంగా ప్రణవ్ ఎక్కడికి వెళ్ళినా అక్కడి మహిళలు ఆప్యాయతతో ఆయనను మంగళహారతులతో స్వాగతం పలకడం కనిపించింది. యువ నేత ప్రచారంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో నేతల్లో నూతన ఉత్సాహం కనబడింది.

# రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు
**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం):** నగరం నడిబొడ్డున టవర్ సర్కిల్ దగ్గరి ప్రధాన కూడలి గతంలో అల్గా చౌరస్తాగా పిలువ బడుతుండేది.రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసిన తరువాత రాజీవ్ చౌక్ గా మారింది. గత ప్రభుత్వంలో నగరంలో జరిగిన స్మార్ట్ సిటీ పనులలో రాజీవ్ చౌక్ ను సుందరీకరణ చేయకుండా వదిలి పెట్టడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సిటీ కాంగ్రెస్ అధ్య క్షుడుగా ఉన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించి సుందరీకరణతో పాటు రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు కు సుడా నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు.అందులో భాగంగా ఆదివారం మున్సిపల్ అధికారులు పాత రాజీవ్ గాంధీ విగ్రహం తొలగించడం జరిగింది.

# బిజెపిలోకి బిఆర్ఎస్ నాయకుల వలసలు



**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం):** మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుండి గెలిచిన ఫకీర్ పేట్ గ్రామ ఉప సర్పంచ్ ఆడప పద్మ-రాజ్ కుమార్ మాజీ బిఆర్ఎస్ యూత్ లీడర్,ఫకీర్ పేట్ 6వ వార్డ్ మెంబర్ మోదుంపెల్లి రాజలింగం బిఆర్ఎస్ కార్యకర్త, 5వ వార్డ్ మెంబర్ మోదుంపెల్లి మహేష్-రేణుక లని భారతీయ జనతా పార్టీ లోకి కండువా కప్పి ఆహ్వానించిన కరీంనగర్ మాజీ మేయర్ బిజెపి నాయకులు యాదగిరి సునీల్ రావు, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు భస సత్యనారాయణ రావు, బిజెపి పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్‌కు అపూర్వ స్పందన




**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం):** గణితం ద్వారా విద్యార్థులకు మేధస్సు పెరుగుతుందని మరియు ప్రతిభకు వన్నె తెస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాల పల్లి లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన టువంటి అల్ఫోర్స్ మాథ్స్ ఒలంపి యాడ్ - 2025 టెస్ట్ నిర్వహణ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టువంటి శ్రీనివాస రామాను జన్ చిత్రపటానికి ఘనంగా పుష్పాం జలి ఘటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీనివాస రామాను జన్ భారతదేశ గర్వించదగ్గ గణిత శాస్త్రవేత్తని వారు చేసిన సేవలు చిరస్మరణీయంవని, చారిత్రాత్మకమని కొనియాడారు. చిన్నతనం నుండే గణిత శాస్త్రంలో మక్కువ పెంచుకొని అద్భుతాలు సృష్టించినటువంటి గొప్ప శాస్త్రవేత్త శ్రీనివాస రామాను జన్‌ని కొనియాడారు. విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని, వారు కనుగొన్నటువంటి పలు గణితంశాలను సమగ్రంగా విశ్లేషిం చాలని పెద్ద పోటీ పరీక్షలలో ఘన విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల ఆరంభం నాటి నుండి శ్రీనివాస రామానుజన్ జ్ఞాపకార్థమై జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్క రించుకొని ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా చక్కటి ప్రణాళికలతో తెలం గాణ వ్యాప్తంగా 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిం చడం జరిగినదని చెప్పారు.ఈ క్రమంలో నిర్వహించి నటువంటి ఈ పరీక్షకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18,450 విద్యా ర్థులు హాజరైనారని చెప్పారు. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరి చిన విద్యార్థులకు బహుమతులు ఉంటాయని మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థు లకు 5000, 3000 ,2000 నగదు బహుమతులను ఇవ్వడంతో పాటు ప్రశంస పత్రాలను అతిథుల చేతుల మీదుగా ఈనెల 22వ తేదీన కరీంనగర్ లో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో అతిథుల చే తుల మీదుగా బహుమతులు ప్రధా నం చేయడం జరుగుతుందని చెప్పా రు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ లోని వివిధ ప్రాంతాల నుండి వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతాం
**-చేరాల వంశీ బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు**



**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బీసీల హక్కుల కోసం అమరుడైన సాయి ఈశ్వర చారి కుటుంబానికి న్యాయం చేయాలని,రానున్న పార్లమెంట్ సమావేశంలో బీసీ బిల్లును ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్లో చేర్చాలని,విడుదల చేసే ఉద్యోగ నోటిఫికేషన్లలో బీసీ 42 శాతం రిజర్వేషన్ల ప్రకారమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ, అధ్యక్షతన వివిధవిద్యార్థి సంఘ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించటం జరిగింది.సమావేశం అనంతరం బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చేరాల వంశీ మీడియాతో మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం సాయి ఈశ్వర చారి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,వారి కుటుంబ సభ్యులకు 2 కోట్ల రూపాయలు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు.అంతే కాకుండా రానున్న పార్లమెంట్ శీతకాల సమావేశంలో కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లుని ప్రవేశపెట్టి,రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును చేర్చాలని,ఆది జరగని పక్షంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో ప్రవేట్ బిల్లుగా బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టాలని,అదే విధంగా ప్రభుత్వం విడుదల చేసే ఉద్యోగ నోటిఫికేషన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రకారమే విడుదల చేయాలని లేని పక్షంలో బీసీ ఏమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు రాజీనామా చేసి బీసీ ఉద్యమంలోకి రావాలని తెలిపారు,అదే విధంగా రెక్కాడితే డొక్కాడని పిల్లలు రీయింబర్స్మెంట్స్ పై చదువుతారని వారిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీవీయూవి,టీవీఎస్,టిఎస్పీ,బీసీ విద్యార్థి సంఘం, టీపీవీఎస్,బీసీ ఎఎస్ఆఫ్ సంఘలకు సంబంధించిన విద్యార్థి నాయకులు అన్వేష్,విష్ణు,రవి వర్మ,స్వామి,రాజు,నరేష్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడిని పరామర్శించిన ఈటల రాజేందర్




**జమ్మికుంట, డిసెంబర్ 14 (నినాదం):** జమ్మికుంట పట్టణానికి చెం దిన వి6 వెలుగు రిపోర్టర్ కొలగాని రాజేందర్ మాతృమూర్తి కొలగాని రాధమ్మ ఇటీ వల అకాల మృత్యు వాత పడ్డారు. ఈ విష యం తెలుసుకున్న మాజీ మంత్రి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆదివారం రాజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి రాధమ్మ చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని ఆ కుటుంబానికి అండగా ఉంటానని పేర్కొన్నారు. మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, కొమ్ము అశోక్, నసీరుద్దీన్ నాయకులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ సర్పంచ్ అభ్యర్థి
# జ్యోతి-మహేందర్ రెడ్డి



**జమ్మికుంట, డిసెంబర్ 13 (నినాదం):** మూడవ విడత ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది కాంగ్రెస్ పార్టీలో చేరికలు వరదలా కొనసాగుతున్నాయి.తాజాగా హుజూరాబాద్ మండల పరిధిలోని ధర్మరాజ్ పల్లి బీజేపీ సర్పంచ్ అభ్యర్థి చిదురాల జ్యోతి-మహేందర్ రెడ్డి బీజేపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.దీంతో పాటు బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు కూడా ఆ పార్టీలకు గుడ్ బై చెప్పారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్. హుజూ రాబాద్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రజల్లోకి దూసుకెళ్తుందని,రాబోయే 3వ విడత ఎన్నికల్లో విజ య బావుటా ఎగురవేసి అత్యధిక స్థానాలు గెలవాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్,తిరుపతి, రమేష్,కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్‌గా పెంచాల కిషన్ రావు విజయం



**కరీంనగర్, డిసెంబర్ 14(నినాదం)** రెండవ విడుత సర్పంచ్ ఎన్నికల లో మానకొండూర్ మండలం. వెల్ది గ్రామ సర్పంచ్ గా పెంచాల కిషన్ రావు గెలుపొందినారు. గ్రామం లో మంచి పేరు పట్టువున్న,కిషన్ రావు నామినేషన్ వేసినప్పుడటి నుండి గెలుస్తాడు అనే నానుడు వున్నది, అదే నిజం అయింది ఆదివారం రోజున జరిగిన ఎన్నికల లో మంచి విజయం సాధించారు. తమ సమీప అభ్యర్థి పై 450 ఓట్ల భారీ మెజారిటీ తో విజయం సాధించిన కిషన్ రావు ను పలువురు అభినందించారు. అంబేద్కర్ స్టేడియంలో వాకింగ్ చేసే కిషన్ రావు సర్పంచ్ గా విజయం సాధించడం తో బిఆర్ అంబేద్కర్ అసోసియేషన్, వాకర్ ఇంటర్నేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు. వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నం శ్రీనివాస్, కార్యదర్శి, కేంసారపు తిరుపతి, శ్రీనివాస్ గౌడ్, వాకర్ ఇంటర్నషనల్ గవర్నర్ సుధాకర్ రావు, కార్యదర్శి, రవీందర్, ఎలక్ట్ గవర్నర్ గుడిపాటి రమణ రెడ్డి,పోలీస్ సత్తన్న, చాడ రవీందర్ రెడ్డి, వేల్పుల వెంకటేష్, దాసరి అశోక్, బంధవరపు సుమన్, రేకెందర్ సంపత్,సిరి శంకర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

### నృత్య ప్రదర్శనలో
# ప్రసంగి డ్యాన్స్ విద్యార్థుల ప్రతిభ అదుర్స్



**జమ్మికుంట, డిసెంబర్ 14 (నినాదం):** టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ నేత సీనియర్ పాత్రికే యుడు ఎం.డి. మునీర్ జ్ఞాపకార్థంగా నిర్వహించిన "బాలప్రతిభకళోత్సవ్-2025" రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల్లో జమ్మికుంట ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్ విద్యార్థులు పలు విభాగాలలో అద్భుత విజయాలు సాధిం చారు. వెస్ట్రన్ జూనియర్ సోలో విభాగంలో ప్రథమ బహుమతి సుదీక్ష, ద్వితీయ బహుమతి లాస్య, తృతీయ బహుమతి శ్రీనిధి సాధించారు.జూనియర్ ఫోక్ సోలో విభాగంలో అవిక ద్వితీయ బహుమతి, జూనియర్ ఫోక్ డ్యూయెట్ డాన్స్ విభాగం లో ప్రకృతి రసజ్ఞ ప్రథమ బహుమతి, జూనియర్ గ్రూప్ డాన్స్ విభాగం లో లియా ప్రసంగి, ప్రకృతి, రసగ్న, సుధీక్ష, లాస్య లతో కూడిన టీమ్ అద్భుత ప్రదర్శన చేసి అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శన బహుమతి గెలుచుకుంది. అకాడమీ డైరెక్టర్ సునార్కర్ రాంబాబు విద్యార్థులను అభినందిస్తూ, సాంస్కృతిక రంగంలో మరింత ముందుకు సాగాలని సూచించారు. ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్ ప్రొప్రై టర్ ఎన్. శ్రీలత, డాన్స్ మాస్టర్లు ప్రసంగి , కే. రాజేష్ విజేతలను అభినందించారు. మన జమ్మికుంట ప్రాంతం రాష్ట్రస్థాయి పోటీ ల్లో విజయాలను సాధించడం గర్వకా రణం" అని ప్రొప్రైటర్ ఎన్. శ్రీలత తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి

**ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**

**గంగారపు సుమలత రఘుబాబు**





**జమ్మికుంట, డిసెంబర్ 13 (నినాదం)**మడిపల్లి గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగారపు సుమలత రఘుబాబు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని మడిపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల సదానందం గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేరెళ్ల సదా నందం గౌడ్ మాట్లాడుతూ, మడిపల్లి గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగారపు సుమలత రఘుబాబు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శాంతినగర్, ఎస్టీ కాలనీలలో గంగారపు సుమలత రఘు బాబుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం పథకం, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు సౌకర్యం, షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లతోపాటు,బీసీ కుల గణన, రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు గురుకులాలలో ఉచిత విద్యతో పాటు స్కాలర్షిప్ సౌకర్యం కల్పిం చారని తెలిపారు. ఉన్నత చదువులు చదివి విద్యా వంతురాలు అయిన గంగారపు సుమలత రఘుబాబు ను మడిపల్లి గ్రామ సర్పంచ్ గా బరిలో ఉన్నారని వారికి కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మడిపల్లి గ్రామాన్ని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబుల సహకారంతో అర్హులైన అందరికీ ఇంది రమ్మ ఇండ్లు, వృద్ధులకు, వితంతువులకు వికలాం గుల కు పెన్షన్లు డ్రైనేజీ కాలువల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మా ణం, వీధి దీపాల సౌకర్యం, భూలక్ష్మి మహాలక్ష్మి ప్రతిష్టా పన, శివాలయం నిర్మాణం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన మడిపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకులు తొర్నె సంతోష్, ఒగ్గు కుమార స్వామి, అప్పల రవి, అంబాల రాజు, రమేష్ పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పర్యటన



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 14(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే .రామకృష్ణారావు ఆదివారం నాగార్జునసాగర్‌లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలలో పాల్గొనే నిమిత్తం నాగార్జున సాగర్ వెళుతూ మార్గ మధ్యంలో నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చారు.నల్గొండకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావుకు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధరణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కోర్రా లక్ష్మి ,రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ మరియు ఎండి ,ఐ ఏ ఎస్ అధికారి భవేష్ మిశ్రా,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,పలువురు జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. గతంలో తాను నల్గొండ జిల్లాలో జాయింట్ కలెక్టర్ గా పనిచేసిన రోజులను ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు .నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి ,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, తదితరులు ఉన్నారు.

## ఏకగ్రీవ సర్పంచ్‌కు ఘన సన్మానం



**మల్హర్, డిసెంబర్ 14 (నినాదం):** ధన్వాడ గ్రామంలో ఆదివారం చిన్నతుండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్ గా గడ్డం క్రాంతి, ఏకగ్రీవం అయినా సందర్భాల్లో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి, మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్, కాటారం ఎక్స్ ఎంపీపీ పంతకారి సమ్మయ్య, రమేష్ రెడ్డి, సర్పంచ్ గడ్డం క్రాంతి,కి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తాడిచెర్ల సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి తాండ్ర మల్లేష్



**మల్హర్, డిసెంబర్ 14 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం అభివృద్ధి చేస్త ఆశీర్వదించండి. తాడిచెర్ల గ్రామానికి చెందిన తాండ్ర మల్లేష్ , పేద కుటుంబలో పుట్టిన వ్యకిగా అందరి ప్రజల అభిమానాలు పొందిన వ్యక్తిగా మంచి ఆదరణ పొందరూ గ్రామంలో సర్పంచ్‌గా గెలిపించండి గ్రామంలో ఉన్న అన్ని సమస్యలకు పరిష్కరిస్తా మరియు అభివృద్ధి చేస్తా అని మాట ఇస్తున్నాను నిరుపేద బిడ్డ నైనా నన్ను ఆశీర్వదించి, బ్యాట్ గుర్తుకు ఓటు వేసి బారి మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను వేడుకుంటున్నాను.

## కాంగ్రెస్ పార్టీ మల్లారం సర్పంచ్ అభ్యర్థిగా మేకల రాజయ్య



**మల్హర్, డిసెంబర్ 14 (నినాదం):** అభివృద్ధి చేస్త ఆశీర్వదించండి మల్లారం గ్రామానికి చెందిన మేకల రాజయ్య, పేద కుటుంబలో పుట్టిన వ్యక్తిగా అందరి అభిమానాలు పొందిన వ్యక్తిగా మంచి ఆదరణ పొందరూ గ్రామంలో సర్పంచ్‌గా గెలిపించండి గ్రామంలో ఉన్న అన్ని సమస్యలకు పరిష్కరిస్తా మరియు అభివృద్ధి చేస్తా అని మాట ఇస్తున్నాను నిరుపేద బిడ్డనైనా నన్ను ఆశీర్వదించి, బ్యాట్ గుర్తుకు ఓటు వేసి బారి మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను వేడుకుంటున్నాను.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి, కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**పోలింగ్ కేంద్రాల ఆకస్మిక తనిఖీ**

**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 14(నినాదం):** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మితో కలిసి మిర్యాలగూడ డివిజన్లోని దామరచర్ల మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లతో ముఖాముఖి మాట్లాడడమే కాకుండా, ఓటు వేసేందుకు గుర్తింపుగా తీసుకువచ్చిన గుర్తింపుకార్డుల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణలోని ఒక పోలింగ్



బూతులో పోలింగ్ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ పరిమితికి మించి ఓటర్లు పోలింగ్ కేంద్రంలో ఉండడం పట్ల ప్రిసైడింగ్ అధికారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు ప్రిసైడింగ్ అధికారి, స్కూల్ అసిస్టెంట్ సంధ్య కు షోకాజ్ నోటీస్ జారిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రతిరోజూ టేలికాన్ఫరెన్సుతో పాటు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి తెలియజేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహిం చాలని ఆర్ఓలు అత్యవసరమై బయటికి వెళ్ళవలసి వస్తే తప్పనిసరిగా ఒక గజిటెడ్ ఆఫీసర్‌కు స్టాచ్యూటరీ మెటీరియల్ అప్పగించి వెళ్ళాలని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుండి పోలైన బాలెట్స్‌తో పాటు, ఎన్నికల సామాగ్రి వచ్చిన తర్వాత దగ్గరలోని ఎస్టిఓలో భద్రపరిచే బాధ్యత ఎంపీడీవోదని అన్నారు. అంతకుముందు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు ఎన్నికల పరిశీలకురాలు,జిల్లా కలెక్టర్లకు వివరించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ తో పాటు, డిపీఓ వెంకయ్య ,దామరచర్ల ప్రత్యేక అధికారి, డిసిఓ పత్యా నాయక్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ ,తదితరులు ఉన్నారు .

## రెండో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

**జిల్లా ఎన్నికల అథారిటీ కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 14 (నినాదం):** ఆదివారం వనపర్తి జిల్లాలో రెండవ విడత పోలింగ్ జరిగిన వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత, మదనపూర్ మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ తీరును కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, సాధారణ ఎన్నికల పరిశీలకులు మల్లయ్య భట్టు, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్‌తో కలిసి పర్యవేక్షించారు.జిల్లా కలెక్టర్ కంట్రోల్ రూమ్ నుండి మాత్రమే కాకుండా వనపర్తి మండలం నాచహల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం, పెద్దగూడెం గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుచున్న ప్రక్రియను పరిశీలించారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ భద్రతలు కట్టుదిట్టం చేశారు. నాచహల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడిన కలెక్టర్ ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు పోలింగ్



కేంద్రాల గేట్లు మూసి క్యూ లైన్లలో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన శాంతిభద్రతలు అమలు చేసినట్లు తెలిపారు. రెండో విడతలో పోలింగ్ జరిగిన వనపర్తి, కొత్తకోట, మదనాపూర్, ఆత్మకూరు, అమరచింత మండలాల్లో మొత్తం కలిపి 1,03,406 ఓట్లు పోల్ కాగా, 87.0% వోటింగ్ పర్సంటేజీ నమోదయింది. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి

**బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుంకు రాము**



**మల్హర్, డిసెంబర్ 14 (నినాదం):** గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తా ఒక్కసారి అవకాశమిచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ బలపరిచిన మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సుంకు రాము, ప్రజలను కోరారు. ఆదివారం మల్లారం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని సుంకు రాము మాట్లాడుతూ లేడీస్ పర్సు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. తాను గెలిస్తే గ్రామ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తారని అన్నారు. రోడ్డు నిర్మాణం మురికి కాలువల నిర్మాణం లాంటి ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎక్కడుంది అన్న వాళ్లకు..

# మొన్నటి ఫలితాలు చెంపపెట్టు

**బీఆర్ఎస్ ప్రజల గుండెల్లో ఉంది**

**రైతుబంధు కేసీఆర్ మానసపుత్రిక**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 14 (నినాదం):** బీఆర్ఎస్ ఎక్కడ ఉంది అన్న వాళ్లకు మొన్నటి ఫలితాలు చెంపపెట్టు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మూడవ విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా యాపర్ల, గుమ్మడం, బూడిదపాడు, బనియాది పురం గ్రామాల బీఆర్ఎస్ సర్పంచు అభ్యర్థులు వెంకట్ రెడ్డి, నాగేష్, గూడెం రవి, విజయ్ గౌడ్ ల తరపున నిరంజన్ రెడ్డి విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ ప్రజా సంక్షేమం పక్కన పెట్టి ప్రభుత్వ సొమ్ముతో జల్సాలు చేస్తున్న ముఖ్యమంత్రికి మొదటి విడత ఎన్నికల్లో బుద్ధి చెప్పిన తీరు మారలేదని విమర్శించారు. ఒక్కపూట ఫుట్ బాల్ ఆడడానికి రూ.5కోట్లతో స్టేడియం, రూ.500కోట్లతో లియోన్ మెస్సి నీ పిలిపించి ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆయన





దుయ్యబట్టారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి చేయలేదని, సంక్షేమ పథకాలకు కత్తెర వేశారని, రైతు బంధు రెండు సార్లు ఎగ్గొట్టారు యాసంగి రైతు బంధుకు దిక్కులేదని విమర్శించారు. అడగకముందే రైతులకు రైతు భరోసా, రైతు రుణ మాఫీ, రైతు బీమా, 24గంటల కరెంట్, సకాలంలో యూరియా ఇచ్చి రైతులను రాజులను చేస్తే రేవంత్ రెడ్డి రైతులను రోడ్ల పాలు చేశారని అన్నారు.ఓట్లు దండుకోవడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను మహిళకు రూ.2500, వృద్ధులకు రూ.4000, వికలాంగులకు రూ.6000,తులం బంగారం, కేసిఆర్ కిట్టు, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు ఏమైనాయని నిలదీయాలని పిలుపునిచ్చారు.మీరు వేసే ప్రతి ఓటు కెసిఆర్‌కు అండగా నిలుస్తుందని అన్నారు. గ్రామాలను కెసిఆర్ పరిశుభ్రత, పచ్చదనం, వైకుంఠదాముల కోసం నిధులు కేటాయించి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్, కార్మికులను నియమించి గ్రామ పంచాయతీలను బలోపేతం చేస్తే కాంగ్రెస్ గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసిందని ఘాటుగా విమర్శించారు. కెసిఆర్ సుపరిపాలన మళ్ళీ రావాలంటే బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని నిరంజన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి అరాచక శక్తుల చేతుల్లో గోపాలపురం

**బుడ్డర్ ఖాన్ బెదిరింపులకు భయపడొద్దు**

**మిద్దె అశోక్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి**

**కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాతపెట్టండి**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 14 (నినాదం) :** అవినీతి అరాచక శక్తుల చేతుల్లో గోపులాపురం గ్రామం ఉందని, బుడ్డరా?న్ బెదిరింపులకు భయపడద్దని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మూడవ విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా పానగల్ మండలం గోపాలపురం గ్రామంలో ఆదివారం కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తో కలసి నిరంజన్ రెడ్డి విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, 6గ్యారంటీలు ఇచ్చి ఒక్కటంటే ఒక్కటి అమలు చేయకుండా ఓట్లు అడగడానికి నైతిక హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు.ఓట్లు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను రైతు భరోసా, రైతు రుణ మాఫీ, రైతు బీమా, ధాన్యానికి బోనస్, మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4000, వికలాంగులకు రూ.6000,తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా బరోసా, విద్యార్థినులకు స్కూటీలు,ఆటో కార్మికులకు రూ.12000, కెసిఆర్ కిట్టు ఏమయ్యాయని నిలదీయాలని



కోరారు.గ్రామాన్ని కొన్ని ఏండ్లుగా పెత్తనం చేస్తూ అవినీతికి పాల్పడుతున్న వారిని ఓడించి కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు.యువకుడు మిద్దె అశోక్ ను గెలిపిస్తే నేను హర్షవర్ధన్ రెడ్డి అండగా ఉండి అభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రామన్న గట్టు రిజర్వాయర్ సాధించి గోపులా పూర్ ను సస్యశామలం చేస్తామని అన్నారు. మిద్దె అశోక్ ను గెలిపిస్తే మీ గ్రామాన్ని ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ ఎంపిపి శ్రీధర్ రెడ్డి, జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, మండల కన్వీనర్ వీరసాగర్, మిద్దె కృష్ణ, మాజీ సర్పంచ్ చందు నాయక్ పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి సమక్షంలో యువ నాయకులు గ్రామ అభివృద్ధికి నడుంకట్టిన కిషోర్ శెట్టి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## ప్రతిపక్షాల అభ్యర్థులు గెలిస్తే మెడబట్టి బయటకి గెంటేస్తాం

**అసలోళ్ళను ఇంటికి పంపాం.. ఇంకా కొసరోళ్ళు ఉన్నారు**

**ఇంకా మూడేళ్లు మేమే ఉంటాం.. గెలిచినోళ్ళు నా దగ్గరికే రావాలి**

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలతో అయోమయంలో జనం**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 14 (నినాదం):** వనపర్తి నియోజకవర్గంలో ప్రతిపక్షాలు బలపరిచిన అభ్యర్థులు గెలిచి నా దగ్గరికి వస్తే మెడబట్టి గేటు బయటకి దొబ్బేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. వనపర్తి నియోజకవర్గంలో మొదటి, రెండవ విడత జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఏ గ్రామానికి వెళ్లిన ఆయన చేసిన ప్రసంగం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్, బిజెపి, ఇతర పార్టీలు బలపరిచిన అభ్యర్థులను పంచాయతీ ఎన్నికల్లో గెలిపించవద్దని, వారు గెలిస్తే ఎటువంటి అభివృద్ధి జరగదు.. నిధులు ఇవ్వనని ఎమ్మెల్యే బహిరంగంగా చెప్పారు. వారు గెలిచి ఎమ్మెల్యే మేఘారెడ్డి దగ్గరికే రావాలని.. గల్లీలో రోడ్లు, డ్రైన్లు, రేషన్ కార్డులు ఏసమస్య ఉన్న లెటర్ తీసుకొని నన్ను కలవాల్సిందేనని చెప్పారు. ప్రతిపక్షాలు బలపరిచిన అభ్యర్థులు గెలిచి నా దగ్గరికి వస్తే గేట్లు తెరవమని, మెడపట్టి బయటికి దొబ్బుతామని బహిరంగ సభల్లో చెప్పడంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురయ్యారు. సర్పంచ్ అభ్యర్థులను, వార్డు అభ్యర్థులను ఎమ్మెల్యే మేఘారెడ్డి వాడు.. వీడు అనే పదం వాడడం కూడా పలు విమర్శలకు దారితీసింది. ఇంకా మూడు సంవత్సరాలు ఎమ్మెల్యేగా మేఘారెడ్డి ఉంటాడని, ఎంపీగా మల్లురవి ఉంటాడని, పాలమూరు బిడ్డ సీఎం రేవంత్ రెడ్డి ఉంటాడని చెప్పుకొచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అసలోళ్ళను ఇంటికి పంపామని... కోసరోళ్ళు మిగిలి ఉన్నారని.. వారి పని పడదామని పరోక్షంగా బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థులు ఇంటిముందు వాడు, ఇంటేనక వాడు, బావ, బామ్మర్ది అని ఓట్లు వేస్తే అభివృద్ధి జరగదని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. గాడిదకు గడ్డి వేసి ఆవుకు పాలు పిండితే వస్తాయా అని బహిరంగ సభలో ప్రజలను ప్రశ్నించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మేఘారెడ్డికి ప్రజలందరూ ఓట్లు వేస్తేనే ఎమ్మెల్యేగా గెలిచాడని, కానీ నేడు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించండని కోరడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లో ఒక్క పార్టీకే చెందినవారు ఉన్నారా మిగతా పార్టీల వాళ్లు లేరా అని ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులుగా ఎంతమంది నిలబడ్డ



గెలిచేది ఒకరు మాత్రమేనని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు, వార్డు సభ్యులను మాత్రమే గెలిపించాలని, మిగతా వారిని గెలిపించొద్దని ఆదేశాలు ఏమైనా ఉన్నాయా అనే చర్చ ప్రజల్లో రేతేకిస్తుంది. రెండు విడతల గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి చేసిన ప్రసంగం నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది. గతంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలిచిన అధికార పార్టీలు అందర్నీ కలుపుకొని గ్రామాలను అభివృద్ధి చేశారని, ప్రతిపక్ష పార్టీలు బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే చేయమనే నిబంధనలు గతంలో లేవని చర్చ జరుగుతుంది. కొన్ని బహిరంగ సభల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించకుంటే పెన్షన్లు, బియ్యం, ఇతర పథకాలు ఆగిపోతాయని చెప్పడం పలు విమర్శలకు దారితీసింది. వనపర్తి నియోజకవర్గంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచులు, వార్డు సభ్యులు, అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మధ్య పోటాపోటీగా తలపడి అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. కొన్నిచోట్ల బిజెపి బలపరిచిన సర్పంచులు, వార్డు సభ్యులు గెలుపొందారు. మరి వీరి గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగవా..? పనులు చేసేందుకు నిధులు ఇవ్వరా..? అనే సందేహాలు అభ్యర్థుల్లో వ్యక్తం అవుతున్నాయి.

గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు బలపరిచిన అభ్యర్థులు ఓడిపోతే ప్రభుత్వానికి నష్టం ఏమీ లేదని అందరికీ తెలుసు.. కానీ ఎమ్మెల్యే మేఘారెడ్డి అనుమానస్పద వ్యాఖ్యలు చేయడంలో అంతర్యం ఏముందని సందేహం వ్యక్తం అవుతుంది. ఏది ఏమైనా ఆయన ప్రసంగం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఇటువంటి ప్రసంగాల వల్ల కాంగ్రెస్ పార్టీకే నష్టం జరుగుతుందని కొందరు పార్టీ శ్రేణులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఆశీర్వదించండి..

# అభివృద్ధి చేస్తా..

**బిజెపి సర్పంచ్ అభ్యర్థి చాగర్ల రమాదేవి రవీందర్**



**మహాదేవపూర్ డిసెంబర్ 14 (నినాదం):** ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా అంటూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి పార్టీ బలపరిచిన చాగర్ల రమాదేవి రవీందర్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి ఇంటికి తెలియజేస్తూ మహాదేవపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తానని ఓటర్లకు విన్నవించుకుంటున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధిని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను మహాదేవపూర్ గ్రామ ప్రజలకు అందేలా తన వంతు కృషి చేస్తానని తనను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే మహాదేవపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలుపుతున్నారు. తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆయన ఓటర్ మహాశయులను కోరుతున్నారు. ప్రచారంలో మండల అధ్యక్షుడు మనోజ్ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## పలిమెల మండలంలో క్లీన్ స్వీప్ చేసిన కాంగ్రెస్



**మహాదేవపూర్ డిసెంబర్ 14, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రెండవ విడత సర్పంచ్ వార్డ్ మెంబర్ ఎన్నికలలో పలిమెల మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేశారు. మండలంలో 8 గ్రామ పంచాయతీలకు గాను ఎన్నికలు జరగగా పలిమెల గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జవ్వాజి పుష్ప ఏకగ్రీవం కాగా,మిగతా ఏడు గ్రామపంచాయతీలకు ఆదివారం ఎన్నికలు జరగగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. మండలంలోని నీలంపల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పీర్ల రుకున , మోదేడు మేకల స్వరూప, పంకెన పాగే వైకుంఠం,లెక్కలగడ్డ కోయల్ కార్ మంజుల, ముకనూరు గడ్డం అనూష, సర్వాయిపేట లంగారి రాజు, దమ్మూరు ఇండిపెండెంట్ అభ్యర్థి రాయినేని రాజబాబు గెలుపొందారు. పలమేల మండలంలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగటంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఆనందం ఉప్పొంగుతోంది.

## ఖానాపురం స్వతంత్ర్య అభ్యర్థి కంటు లాజర్ ఘన విజయం

**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండలం ఖానాపురం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా కంటూ లాజర్ 755 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. నామినేషన్ అనంతరం విత్ డ్రాలో భాగంగా నాలుగు వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన నాలుగు వార్డులతో పాటు సర్పంచ్ ఎన్నిక ఆదివారం జరిగింది. నాలుగు వార్డులు గెలవగా గతంలో ఏకగ్రీవమైన నాలుగు వార్డులతో కలిపి లాజర్ ప్యానల్ 8 వార్డులు క్లీన్ స్వీప్ సాధించింది. ఒకటో వార్డు నెంబర్ పిడమర్తి సూరయ్య, రెండవ వార్డ్ గాదె కల్పన, మూడవ వార్డ్ గింజుపల్లి జగ్గయ్య, నాలుగవ వార్డ్ గాదె మాధవి, ఐదవ వార్డ్ శీలం శ్రావణి, ఆరవ వార్డు తోకల ఉపేందర్, ఏడవ వార్డు కాసాని రాముడు, ఎనిమిదవ వార్డ్ అలవాల సైదమ్మ విజయం సాధించారు... అనంతరం ఉపసర్పంచ్ ఎన్నికను అధికారులు నిర్వహించగా... మూడవ వార్డు మెంబర్ గింజుపల్లి జగ్గయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



అనంతరం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి లాజర్‌కు, ఉప సర్పంచ్ గింజుపల్లి జగ్గయ్యకు గ్రామస్తుల శుభాకాంక్షలు తెలియజేశారు.

# అభివృద్ధి చేస్తా.... అవకాశం ఇవ్వండి

## మార్పు కోసం రిమోట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించండి


## సర్పంచ్ అభ్యర్థిని మాతంగి రజిత రాజమల్లు



**సుల్తానాబాద్, డిసెంబర్ 14(నినాదం):** కాట్నపల్లి గ్రామ సర్పంచిగా ఒకసారి కల్పిస్తే అభి వృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థిని మాతం గి రజిత రాజమల్లు హామీ పత్రం ఓటర్లకు వ్రాసి ఇస్తూ రిమోట్ గుర్తుకే ఓటు వేయాలని ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా సర్పంచ్ అభ్యర్థిని మాతంగి రజిత రాజమల్లు మాట్లాడుతూ, సర్పంచ్ గా తనకు అవకాశం కల్పిస్తే సుల్తానాబాద్ మండలంలో కాట్నపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృ షి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. అలాగే మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా అభివృద్ధి కార్యక్ర మాలు చేపడతానని హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, మండలంలో మోడల్ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దు తానని ఆమె స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య మే మహాభాగ్యం అనే నినాదంతో సర్పంచిగా గెలిచిన వెంటనే ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. 17వ తేదీ బుధ వారం జరిగే పంచాయతీ ఎన్నికల్లో రిమోట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని సర్పంచి అభ్యర్థినీ మాతంగి రజిత రాజమల్లు ప్రజలను అభ్యర్థించారు.

# కాంగ్రెస్‌లో ధర్మరాజుపల్లి సర్పంచ్ అభ్యర్థి చేరిక

## -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వొడితల ప్రణవ్



**జమ్మికుంట, డిసెంబర్ 14(నినాదం):** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ధర్మరాజుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిదురాల జ్యోతి - మహేందర్ బీజేపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి వారినిఆహ్వానించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలిచే పార్టీ అని, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని వారికి సూచించారు. ధర్మరాజుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిదురాల జ్యోతి - మహేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై నమ్మకంతో పార్టీలో చేరినట్లు చెప్పారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ జెండా కింద పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే ధర్మరాజుపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతూ నియోజకవర్గంలోనే నెంబర్ వన్ గా ధర్మరాజుపల్లి ని నిలబెడతానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# బీసీలందరు ఐక్యంగా ముందకెళ్లాలి


## -బీసీల ఓటు బీసీలకే

## -పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ, వైస్ ఛైర్మన్ కొండి సతీష్



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 14 (నినాదం):** జనరల్ స్థానాల్లో నిలుచున్నా బీ.సీ అభ్యర్థులను బీసీలు ఓటును వజ్రాయుధంలా చేసుకొని బీసీల ఓటు బి.సి లకే ఓటు వేసుకొని గెలిపించుకోవాలని పెద్దపల్లి బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్ పిలుపునిచ్చారు.మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో 46 జనరల్ స్థానాల్లో 38 మంది బీసీ అభ్యర్థులు గెలిచి ప్రభంజనం సృష్టించారని తెలిపారు.జనరల్ స్థానాల్లో బీసీలు ఎక్కువ మంది గెలిచినా జిల్లాలో పెద్దపల్లి మొదటి స్థానంలో ఉం డగా, గద్వాల్ జిల్లా రెండో స్థానం లో ఉందని తెలిపారు.అత్యధిక స్థానంలో బీసీలను గెలిపించి పెద్దపల్లి గడ్డ ఉద్యమాల అడ్డాగా నిలిచిందన్నారు. బీసీల తలరాతలు మారాలంటే బీసీల ఓటు బీసీలకే వేసుకోవాలనే నినాదంతో బీసీలం దరు ఐక్యంగా ముందుకెళ్లాలని సూచించారు. జనరల్ అంటే అగ్రకు లాలవే అనే భ్రమలో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో సైతం బీసీ అభ్యర్థులు గెలిచేలా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. జనరల్ స్థానాల్లో నిలబడ్డ బీసీలకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అండగా నిలబడి, తద్వారా బహుజన రాజ్యాధికారానికి బాటలు వేయాలని కొండి సతీష్ ఓ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో పులి సంచారం...! గ్రామాల్లో కలకలం



**గోదావరిఖని, డిసెంబర్ 14 (నినాదం):** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. రామగుండం పరిధిలోని సింగరేణి సంస్థకు చెందిన మూతపడిన ఓపెన్ కాస్ట్%-%4 సమీపంలో, గోదావరి నది పరివాహక ప్రాంతంలో పులి అడుగుల ముద్రలను అటవీశాఖ అధికారులు గుర్తించినట్లు సమాచారం.మంచిర్యాల జిల్లా సరిహద్దు ప్రాంతంలో నిన్నటివరకు సంచరించిన పులి గోదావరి నదిని దాటి పెద్దపల్లి జిల్లాలోకి ప్రవేశించినట్లు అటవీశాఖ అధికారులు అనుమానిస్తున్నారు. సింగరేణి ఓసీపీ%-%4 ప్రాంతంతో పాటు సమీపంలోని లింగాపూర్ గ్రామ స్మశానవాటిక దగ్గర పులి అడుగులు బయటపడటంతో స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి.ప్రత్యేకంగా వ్యవసాయ పనుల కోసం పొలాలకు వెళ్లే కూలీలు, గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పులి కదలికలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని, అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు.

## ఓటు హక్కు

# వినియోగించుకున్న మనాలి ఠాకూర్



**గోదావరిఖని, డిసెంబర్ 14 (నినాదం):** రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ఆదివారం పాలకుర్తి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అమూల్యమైందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ప్రతి ఓటు కీలకమని ఆమె స్పష్టం చేశారు.

## ఒక్క నిమిషం ఆలస్యంతో

# ఓటును కోల్పోయిన యువతి

## -అవకాశం కల్పించాలంటూ గొడవకు దిగిన స్థానికులు



**గోదావరిఖని, డిసెంబర్ 14 (నినాదం):** పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ పోలింగ్ కేంద్ర వద్ద నిమిషం ఆలస్యం కావడంతో ఎన్ని కల అధికారులు ఓటర్లను తిరస్కరిం చారు. మొదటిసారి ఓటు హక్కు వినియో గించుకునేందుకు ఎన్ సిసి క్యాంపు నుండి వచ్చిన విద్యార్థి నిమిషం ఆలస్యం కావడంతో తన ఓటు హక్కును వినియోగించుకోలేకపోయింది. తనకు అవకాశం కల్పించాలని ఎన్నికల అధికారిని కోరినప్పటికీ సమయం అయిపోయిందంటూ తిరస్కరించారు.అక్కడే ఉన్న స్థానికులు దూరం నుంచి వచ్చిన యువతకి ఓటు వేసేందుకు అవకాశం ఇవ్వాలని అధికారుల కోరిన ససేమిరా అనడంతో గొడవకు దిగారు. స్థానికులకు పోలీసులకు తోపులాటకు దారి తీసింది .

# అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

## డిసెంబర్ 15... పొట్టి శ్రీరాములు వర్ధంతి



అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరుతున్నది.మహాత్మా గాంధీతో వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలారు. జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలు మార్లు ఆచరించి.. విజయం సాధించారు. అదే మార్గంలో దీక్ష చేయాలని నిర్ణయించారు. అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సందర్భంగా.. తనకు ఎదురవుతున్న సవాళ్లను తెలియజేస్తూ శ్రీరాములు రాసిన లేఖకు సమాధానంగా గాంధీజీ స్వదస్తూరితో ఇచ్చిన జవాబు... 'అన్ని విధాలుగా ప్రచారాన్ని కొనసాగించు. కానీ ఇప్పుడే దీక్ష వద్దు' అని గాంధీ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు."మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి" అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. "ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది".తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. "ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు" అని సూచించారు. కానీ, ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించ లేదు. "మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించటానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్యత్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచడానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు" అని పేర్కొన్నారు.1952 అక్టోబరు19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. "మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి" అని పేర్కొన్నారు.దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు.."ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది' అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది."ఆయనదీక్షను చేపట్టాక...విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు.

1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం.

2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం.

" పొట్టి శ్రీరాములు దీక్ష వెనుక లక్ష్యం గురించి ఆయన మేనల్లుడు ఎన్ఆర్ గుప్తా మాటల్లో.. "మద్రాసు ఉమ్మడి సొత్తుగా ఉండాలని ఆయన అనుకుంటూ వచ్చారు. మద్రాసు మన సొత్తు కావచ్చు. అయితే, వాళ్లు (తమిళులు) మనం చాలా కాలంగా కలసి ఉంటున్నాము. అలాంటప్పుడు మనల్ని వాళ్లు వెళ్లిపొమ్మంటే ఎంత కష్టపడతామో.. వాళ్లను మనం వెళ్లిపొమ్మన్నా అంత కష్టపడతారు. అందువల్ల ఉమ్మడిగా నగరం చేస్తే బాగుంటుందన్నారు.""మరి నిర్వివాద ప్రాంతాలతో చాలామంది రాష్ట్రం కావాలంటున్నారు కదా! అంటే.. 'మనం మద్రాసు ఎందుకు వదులుకోవాలి? వేరేచోటకు వెళ్లి మట్టిలోను, ఇటుకల్లోను రూ. 15-20 కోట్లు ఎందుకు పోసు కోవాలి? ఇంత డబ్బు ఎందుకు వృథా చెయ్యాలి? త్వరగా రాష్ట్రం వస్తుందని ఉన్న హక్కు ఎవరైనా వదులుకుంటారా? అసలు ఆ మాటకు వస్తే మద్రాసుపై మనకు ఎక్కువ హక్కు ఉంది. ఇదంతా గుర్తించే ధార్ కమిటీ మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని న్యాయంగా తీర్పు చెప్పింది. మన రాజధాని ఈ నగరంలో వద్దు అని అంతా అంటే నేను ఏమంటా? ఆంధ్ర రాష్ట్రపు రాజధాని వేరేచోట పెట్టుకోవచ్చు. అయితే, ఈ వ్యవహారాన్ని సామరస్యంతో పరిష్కరించుకోవాలి." అయితే, మద్రాసు కోసం ఎందుకు ఉపవాసం చేయటం, విడిచి పెట్టవచ్చు కదా? అని తాను అడిగానని, అందుకు శ్రీరాములు స్పందిస్తూ.. "నేను చచ్చిపోవాలని చెయ్యడం లేదు. మనకు న్యాయమైన హక్కు ఉన్నదనటం కోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను. రాకపోతే చచ్చిపోతాను. నేను పోతే దీన్ని సాధించటానికి ఎవరికైనా అవకాశం ఉండవచ్చు" అన్నారని గుప్తా తెలిపారు. (ఆంధ్ర పత్రిక: 18 డిసెంబర్ 1952)ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. "ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు". ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. 57వ రోజు ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. తన ఆశయసాధనలో ప్రాణాలర్పించి అమరజీవి అయ్యాడు. డిసెంబర్ 16వ తేదీన రెండెడ్ల బండి మీద కట్టిన రథంపై శ్రీరాములు అంతిమ యాత్ర జరిగింది. మద్రాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 2008 మే 22వ తేదీన నెల్లూరు జిల్లా పేరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్ 9440595494**

## తెలుగు సాహిత్య చరిత్రలో

# విప్లవాత్మక రచయిత్రి వాసిరెడ్డి



**డిసెంబర్ 15.. వాసిరెడ్డి సీతాదేవి జయంతి**

తెలుగు సాహిత్యంలో రచయితల ఆధిపత్యం ఉన్న కాలంలో, వాసిరెడ్డి సీతాదేవి స్త్రీల ప్రతిభను చాటిచెప్పిన రచయిత్రి. ఆమె రచనలు స్త్రీల జీవితాలను, వారి సమస్యలను, సామాజిక స్పృహను ప్రతిబింబించే విధంగా ఉంటాయి. 20వ శతాబ్దపు తెలుగు సాహిత్య చరిత్రలో ఆమె చేసిన కృషి అనితర సాధ్యం.వాసిరెడ్డి సీతాదేవి డిసెంబర్ 15, 1933లో ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా, చేబ్రోలులో జన్మించారు. కుటుంబ పరిస్థితుల కారణంగా చిన్నతనంలోనే చెన్నైకి వెళ్లిపోయిన ఆమె ఐదవ తరగతి వరకు మాత్రమే రెగ్యులర్ చదువు కొనసాగించారు. కానీ, ప్రైవేట్ పాఠశాల ద్వారా చదువును కొనసాగించి, హిందీలో ప్రవీణత సాధించారు.ఆమె కుటుంబ జీవితంలో వచ్చిన క్లిష్ట పరిస్థితులు, సామాజిక అవమానాలు ఆమెలోని భావోద్వేగాలను, ఆత్మగౌరవాన్ని పెంపొందించాయి. ఈ అనుభవాలే ఆమె రచనలకు ప్రేరణగా నిలిచాయి.వాసిరెడ్డి సీతాదేవి తన మొదటి నవల "జీవితం అంటే" 1950లో రాశారు. ఆ తర్వాత "మరీచిక," "ఉరితాడు," "వైతరణి," "మృగతృష్ణ" వంటి నవలలతో పాటు వందకు పైగా కథలు రాశారు. ఆమె రచనలు ప్రత్యేకించి స్త్రీల సమస్యలు, సామాజిక అసమానతలు, కుటుంబ పోరాటాల చుట్టూ నడుస్తాయి. మరీచిక..నక్సలైట్ ఉద్యమం నేపథ్యంలో రాసిన ఈ నవల స్త్రీల జీవన కష్టాలను ఆవిష్కరించడంతో పాటు సమాజంలోని అసమానతలను కూలంకషంగా చూపించింది.ఇది సామాజిక అన్యాయాలను, కుటుంబ సమస్యలను చర్చించిన నవల.జీవితం, మరణం మధ్య ఉన్న భావోద్వేగాలను, ఆత్మను ప్రతిబింబించిన రచన.వ్యక్తిగత ఆశయాలు, కుటుంబ జీవితాల మధ్య ఉదయించే విభేదాలను ఈ నవల లోతుగా పరిశీలించింది.సంకలిత కథలు...వందకు పైగా కథలు రాసిన సీతాదేవి, కథల ద్వారా స్త్రీల హక్కులు, ప్రేమ, కుటుంబ జీవితాల్లో వారి బాధలు, సంతోషాలను చ ర్చిం చా ర ు. సా మా జి క స్పృహ...వాసిరెడ్డి సీతాదేవి రచనల ముఖ్య లక్షణం సామాజిక స్పృహ. ఆమె రచనలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల జీవన శైలిని, వారి సమస్యలను ప్రతిబింబిస్తాయి.స్త్రీల ఆత్మగౌరవం, సమాజంలో వారు ఎదుర్కొనే అన్యాయాలు, వారి ఆత్మన్యూనతా భావాలు, ఆత్మవిశ్వాసం ఆమె రచనల్లో ప్రధాన అంశాలుగా ఉంటాయి.సరళమైన, అందరికీ అర్థమయ్యే భాష సీతాదేవి రచనలకు ప్రత్యేకత. సాధారణ పాఠకుడు కూడా సులభంగా చదివి ఆస్వాదించగల రచనలు ఆమె శైలిలో ఉంటాయి. ప్రేమ, కుటుంబం, రాజకీయాలు, సాంఘిక జీవితం వంటి అంశాలను ఆమె తన రచనల ద్వారా చర్చించారు.తెలుగు సాహిత్యానికి చేసిన కృషికి గాను సాహిత్య అకాడమీ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు...ఆమె రచనలకు ప్రభుత్వం నుండి ఈ గుర్తింపు లభించింది. గౌరవ డాక్టరేట్‌లు...పద్మావతి విశ్వవిద్యాలయం, కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాలు ఆమెకు గౌరవ డాక్టరేట్‌లు ప్రదానం చేశాయి.వాసిరెడ్డి సీతాదేవి తెలుగు సాహిత్య చరిత్రలో ఓ విప్లవాత్మక రచయిత్రి. ఆమె రచనలు సామాజిక మార్పులకు నాంది పలికాయి. స్త్రీల సమస్యలు, వారి హక్కులపై సమగ్రమైన అవగాహనను తీసుకు రావడంలో ఆమె రచనలు కీలక పాత్ర పోషించాయి.ఆమె రచనలు కేవలం సాహిత్యంగా మాత్రమే కాకుండా, సమాజంలో స్త్రీల స్థితిగతులను, వారి ఆత్మగౌరవాన్ని ప్రతిఫలించే అద్దంగా నిలిచాయి. వాసిరెడ్డి సీతాదేవి తెలుగు సాహిత్య చరిత్రలో ఒక మరుపు రాని అధ్యాయంగా నిలిచి పోయారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494**

## భారతావనిలో జన్మించి

# మారిషస్ జాతిపితగా శివసాగర్ రాంగులామ్



డిసెంబర్ 15...శివసాగర్ రాంగులామ్ వర్ధంతి

భారత దేశంలో జన్మించి, మారిషస్ వలస వెళ్లి, ఆ దేశ స్వాతంత్ర్య సముపార్జన లో ప్రధాన భూమిక పోషించి, మారిషస్ తొలి ప్రధాన మంత్రిగా, మారిషస్ జాతిపితగా అరుదైన గౌరవం దక్కించుకున్న గొప్ప వ్యక్తి శివసాగర్ రాంగులామ్ (1900%-1985). మారిషస్ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రముఖ నాయకుడు, మారిషస్ తొలి ప్రధాన మంత్రి, మానవతావాది. బ్రిటిష్ వలస పాలన నుంచి మారిషస్‌ను విముక్తి చేయడంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో విశిష్టం. ప్రజల హక్కుల కోసం అంకితభావంతో పనిచేసిన ఆయన, దేశాన్ని సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతికంగా అభివృద్ధి దిశగా నడిపించారు. అందువల్ల ఆయనను "మారిషస్ జాతిపిత"గా గౌరవిస్తారు.

**తొలినాళ్ళ జీవితం**

శివసాగర్ రాంగులామ్ సెప్టెంబర్ 18, 1900న ఉత్తర ప్రదేశ్‌లోని హరిగావ్‌లో జన్మించారు. ఆయన తండ్రి మోహిత్ రాంగులామ్ బ్రిటిష్ పాలనలో పని చేయడానికి మారిషస్‌కు వలస వెళ్లారు. మారిషస్‌లో తన కుటుంబం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, వ్యవస్థాపక సమానత్వం లేమి శివసాగర్ రాంగులామ్‌ను సామాజిక న్యాయంపై మక్కువ కలిగించేలా చేశాయి. విద్యార్థి దశలోనే ఆయనలో ఆత్మవిశ్వాసం, సామాజిక చైతన్యం పెరిగింది. లండన్‌కు వెళ్లి న్యాయవిద్యను పూర్తి చేసి, బారిస్టర్‌గా పదవిని సంపాదించారు. ఈ దశలో ఆయన భారత స్వాతంత్ర్య ఉద్యమం నుంచి కూడా ప్రేరణ పొందారు.శివసాగర్ రాంగులామ్ 1935లో మారిషస్‌కు తిరిగి వచ్చి సామాజిక సమస్యలను ఎదుర్కొనే ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ఆయనకు న్యాయవాది మాత్రమే కాక, ప్రజల హక్కుల రక్షకుడిగా మంచి పేరు వచ్చింది.1936లో శివసాగర్ రాంగులామ్ లేబర్ పార్టీకి ప్రాథమిక స్థాపకులలో ఒకరిగా పనిచేశారు. ఈ పార్టీ మారిషస్‌లో రైతులు, వలస కూలీల హక్కులను రక్షించేందుకు నడిచింది.బ్రిటిష్ పాలన కింద స్థానికులు అనుభవించిన సామాజిక అసమానతలను తొలగించడానికి ఆయన కృషి చేశారు. కుల, మత వివక్షను తగ్గించి, ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించే దిశగా పని చేశారు. 1940ల నుంచి స్వాతంత్ర్యం కోసం నిరంతర కృషి చేశారు. బ్రిటిష్ ప్రభుత్వంతో హింసాహీన మార్గంలో చర్చలు జరిపి 1968లో స్వాతంత్ర్యాన్ని సాధించారు.1968 మార్చి 12న మారిషస్ బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొందింది. ఈ చారిత్రాత్మక ఘట్టంలో శివసాగర్ రాంగులామ్ ప్రధాన పాత్ర పోషించారు. ఆయన మారిషస్ తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు.విద్యా రంగం అభివృద్ధి...ఉచిత విద్యను అందుబాటులోకి తెచ్చారు. పిల్లలందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించారు. ఆర్థిక ప్రగతి...చక్కెర మరియు పర్యాటక పరిశ్రమలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. దేశంలో ఆర్థిక స్థిరత్వం కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టారు.వివిధ మతాల, భాషల ప్రజల మధ్య సమన్వయం సృష్టించి, దేశంలో సామాజిక సౌహార్ధ్రాన్ని నెలకొల్పారు.శివసాగర్ రాంగులామ్ ప్రజల సంక్షేమానికి తమ జీవితాన్ని అంకితం చేశారు. ఆయనకు ప్రజాస్వామ్య పద్ధతులు, హింసాహీన ఉద్యమాలపై గాఢమైన నమ్మకం.హిందూ, ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మతాల ప్రజలు ఒకే కుటుంబంగా ఉండేందుకు కృషి చేశారు.విదేశీ పెట్టుబడులను ఆకర్షించి, స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచేందుకు దృష్టి పెట్టారు.భారతీయ మూలాలను కలిగి ఉన్న ప్రజల సంస్కృతి, భాషను కాపాడేందుకు పని చేశారు.నైట్ హుడ్...బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు "నైట్ గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ సెయింట్ మైఖేల్ అండ్ సెయింట్ జార్జ్" బిరుదు ఇచ్చింది. శివసాగర్ రాంగులామ్ అంతర్జాతీయ విమానాశ్రయం...మారిషస్‌లోని ప్రధాన విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టి గౌరవించారు. మారిషస్ ప్రజలు ఆయన సేవలకు గుర్తుగా అనేక జాతీయ పురస్కారాలను అందించారు.మారిషస్ గవర్నర్ జనరల్ గా ఉండగా 1985 డిసెంబరు 15న అధికారిక నివాసంలోనే మరణించిన శివసాగర్ రాంగులామ్ మారిషస్ చరిత్రలో ఒక అజరామరమైన నాయకుడు. దేశానికి స్వాతంత్ర్యం అందించడమే కాక, ప్రజల సమగ్ర అభివృద్ధికి కృషి చేశారు. ఆయన చూపిన మార్గాలు మారిషస్ ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయి. "మారిషస్ జాతిపిత"గా ఆయనకు సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుంది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494**

# సర్పంచ్ ఎన్నికలకే భయపడితే ఎలా..

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**నూతనకల్,డిసెంబర్ 14(నినాదం):** సర్పంచ్ ఎన్నికలకే భయపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే రెండేళ్లలో అద్భుతాలు చేసి ఉంటే మీరు నిజంగానే ప్రజలకు చెప్పుకుంటున్నట్టు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు,రుణమాఫీ చెపుతున్న అన్ని వాస్తవమే అయితే ఎందుకు భయ పడుతున్నారో చెప్పాలని...ఎన్నికలంటే భయపడుతున్నారని కక్షాపూరితమైన రాజకీయాలు మానుకోవాలని మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో హత్యకు గురైన బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య కుటుంబానికి ఆదివారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని కేటీఆర్ అందజేశారు.పదేళ్లు మేము అధికారంలో ఉన్నాం.ఏనాడు మీలాగా దాడులు,దౌర్జన్యాలకు తెగబడలేదని మండిపడ్డారు. రోజులు ఎప్పుడు ఒకేలా ఉండవని కాంగ్రెస్ నేతలు ఇప్పటికైనా దిక్కుమాలిన రాజకీయాలు మాని ప్రజలకు మంచి చేయడంపై దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి ప్రశ్నించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు ఇదే మాదిరిగా కొనసాగితే తము కూడా తిరగబడక తప్పదని అదే జరిగితే రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పి పరిస్థితి చేయి దాటి పోతుందని హెచ్చరించారు.మా కార్యకర్తలు చేస్తున్న ధైర్యసహసాలకు సర్పంచ్ ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయని గులాబీ కార్యకర్తలకు శిరస్సు వహించి పాదాభివందనం చేశారు. ఈనాటి కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు లింగయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్యేలు మల్లయ్య యాదవ్, బూడిద బిక్షమయ్య,వెంకట్ రెడ్డి,భూపాల్ రెడ్డి, నరసింహ రెడ్డి,గుజ్జ యుగేందర్ రావు,దయాకర్ రెడ్డి,ఆ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్,బత్తుల సాయి గౌడ్,వివిధ గ్రామ సర్పంచులు, నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తాం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**వెల్గటూర్,డిసెంబర్14 (నినాదం)** : వెల్గటూర్ మండల కేంద్రాన్ని అన్ని రకాల అభివృద్ధికి తోడ్పాటు నందిస్తానని,కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బందెల మౌనిక ఉదయ్ కుమార్ ను గెలిపించాలని ప్రజలను కోరారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద సర్పంచ్ అభ్యర్థి బందెల మౌనిక ఉదయ్ కుమార్ ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొని తనకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామంలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని,వారికి ఎల్లవేలలా వెన్నుదన్నుగా నిలుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను సర్పంచ్ లుగా గెలిచిన నాయకుల ద్వారా పరిష్కరిస్తానని అన్నారు.వెల్గటూర్ గ్రామ సర్పంచ్ గా బందెల మౌనిక ఉదయ్ కుమార్‌లను గెలిపించాలని ప్రజలకు విన్నవించారు.

# జనహృదయనేతకు జన"నీరాజనం"

**ఈటల ప్రచారంతో కార్యకర్తల్లో పెరిగిన జోష్**

**బిజెపి అభ్యర్థులను గెలిపించండి..**

**గ్రామాల అభివృద్ధి బాధ్యత నాదే..**

**జమ్మికుంట మండల ఎన్నికల ప్రచారంలో ఈటెల**



**జమ్మికుంట, డిసెంబర్ 14 (నినాదం)** : సర్పంచ్ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మీ గ్రామాల అభివృద్ధి బాధ్యత నాదే అని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు మాజీ మంత్రి బిజెపి నేత ఈటెల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మండలంలోని నాగంపేట విలాసాగర్ సైదాబాద్ జగ్గయ్య పల్లె గండ్రపల్లి గ్రామాలలో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈటల రాకతో వివిధ గ్రామాల ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, నాపై మీకు చూపిస్తున్న అభిమానాన్ని మరిచిపోనని మీకు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని తెలిపారు. బిజెపి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మీ గ్రామాల అభివృద్ధి బాధ్యత నేను చూసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ప్రజలకు చేసింది ఏమీ లేదని గతంలో నేను చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా ఇక్కడ అభివృద్ధి ఏమి కనబడడం లేదని అన్నారు. నాయకుడు అంటే సేవకుడిలా పని చేయాలని అలాంటి నాయకుడిని మీరు ఎన్నుకుంటేనే మీ గ్రామం బాగుపడుతుందని ఈటెల పేర్కొన్నారు. బిజెపి పార్టీ నుండి మేము నిలబెట్టిన అభ్యర్థులు మీకు సేవ చేయడానికి వస్తున్నారు అని వారికి అండగా నేనుంటానని వారిని గెలిపిస్తే మీ అభివృద్ధికి కేంద్ర నిధులను తీసుకువచ్చే బాధ్యత నాదే అని ఆయన స్పష్టం చేశారు. డబ్బు మద్యం సీసాలకు బానిసలు కావద్దని ఓటు అనే వజ్రాయుధాన్ని మంచి నాయకుడి కోసం వినియోగించాలని ప్రజలకు సూచించారు.

**విలాసాగర్ లో భారీ స్వాగతం..**

ఎన్నికల ప్రచారంలో భాగంగా విలాసాగర్ గ్రామానికి చేరుకున్న ఈటెల రాజేందర్ కు గ్రామస్తులు భారీ స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ల మధ్య మంగళహారతులతో ఈటల రాజేందర్ ను గ్రామస్తులు స్వాగతం పలికారు. అనంతరం బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి గరిగంటి శ్రీధర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ బిడ్డకు ఇక్కడ అవకాశం వచ్చిందని ఈ అవకాశాన్ని మీరు మీ ఓటుతో గెలిపిస్తే మీ గ్రామానికి నిధులను తీసుకొచ్చే బాధ్యత నాదే అని గ్రామస్తులకు తెలిపారు. శ్రీధర్ కు అండగా నేను ఉంటున్నానని మీరు కూడా ఓటు వేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధి జరుగుతుందని ఈటల రాజేందర్ తెలిపారు. శ్రీధర్ తో పాటు వార్డు సభ్యులకు కూడా భారీ మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు. అనంతరం మండలంలోని సైదాబాద్ గ్రామంలో ఈటల రాజేందర్ ప్రచారం నిర్వహించారు. బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి కాసర్ల రాములు భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. రాముల గెలిస్తే సైదాబాద్ గ్రామం అభివృద్ధి చెందుతుందని మీ గ్రామ అభివృద్ధి కొరకు నిధులు తీసుకొచ్చే బాధ్యత నాదే అని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ కొమ్ము అశోక్ రాచపల్లి వెంకటేష్ తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బందోబస్తు

**జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 14(నినాదం)** : సమస్యా త్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి చెప్పారు. వనపర్తి జిల్లాలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా వనపర్తి, కొత్తకోట, ఆత్మకూర్, మదనాపూర్, అమరచింత, మండలాల్లో ఎన్నికల పోలింగ్ సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన చిట్యాల, రాజపేట, కానాయిపల్లి, మదనాపూర్, జూరాల పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించి పోలింగ్ సరళి, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో సర్పంచ్ ఎన్నికలు కొనసాగేలా చూడాలని కోరారు. అలాగే పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, క్యూ లైన్ లో ఉండేలా చూడాలని చెప్పారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ విభాగం హై అలర్ట్‌లో కొనసాగాలని, శాంతి భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు. 5 మండలాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, అనంతరం పోలింగ్ కౌంటింగ్ సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండి కట్టుదితమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసు అధికారులకు ఆమె ఆదేశాలు ఇచ్చారు. పోలింగ్ కౌంటింగ్ సమయంలో ప్రజలు పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ రీజనల్ ఇంటలిజెన్స్ డిఎస్పీ ఆనంద్ రెడ్డి,వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, వనపర్తి డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, కొత్తకోట ఎస్సై ఆనంద్, మాదనపూర్ ఎస్సై శేఖర్ రెడ్డి, ఆత్మకూరు ఎస్సై జయన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**మల్కాజిగిరి నియోజకవర్గం**

## అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, డిసెంబర్ 14 (నినాదం)** : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డివినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్‌లో కొనసాగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ పనులను ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా నాణ్యమైన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రజల అవస రాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగుతాయని, ప్రతి కాలనీలో మౌలిక సదుపా యాల కల్పనకు తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే మరి స్పష్టం చేశారు. కాలనీవా సులు డ్రైనేజ్ పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి కృతజ్ఞత లు తెలియజేస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, బద్దం హేమంత్ రెడ్డి, తులసి సురేష్, చిన్నం శ్రీనివాస్, శివ గౌడ్, బాలకృష్ణ, సర్వేశ్ యాదవ్, హేమంత్ పటేల్, సంపత్ యాదవ్, పేపర్ శీను తదితర బిఆర్ఎస్ నాయకులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

**అజిత్ కుమార్ సినిమాలో**

## టాలీవుడ్ హీరోయిన్..

**హాట్ టాపిక్‌గా మారిన పోస్ట్!**



అజిత్ కుమార్ భాషతో సంబంధం లేకుండా ఒక్క ఏడాదిలో రెండు మూడు చిత్రాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉంటున్నారు. ఇటీవల 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మూవీతో అలరించిన అజిత్ కుమార్ తన నెక్ట్స్ ప్రాజెక్ట్‌కు కొంత బ్రేక్ తీసుకున్నాడు. తన పర్సనల్ ఇంట్రెస్ట్ అయిన రేసింగ్‌పై ఎక్కువ ఫోకస్ చేస్తున్నాడు. ఇక త్వరలోనే తన నెక్ట్స్ ప్రాజెక్ట్ షూట్‌లో పాల్గొన బోతున్నారట. AK-64' వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమా ఆదిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కనుండగా.. రోమియో పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. ఇక ఈ చిత్రానికి సంబంధించిన వార్తలె న్నో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఇందులో టాలీవుడ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా ఫైనల్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో.. తాజాగా, సినిమాకు సంబంధించిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో మరో బ్యూటీ జాయిన్ కాబో తున్నట్లు టాక్ నడుస్తోంది. ఆమె మరెవరో కాదు.. యంగ్ హీరోయిన్ రెజీనా కాసాండ్రా పేరు బలంగా వినిపించడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే అజిత్ కుమార్‌తో కలిసి రెజీనా 'విదాముయర్చి' సినిమాలో నటించింది. ఇక ఇందులో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించి మంచి మార్కులు కొట్టేసింది. ఇక ఇప్పుడు మరోసారి అజిత్ కుమార్‌తో నటిస్తున్నట్లు వార్తలు వస్తుండటంతో రెజీనా పాత్రపై ప్రేక్షకు ల్లో అంచనాలు పెరిగాయి. అయితే ఇందులో రెజీనా హీరోయిన్‌గా నటిస్తుందా ళ్లక కథకు కీలకమైన మరో పాత్రలో కనిపిస్తుందా? అనేది తెలియాల్సి ఉంది. కాగా.. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమవుతున్నట్లు డైరెక్టర్ స్పష్టం చేశారు. విభిన్న పాత్రలు, ఉత్కంఠభరితమైన స్క్రీన్‌ప్లేతో కూడిన పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రం కోసం సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

## బాలీవుడ్‌పై కన్నేసిన రుక్మిణి వసంత్..

**చాలా ఎక్సైటింగ్‌గా ఉన్నానంటూ ఆసక్తికర కామెంట్స్**



కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ అతి తక్కువ సమయంలోనే ఫుల్ ఫేమ్ సంపా దించుకుంది. తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో హిట్ చిత్రాల్లో నటించి క్రేజీ బ్యూటీగా మారిపోయింది. ఇటీవల 'కాంతార చాప్టర్-1' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ భామకు ఆఫర్లు క్యూ కడుతు న్నాయి. ప్రస్తుతం కథలు వింటున్న రుక్మిణి వసంత్.. బాలీవుడ్ సినిమాల్లో నటించేందుకు ఆసక్తి చూపిస్తోంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొ న్న రుక్మిణి వసంత్ తనకు హిందీ భాషపై ఉన్న మక్కువను వెల్లడించింది. "కాంతార'లో కనకవతి పాత్ర తర్వాత నాకు చాలా అవకాశాలు వస్తున్నాయి. నాతో చాలామంది చర్చలు జరుపుతున్నా రు. నా తదుపరి ప్రాజెక్ట్ కోసం నేను చాలా ఎక్సైటింగ్‌గా ఉన్నాను. హిందీలో నటించాలని ఆశపడుతు న్నాను. హిందీ నాకు చిన్నప్పటి నుంచి తెలిసిన భాష. ఎప్పుడూ హిందీ సినిమాలతో పరిచయం ఉండేది. బహుశా ఇది సైనిక నేపథ్యం వల్ల కావచ్చు. ఎందుకంటే ప్రతి కంటెన్మెంట్‌ను మరొకదానితో కలిపే వారధి హిందీ. నా విషయంలో అది అక్కడే మొదలై ఉండాలి. హిందీలో నా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి నేను చాలా ఉత్సాహంగా ఉన్నా. ఆ భాషతో భావోద్వేగాలను పలికించే అవకాశం నాకు ఇంకా రాలేదు. దేవుడి దయ వల్ల నేను త్వరలోనే హిందీలో నా ప్రయాణాన్ని ప్రారంభిస్తాన ని అనుకుం టున్నాను. ఈ సంవత్సరం జరిగిన అద్భుతాలన్నింటినీ నేను గుర్తు చేసుకుంటున్నాను. ఇప్పటివరకు సెట్‌లో, పని చేస్తూ పుట్టినరోజు జరుపుకునే అదృష్టం నాకు లభించలేదు. రాబోయే రోజుల్లో అలా జరగబోతున్నందుకు నేను ఉత్సాహంగా ఉన్నాను" అని చెప్పుకొచ్చింది. ఇప్పటికే ఓ హిందీ సినిమాలో నటించిన ఈ అమ్మడు మరికొన్ని ప్రాజెక్ట్స్ చేయాలని ఆసక్తి చూపిస్తోంది. కాగా.. ప్రస్తుతం రుక్మిణి వసంత్ 'టాక్సిక్' మూవీలో నటిస్తోంది. యష్ హీరోగా చేస్తుండగా.. నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషి, అక్షయ్ ఒబెరాయ్, సుదేవ్ నాయర్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రానికి గీతు మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కెవిఎన్ ప్రొడక్షన్స్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 19న పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కానుంది.

## కమర్షియల్ 'మ్యాజిక్ మూవ్‌మెంట్స్'




తల్లాడ సాయికృష్ణ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'మ్యాజిక్ మూవ్ మెంట్స్'. మీరు అనుకున్నది కాదు అనేది శీర్షిక. ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు కె.దశరథ్ సమర్ప కులుగా వ్యవహరిస్తుండగా.. శ్రీ అన్నపూర్ణ క్రియేషన్స్, శ్రీ లక్ష్మి శ్రీనివాస ఫిలిమ్స్ బ్యానర్స్‌పై తల్లాడ శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. వెంకట్ దుగ్గిరెడ్డి సహ నిర్మాత. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న సినిమా టైటిల్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన తల్లాడి వెంకన్న.. 'నన్ను నటుడిగా ఇండస్ట్రీకి పరిచయం చేసింది సాయికృష్ణ. నేను హీరోగా ఒక్కడే అనే మూవీని చేసి రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో థియేటర్స్ రిలీజ్ చేశాను. ఇప్పుడు 'మ్యాజిక్ మూవ్ మెంట్స్' (మీరు అనుకున్నది కాదు) సినిమాను మంచి కమర్షియల్ అంశాలతో నిర్మిస్తున్నాం. ఈ సినిమాలో థ్రిల్లర్ ఎలిమెంట్స్ ఆకట్టుకుంటాయి. ఈ సినిమాలో నేనొక ఒక ఇంపార్టెంట్ క్యారెక్టర్‌లో నటించాను. తల్లాడ సాయితో ఈ సినిమా తర్వాత మరో పెద్ద సినిమా కూడా నిర్మించబోతున్నా' అని తెలిపారు. కార్యక్రమానికి డీవోపీ సతీష్ రెడ్డి మాసం, డాక్టర్ ఏఎంఆర్, సహ నిర్మాత వెంకట్ దుగ్గిరెడ్డి, హీరోయిన్ ఏకాదంతాయ సిరి, నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల, హీరో, దర్శకుడు తల్లాడ సాయికృష్ణ, చిత్ర సమర్పకులు దశరథ్ తదితరులు హాజరయ్యారు.

**మార్క్' మూవీలో**

## యంగ్ బ్యూటీ..

**మస్త్ మలైకా వచ్చేస్తుందంటూ**

**బిగ్ అప్డేట్ ఇచ్చిన కిచ్చా సుదీప్**



కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'మార్క్' ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను విజయ్ కార్తికేయ తెరకెక్కిస్తున్నారు. సుదీప్ కెరీర్‌లో ఇది 47వ ప్రాజెక్ట్‌గా రాబోతుంది. ఈ చిత్రాన్ని టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్యజ్యోతి ఫిలింస్, కిచ్చా క్రియేషన్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. ఇందులో సుదీప్ అజయ్ మార్కండేయ పాత్రలో కనిపించనుండగా.. విక్రాంత్, నవీన్ చంద్ర, యోగిబాబు, గురు సోమసుందర్ రోహిణీ ప్రకాష్, షైన్ టామ్ చాకో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో సుదీప్ సరసన దీప్షిక హీరోయిన్‌గా కనిపిం చనుంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా క్రిస్మస్ కానుకగా.. విడుదల కానుంది. దీంతో మూవీ ప్రమోషనల్ కంటెంట్ పెంచుకునేందుకు చిత్రబృందం వరుస అప్డేట్స్‌ను విడుదల చేస్తున్నారు. తాజాగా, కిచ్చా సుదీప్ బిగ్ అప్డేట్ రాబోతున్నట్లు ట్విట్టర్ ద్వారా ప్రకటించాడు. ఈ మూవీలో యంగ్ బ్యూటీ నవిష్క నాయుడు జాయిన్ అయినట్లు తెలిపాడు. ఈ భామ ఐటెం సాంగ్ చేయబోతున్నట్లు వెల్లడించాడు. 'మార్క్' సినిమాకు సంబంధించిన 'మస్త్ మలైకా' సాంగ్ డిసెంబర్ 15న సాయంత్రం 3:30 గంటలకు విడుదల కాబోతున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ షేర్ చేశాడు. ఈ పోస్ట్‌కు.. "నా ప్రియమైన బాద్‌షాలారా 'మార్క్' చిత్రం నుంచి ఉత్సాహభరితమైన డ్యాన్స్ నెంబర్ రాబోతుంది సిద్ధంగా ఉండండి. సాన్వి పాడిన మొదటి పాట ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉండే నవాష్ అజీజ్‌తో కలిసి పాడింది. గొప్ప వ్యక్తి అజనీష్ లోక్‌నాథ్ అద్భుతంగా సంగీతం అందించారు. నా వేలు పట్టుకోవడం నుండి మైక్ పట్టుకోవడం వరకు... ఎల్లప్పుడూ నీ గురించి గర్వపడుతున్నాను సాన్వి" అనే క్యాప్షన్ జత చేశాడు. ఇక పోస్టర్‌లో మాస్ స్టెప్ వేస్తూ కనిపించిన సుదీప్ పక్కన.. నవిష్క నాయుడు అరుస్తున్నట్లుగా ఫోజు పెట్టింది.

## ది రాజాసాబ్ నుంచి క్రేజీ న్యూస్..

**ఏకంగా రెండు ప్రీ-రిలీజ్ ఈవెంట్స్ !**



రెబల్ స్టార్ ప్రభాస్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. కృష్ణంరాజు వారసత్వాన్ని అందికొచ్చుకొని ఇండస్ట్రీలో రాణిస్తున్న ప్రభాస్ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్టార్ హీరోగా మారిన ప్రభాస్, ఇటీవల ది రాజాసాబ్ సినిమా చేశారు. ఈ సినిమా జనవరి 9 తేదీన సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. ఈ మూవీలో ప్రభాస్ హీరోగా చేయగా ముగ్గురు హీరోయిన్లు మెరువ నున్నారు. మాళవిక మోహన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ముగ్గురు హీరోయిన్లు కూడా ప్రభాస్ తో స్టెప్పు లు వేయనున్నారు. ఈ సినిమాకు మారుతీ దర్శకత్వం వహిస్తున్నారు. హారర్, కామెడీ, రొమాన్స్ ఇలా మూడింటి కాంబినేషన్ లో సినిమా వస్తోంది. అయితే ఇలాంటి నేపథ్యంలో ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ గురించి కీలక అప్డేట్ వచ్చింది. యూఎస్, ఏపీలో మొత్తం రెండు ప్రీ రిలీజ్ ఈవెంట్లు నిర్వహించాలని అనుకుంటున్నారట. యూఎస్ లో మొదట ప్రీ రిలీజ్ నిర్వహించి, ఆ తర్వాత విజయవాడ లేదా వైజాగ్ లో మరో ఈవెంట్ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. డిసెంబర్ 27వ తేదీన ఈవెంట్ ఉండే ఛాన్స్ ఉంది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787